# గీటురాయి

సహజీవన భావనల పావురాయి

వారపత్రిక 28-2-2025 ₹30/-


## ప్రభువరాల మాసం

# రమజాన్



సహజీవన భావనల పావురాయి
గీతురాయి
వారపత్రిక
GEETURAI WEEKLY
Sandesha Bhavanam, Lakkadkot,
Chatta Bazar, Hyderabad-500 002.
Ph: 040-24564583; 24576237
Mail : geeturaiweekly@gmail.com
Website: www.geeturai.com

సంపుటి: 47 సంచిక: 9 హైదరాబాద్
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 రూ.30-00
28 షాబాన్ 1446 హిజ్రీ

**తొలిగీటు**

రమజాన్ సహనం వహించవలసిన నెల. సహనానికి ప్రతిఫలం స్వర్గం.

*మహాప్రవక్త ముహమ్మద్ (స)*

సంపాదకులు
**ఎస్.ఎమ్. మలిక్**

అసోసియేట్ ఎడిటర్
**అబ్దుల్ వాహెద్**

ఎడిటోరియల్ ఇన్‌ఛార్జి
**ముహమ్మద్ ముజాహిద్**

గ్రాఫిక్స్
**ఎల్. లక్ష్మీనారాయణ**
**ముహమ్మద్ రఫీఖ్**

సర్క్యులేషన్ మేనేజర్
**అబ్దుల్ జలీల్, 9704317015**

# లోపల...

| | |
|---|---|
| రమజాన్ ఆధ్యాత్మిక శుభాల కోసం పోటీపడదాం | 10 |
| అంతర్యాలను సంస్కరించుకోవాలి | 11 |
| మనసుతో బతుకుదాం | 12 |
| జకాత్ ఆధ్యాత్మిక విధి సామాజిక బాధ్యత | 13 |
| రమజాన్ కానుక - దివ్య కుర్ఆన్! | 16 |
| రమజాన్ ఉపవాసాల్లో మానవ సమస్యల పరిష్కారం | 20 |
| సత్కార్యాల శుభ రుతువు రమజాన్ | 26 |
| మహెూన్నత మాసం ఉన్నత వ్యక్తిత్వ వికాసం | 30 |
| ఉపవాస పరమార్థం ఆత్మ ప్రక్షాళనం | 34 |
| దివ్య ఖుర్ఆన్ హక్కులు | 36 |
| రమజాన్‌లో వెల్లివిరిసే మత సామరస్యం | 42 |
| ఖుర్ఆన్ దర్పణంలో మహిళామణులు | 44 |
| ఖుర్ఆన్ ఓ విప్లవాత్మక గ్రంథం | 48 |
| రమజాన్ మాసంలో స్త్రీల బాధ్యతలు | 51 |
| ఖుర్ఆన్, రమజాన్, రోజా | 53 |
| ఖుర్ఆన్ అందరి కోసం | 56 |
| రమజాన్ ఉపవాసాలు | 60 |
| ఘనమైన రేయి ఏమిటో మీకు తెలుసా? | 62 |
| ఉపవాసాలతో ఆరోగ్య భాగ్యం | 64 |
| పేదల హక్కు ఫిత్రా దానం | 66 |
| వరాల వసంతం.. ఆత్మ ప్రక్షాళనకు సువర్ణావకాశం | 68 |
| దివ్య ఖుర్ఆన్‌లో శాస్త్రీయ యథార్థాలు | 70 |
| పేదరిక నిర్మూలనకు ఏకైక మంత్రదండం ఇస్లామీయ (ఖిలాఫత్) | 74 |
| రమజాన్ శుభాలను జారవిడుచుకోరాదు! | 77 |
| కారుణ్య తరంగం రమజాన్ | 79 |

## వెల్లివిరిసే మానవత్వం..

మరలా వచ్చిందోయి
పరమోన్నత మాసం
పవిత్ర హృదయంతో
పాటించు ఉపవాసం!

సదఖాలు ఖైరాతులు
జకాతుతో సహవాసం
బీద బిక్కి మోములపై
మెరవాలట దరహాసం!!

- యం.డి. ఉస్మాన్‌ఖాన్



# రమజాన్ ఆధ్యాత్మిక శుభాల కోసం పోటీపడదాం

- డా. ఖాలిద్ ముబష్షిర్ జఫర్, అమీరె హల్ఖా, జమాఅతె ఇస్లామీ హింద్, తెలంగాణ

**రమజాన్** కేవలం ఉపవాసాల మాసం కాదు. హృదయశుద్ధి, ఆత్మ శుద్ధి, ఆధ్యాత్మిక శిక్షణలకై గొప్ప అవకాశం. దైవం పట్ల, ధర్మం పట్ల మన విశ్వాసాన్ని పటిష్టపరచుకుని, అల్లాహ్ సాన్నిహిత్యాన్ని సాధించే అవకాశం ఈ నెలలో లభిస్తుంది. అత్యధికంగా నమాజుల ద్వారా ఇతర ఆరాధనల ద్వారా క్షమాభిక్షను కోరుతూ, సహనాన్ని, దైవం పట్ల కృతజ్ఞతాభావాన్ని పెంచుకుంటూ అత్యుత్తమ నడవడిని సాధించుకునే గొప్ప అవకాశం ఈ శుభాల మాసం.

"విశ్వసించిన ప్రజలారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది – ఏ విధంగా మీకు పూర్వం ప్రవక్తలను అనుసరించేవారికి కూడ విధించబడిందో. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం  ఉంది." (దివ్యఖుర్ఆన్: 2:183)

ఇంత గొప్ప అవకాశాన్ని అల్లాహ్ మనకు ప్రసాదించాడు. ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకునే ప్రయత్నాలు చేద్దాం –

**అల్లాహ్‌తో సంబంధాన్ని పటిష్టపరచుకోవడం:** ఈ నెలలో దివ్యఖుర్ఆన్ పారాయణాన్ని అధికంగా చేయాలి. ఖుర్ఆన్‌ను అర్థం చేసుకుంటూ, ఖుర్ఆన్ బోధనలను మన జీవితంలో ఒంపుకునే ప్రయత్నాలు చేయాలి. అత్యధికంగా నమాజులు చేస్తూ, నమాజు ద్వారా లభించే ఆత్మశిక్షణను పొందుతూ, నమాజుల్లో దివ్యఖుర్ఆన్ పారాయణం ద్వారా ఖుర్ఆన్ బోధనల స్ఫూర్తిని పొందుతూ, దేవుణ్ణి వేడుకుంటూ అల్లాహ్‌తో మన సంబంధం మరింత పటిష్టపరచుకునే ప్రయత్నాలు చేద్దాం.

**ఆత్మ ప్రక్షాళన :** ఇతరులను క్షమించడం గొప్ప గుణం. అల్లాహ్ అనంత కరుణామయుడు. ఆయన గుణమైన క్షమాగుణాన్ని కొద్దోగొప్పో మనం కూడా పెంపొందించుకోవాలి. ఇతరుల పొరబాట్లను, ఇతరులు మనపట్ల చూపిన వ్యవహారశైలిని, వారి తప్పులను చూసీ చూడనట్లుగా వదిలేద్దాం. క్షమిద్దాం. మనలో ఉన్న నెగిటివ్ భావాలను వదిలించుకుందాం. అంతేకాదు, తెలిసీ తెలియక మనవల్ల జరిగిన తప్పులకు విశ్వప్రభువును క్షమాభిక్షకై అర్థిస్తూ వేడుకుందాం. రమజాన్ మాసంలో స్వర్గ ద్వారాలు తెరువబడతాయని, నరక ద్వారాలు మూయబడతాయని దేవుని ప్రవక్త(స) చెప్పారు. ఇలాంటి గొప్ప శుభాల మాసంలో క్షమాభిక్షను అర్థించడం ద్వారా అల్లాహ్ ప్రసన్నతను పొందే ప్రయత్నం చేద్దాం.

దానధర్మాలు చేసి మనం ఇతరులకు ఉపకారం చేయడం లేదు. మనకు మనమే ఉపకారం చేసుకుంటున్నాం. మన వద్ద ఉన్నది నిజానికి మనది కాదు. అల్లాహ్ ప్రసాదించింది. అందులో పేదసాదలకు కూడా హక్కు ఉంటుంది. ఈ హక్కును గుర్తించి ఉదార స్వభావం ప్రదర్శించాలి. పేదసాదలను ఆదుకోవాలి. దానధర్మాలు చేసి పేదల కన్నీళ్ళు తుడిచే ప్రయత్నం చేయాలి. ఆకలి బాధ  ఏమిటో ఉపవాసాల ద్వారా తెలుసుకున్న మనిషి మరో మనిషి ఆకలితో ఉంటే ఎలా భరించగలడు? రమజాన్ కోరే సామాజిక బాధ్యతను నిర్వర్తిద్దాం. దానధర్మాల ద్వారా సమాజంలో పేదలను ఆదుకుందాం.

రమజాన్ మాసం మనకు గొప్ప శిక్షణనిస్తుంది. మాటల్లో చేతల్లో ఆలోచనల్లో నిగ్రహాన్ని అలవాటు చేస్తుంది. ఉపవాసం అంటే అన్నపానీయాలు మానుకోవడం మాత్రమే కాదు మన భాష, మన మాట, మన ఆచరణలు, మన ఆలోచనలు అన్నీ పరిశుద్ధంగా ప్రక్షాళన చేసుకోవడం అని తెలుసుకోవాలి.

రమజాన్ మాసంలో ఎల్లెడలా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంటుంది. అల్లాహ్ వైపునకు మరలి, చిత్తశుద్ధితో, సరికొత్త అంకితభావంతో, సదాచరణలకు పూనుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకుంటూ, అల్లాహ్ సమక్షంలో పశ్చాత్తాపపడుతూ, హితబోధకు కట్టుబడే సౌభాగ్యం కోసం అనుక్షణం వేడుకుంటూ రమజాన్ మాసం శుభాల ద్వారా పూర్తి ప్రయోజనాలు సాధించుకోవాలి.

"అల్లాహ్ వైపునకు మరలి క్షమాభిక్షను వేడుకోండి. మీకు సాఫల్యం కలగవచ్చు." *(దివ్యఖుర్ఆన్: 24:31)*

రమజాన్ మాసంలోని ప్రతి క్షణం చాలా విలువైనది. క్షణక్షణం గొప్ప శుభాలతో మన ముందుకు వస్తోంది. ప్రతి క్షణాన్ని చిత్తశుద్ధితో సద్వినియోగించుకుందాం. అల్లాహ్ ప్రసన్నత పొందడానికి ప్రయత్నిద్దాం.

అల్లాహ్ మన ఉపవాసాలు, నమాజులు, సదాచరణలన్నింటిని స్వీకరించాలని వేడుకుంటున్నాను.

మీకందరికీ రమజాన్ శుభాకాంక్షలు!



# ఆంతర్యాలను సంస్కరించుకోవాలి

- ముహమ్మద్ రఫీక్
అమీరె హల్ఖా, జమాఅతె ఇస్లామీ హింద్, ఆంధ్రప్రదేశ్

**పవిత్ర రమజాను** మాసం సకల శుభాలను, కరుణానుగ్రహాలను మోసుకువస్తుంది. దేవుడు విధి గావించిన ఆరాధనల వల్లనే మన భౌతిక, పారమార్థిక జీవితాలు విజయవంతమవుతాయి. మనం ఆరాధనల విషయంలో సర్వసాధారణంగా బాహ్య విషయాల గురించే ఎక్కువగా ఆలోచిస్తాం. ఉదాహరణకు రమజాన్ మాసంలో సహరీ ఎప్పటి వరకు చేయవచ్చు. ఇఫ్తార్ ఎప్పుడు చేయాలి? సహరీ ఇఫ్తార్‌ల మధ్యలో నియమాలేమిటి? ఉపవాసం ఎప్పుడు ఎలా భంగమవుతుంది? ఈ విషయాలకు సంబంధించి ఎక్కువగా మనం కలత చెందుతూ, ఆత్రంగా పెద్దలను, ఉలమాను అడుగుతుంటాం. అల్లాహ్ మనిషి రూపురేఖలను, సిరిసంపదలను చూడడు, అతని ఆంతర్యాన్ని ఆచరణను చూస్తాడని ప్రవక్త చెప్పారు. కనుక మనం ఉపవాసం విషయంలో బాహ్యపరమైన జాగ్రత్తలు ఎంత ఎక్కువగా తీసుకుంటామో అంతకన్నా ఎక్కువగా మన ఆంతర్యాన్ని సంస్కరించుకోవటానికి ప్రయత్నం చేయాలి. చాడీలు చెప్పడం, పరోక్షనింద, అసూయ, కల్మషం, కుళ్లు, కుతంత్రాల వంటి మనోవైకల్యాలు, అలాగే ప్రాపంచిక జీవితంలోని జిలుగువెలుగులు, భౌతిక సుఖాల ఆరాటం, మనోవాంఛలు, ఇలాంటి అనేక బలహీనతలు మనిషిని వివశుడ్ని చేస్తుంటాయి. వీటి నుంచి రక్షణ పొందడమే ఉపవాసాల ప్రధాన లక్ష్యం.

కనుక ఉపవాసం ద్వారా మన ఆంతర్యం ఎంతవరకు సంస్కరించబడింది? మనం అల్లాహ్‌కు ఎంత ఇష్టమైన దాసులుగా మారాము అనే ఆత్మ పరిశీలనతో ఉపవాసాలు పాటించాలి. ఈ ఉపవాసాలు మన జీవితాల్లో వెలుగును తీసుకురావాలి. మనం ఎదుర్కొనేటటువంటి సమస్యలకు పరిష్కారాన్ని చూపించగలగాలి. మనలోని మనోవైకల్యాలను దూరం చేసి పరిశుద్ధమైన, పవిత్రమైన జీవితం గడిపేవారిగా, ఉన్నత వ్యక్తిత్వం కలవారిగా ఈ ఉపవాసాలు తోడ్పడాలి. అలాగే రమాజాన్ మాసం దైవదాసులకు దైవసందేశం చేరవేయడానికి అత్యుత్తమమైనది. కాబట్టి ఈ మాసంలో ప్రతి విశ్వాసి ఇఫ్తార్ సమావేశాలు ఏర్పాటు చేసి ఇరుగుపొరుగుతోను, తమ తోటి ఉద్యోగులతోను, తమతో వ్యాపారం చేసేవారితోను, విద్యార్థులైతే తమ మిత్రులు క్లాస్ మేట్సుతోను ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి దివ్యఖుర్ఆన్ సందేశాన్ని, ఇస్లామీయ మానవ విలువలన్ని, నైతిక సూక్తుల్ని, దేవుని ఏకత్వాన్ని, మానవ సమానత్వాన్ని, ప్రపంచశాంతికి ఇస్లాం చూపించేటటువంటి మార్గదర్శక సూత్రాలను, నేటి సమస్యలకు ఇస్లాం చూపించే పరిష్కారాలను తెలియజేసే ప్రయత్నం చేయాలి. రమజాన్ మాసాన్ని ముస్లిములే కాదు, అందరూ ఎంతో గౌరవిస్తారు. రమజాన్ పట్ల వారికి ఉన్న ఆసక్తిని గౌరవిస్తూ, పవిత్ర రమజాన్ మాసం సందేశాన్ని వారికి తెలియజేయడం ద్వారా నేడు ఫాసిస్టు శక్తులు ప్రచారం చేస్తున్న ఇస్లామోఫోబియా, ద్వేషవిద్వేషాల వరదకు అడ్డుకట్ట వేయవచ్చు. ఇస్లాం పట్ల ముస్లిముల పట్ల ఉన్న అపోహలను దూరం చేయగలం. కాబట్టి ఈ పవిత్ర రమజాను మాసంలో దైవసందేశాన్ని అందజేయడం ద్వారా, కులమతాలకు అతీతంగా అవసరమున్నవారికి, పేదలకు సేవ చేయడం ద్వారా, మానవాళి పట్ల కారుణ్యాన్ని కురిపించడం ద్వారా రమజాను శుభాలను పొందాలి. సకల శుభాలను మోసుకువచ్చిన ఈ పవిత్ర రమజాన్ మాసంలోని అన్ని శుభాలను పొందే భాగ్యాన్ని అల్లాహ్ మనందరికీ ప్రసాదించాలని, ప్రజలందరిపై దైవం తన కారుణ్యాన్ని కురిపించాలని, గాజా ఇంకా అనేక దేశాల్లో పీడితులుగా ఉన్నటువంటి వారిపై దేవుడు తన కారుణ్యాన్ని కురిపించాలని వేడుకుంటున్నాను.

# మనసుతో బతుకుదాం

**ప్రస్తుత ప్రపంచం** పరుగుల ప్రపంచం అయిపోయింది. సంపాదన, ఇంకా సంపాదన, అధికారం, వ్యక్తిగత విజయాలు, సక్సెస్, హోదా ప్రతిష్ఠలు వీటి వెనుక పరుగెత్తుతూ వెనక్కి తిరిగి చూసుకునే తీరిక కూడా ఎవరికి ఉండడం లేదు. గొప్పగా బతకాలనే తాపత్రయంలో అసలు బతుకంటే మనసుతో బతకాలన్న సత్యాన్ని మరచిపోతున్నాం.

మనసుతో బతకడమంటే ఏమిటి?

మనిషికి– మనిషికి మధ్య సత్సంబంధాలు, సానుభూతి, ప్రేమాభిమానాలు.

మనిషికి– మనిషిని సృష్టించిన దేవుడికి మధ్య పటిష్టమైన సంబంధం.

ఈ సంబంధాలే మనసుతో బతికేలా చేస్తాయి. మానవ విలువలన్నీ ఆర్థిక సంబంధాలే అన్న మాట నిజం కాదు. ఆర్థిక సంబంధాలు మనిషి వ్యవహారశైలిపై ప్రభావం వేస్తాయన్నది నిజమే కావచ్చు. కాని ఆధ్యాత్మిక సంబంధాలు వ్యవహారశైలిని నైతిక పట్టాలపై పరుగులు పెట్టిస్తాయి.

మనిషి తనను సృష్టించిన దేవుడితో సరైన సంబంధం ఏర్పరచుకుంటే, ఆ దేవుడూ సృష్టించిన తోటివారి పట్ల కూడా సరైన సంబంధాలే కలిగి ఉంటాడు. ఈ సంబంధాలే దేవుడొక్కడే, మనుషులొక్కటే అనే విశ్వజనీన సూత్రానికి కట్టుబడేలా చేస్తాయి. మనిషి మనసుతో బతికేలా చేస్తాయి.

ఈ స్థాయి సాధించడానికి ఆరాధనకు మించిన మార్గం లేదు. ముఖ్యంగా ఐదు పూటల నమాజు రోజు మనిషికి దేవుడితో ఉన్న సంబంధాన్ని గుర్తు చేస్తుంది. రోజుకు ఐదు పూటలు మనిషి దేవుడి ముందు హాజరవుతుంటాడు. ఆ దేవుడే సృష్టించిన తన తోటివారితో తప్పుగా వ్యవహరించి ఆ దేవుడి ముందు ఏ ముఖంతో హాజరు కాగలడు? ఈ ప్రశ్న మానవ సంబంధాలు పట్టా తప్పకుండా నడిచేలా చేస్తుంది. మనిషికి క్రమశిక్షణ నేర్పడమే కాదు, మానవ సంబంధాల్లో ఆర్ద్రతను సృష్టిస్తుంది.

క్రమబద్ధమైన ప్రార్థనలు మనిషి మనసును మెత్తబరుస్తాయి. సామాజిక బాధ్యతలు నిర్వర్తించేలా ప్రేరణనిస్తాయి. ముఖ్యంగా సాముదాయిక ప్రార్థనలు సాముదాయిక తత్వాన్ని, సుహృద్భావాన్ని, సోదరభావాన్ని పెంచుతాయి. పేద ధనిక తేడా లేకుండా సమాన స్థాయిలో అందరూ కలిసే మస్జిదు తనకు లభించింది దేవుడు ఇచ్చింది మాత్రమేననే స్పృహను మనిషిలో పెంచుతుంది. దాన ధర్మాలు కాదు చేయూతలు, సహాయసహకారాలతో మనుషులంతా ఒక్కటే అనే వాతావరణం ఏర్పడుతుంది. నేటి కాలంలో పెరిగిన మానసిక ఒత్తిళ్ళకు ఇంతకు మించిన చికిత్స కూడా ఉండదు. ప్రార్థన, ధ్యానాలు మనిషి ఒత్తిడిని తగ్గిస్తాయని శాస్త్రీయ పరిశోధనలు కూడా చెబుతున్నాయి.

అల్లాహ్ సంస్మరణ ద్వారానే హృదయాలకు తృప్తిని పొందే భాగ్యం లభిస్తుంది. (13:28)

రమజాన్ మాసం ఆరాధనల మాసం. ఐదుపూటల నమాజులు మాత్రమే కాదు, తరావీహ్, తహజ్జుద్ వంటి నమాజులతో రాత్రి ప్రశాంతతలో ఆధ్యాత్మిక శుభాలు అందుకునే మాసం.

మనం ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే, యువత పెళ్ళికి దూరంగా ఉండడానికి ఇష్టపడుతోంది. మరోవైపు సోషల్ మీడియాలో అసభ్యత, అశ్లీలం రాజ్యం చేస్తున్నాయి. భార్యాభర్తల మధ్య సంబంధాలు క్షీణిస్తున్నాయి. భర్త వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న భార్యలే కాదు, భార్య వేధింపులతో ప్రాణాలొదిలిన భర్తల వార్తలు కూడా వస్తున్నాయి. అక్రమ సంబంధం కోసం కన్నకొడుకునే కడతేర్చిన తల్లుల వార్తలు, మద్యం మత్తులో కన్నకొడుకును చావగొట్టిన తండ్రుల వార్తలు. సమాజం ఎలాంటి స్థితికి చేరుకున్నదో చెప్పే సంఘటనలివి.

కుటుంబం స్థిరంగా, పటిష్టంగా ఉంటేనే సమాజానికి భద్రత.

ఉపవాస కాలంలో రాత్రి సమయాలలో మీరు మీ భార్యల వద్దకు పోవడం మీ కొరకు ధర్మ సమ్మతం చెయ్యబడింది. వారు మీకు దుస్తులు, మీరు వారికి దుస్తులు, మీరు రహస్యంగా ఆత్మ ద్రోహానికి పాల్పడుతున్నారనే విషయం అల్లాహ్‌కు తెలిసిపోయింది. అయినప్పటికీ ఆయన మీ అపరాధాన్ని క్షమించాడు, మిమ్మల్ని మన్నించాడు. ఇక నుండి మీరు మీ భార్యలతో సంభోగం చేయవచ్చు. అల్లాహ్ మీ కొరకు ధర్మ సమ్మతం చేసిన సుఖానుభవాన్ని పొందండి. ఇంకా రాత్రి నలుపు రేఖల నుండి ఉషోదయపు ధవళ రేఖలు ప్రస్ఫుటమయ్యే వరకు, మీరు తినండి, త్రాగండి. ఆ తరువాత వీటన్నింటినీ త్యజించి చీకటి పడేవరకు మీ ఉపవాసం పూర్తి చెయ్యండి. కాని మసీదులలో 'ఏతెకాఫ్' పాటించేటప్పుడు మీరు మీ భార్యలతో సంభోగించకండి. ఇవి అల్లాహ్ ఏర్పరచిన హద్దులు. వీటి దరిదాపులకు కూడ పోకండి. ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను ప్రజలకు స్పష్టం చేస్తాడు. తప్పుడు మార్గాల నుండి వారు తమను తాము రక్షించుకుంటారని ఆశించబడుతోంది. (2:187)

షైతాను మానవాళిని నాశనం చేయడానికి కుటుంబంపైనే దాడి చేస్తాడు. ఒక ప్రవక్త ప్రవచనం ప్రకారం భార్యాభర్తలను విడగొట్టడం గొప్ప ఘనకార్యంగా షైతాను భావిస్తాడు. సమాజ శ్రేయానికి కుటుంబం ఎంత ముఖ్యమైనదో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. భార్యాభర్తల మధ్య పరస్పర నమ్మకం ఉండడం కుటుంబాలు బలంగా నిలబడడానికి అవసరం.

ఈ స్పృహ, ఈ చైతన్యం మనిషిలో రావాలంటే ఆధ్యాత్మిక అవగాహన ఉండాలి. రమజాన్ మాసంలోని ఆధ్యాత్మిక వాతావరణం ఈ అవగాహన కలిగించే గొప్ప వాతావరణం. నేటి సమాజానికి ఎంతైనా అవసరమైన వాతావరణం!

అబ్దుల్ వాహెద్

# జకాత్
## ఆధ్యాత్మిక విధి సామాజిక బాధ్యత




**అసమానతలు** నానాటికీ పెరిగిపోతున్న ప్రపంచంలో బతుకుతున్నాం. ప్రపంచంలో 10 శాతం సంపన్నులు 76 శాతం సంపద కలిగి ఉన్నారు. ప్రపంచంలోని అతి పేద 50 శాతం జనాభా వద్ద ఉన్న సంపద కేవలం 2 శాతం మాత్రమే. చాలా దేశాల్లో పరిస్థితి ఇదే. ప్రపంచంలో 84 శాతం దేశాలు విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రతపై ఖర్చులు తగ్గించుకుని ప్రయివేటుపరం చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నాయి. మన దేశంలో పరిస్థితి కూడా దీనికి భిన్నంగా లేదు. ఒక్కశాతం కుబేరుల వద్ద 53 శాతం దేశ సంపద ఉందని తెలుస్తోంది. దేశంలోని టాప్ 10 శాతం సంపన్నుల వద్ద 77 శాతం సంపద ఉంటే, దిగువన ఉన్న 50 శాతం ప్రజానీకం వద్ద ఉన్న సంపద కేవలం 4.1 శాతం మాత్రమే. విచిత్రమేమిటంటే జియస్టీలో 64 శాతం చెల్లించేది దిగువన ఉన్న 50 శాతం ప్రజానీకమే. దేశంలోని 10 శాతం సంపన్నులు చెల్లించే జియస్టీ 4 శాతం దాటలేదు. దేశంలో 80 కోట్ల మంది ప్రజలు ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం క్రింద ఉచిత ఆహారధాన్యాలపై బతుకుతున్నారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 146 దేశాల్లో భారత్‌ది 127వ స్థానం. ఇదీ అసమానతల పరిస్థితి.

ఈ నేపథ్యంలో సామాజిక బాధ్యత అనేది కీలకమైన భావన. సామాజిక బాధ్యత అనగానే చాలా మందికి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లేదా సియస్సార్ స్ఫురణకు రావచ్చు. కాని దాని కన్నా ప్రభావవంతంగా పని చేసే జకాత్ గురించి అవగాహన తక్కువ. సియస్సార్ స్వచ్ఛందంగా కంపెనీలు సామాజిక సంక్షేమానికి చేపట్టే కార్యక్రమం. కాని జకాత్ అలా కాదు, ముస్లిములు నిర్బంధంగా, సంతోషంగా ప్రతి సంవత్సరం అమలు చేస్తున్న సామాజిక న్యాయ, ఆర్థిక సమానత్వ కార్యక్రమం.

జకాత్ ఇస్లాముకు సంబంధించిన ఐదు మూల స్తంభాల్లో ఒకటన్నది అందరికీ తెలిసిన విషయమే. జకాత్ ఆధ్యాత్మికంగా చూసినా ఆర్థిక ఆరాధన కిందికి వస్తుంది. సంపదను పరిశుద్ధపరచడానికి జకాత్ చెల్లించడం బాధ్యత అవుతుంది. అంటే ఇది ఉపకారం చేయడం కాదు. ఇచ్చే చేయి, పుచ్చుకునే చేయి అనే భావనే లేదు. ఇది బాధ్యత, హక్కుల భావన. పుచ్చుకునేవాడు హక్కుగాను, ఇచ్చేవాడు బాధ్యతగాను వ్యవహరించే సూత్రం ఫ్రేంవర్కు ప్రత్యేకత. జకాత్ సంపద పంపిణీకి ఉద్దేశించింది. అంటే పైన మనం చెప్పుకున్న అసమానతల సమస్య పరిష్కారం ఇందులో ఉంది.

దానధర్మాల ద్వారా పేదలను ఆదుకోవడం అనేది నైతికంగా గొప్ప పని, ఉదార స్వభావులు చేసే పని. కాని ఇదంతా స్వచ్ఛందంగా చేసే పని. జకాత్ తప్పనిసరి నిర్బంధ బాధ్యత. స్థోమత ఉన్న ముస్లిం 2.5 శాతం తన మిగులు సంపదను

ప్రతి ఏటా చెల్లించవలసిందే. ఇది వెల్త్ టాక్సు వంటిదిగా కొందరు వర్ణిస్తే, కొందరు ఇది సియస్సార్ వంటిదిగా చూస్తుంటారు. కాని రెండింటికన్నా జకాత్ విభిన్నంగా పని చేస్తుంది.

కంపెనీలు స్వచ్ఛందంగా అమలు చేసే కార్యక్రమం సియస్సార్. సామాజిక, పర్యావరణ సమస్యలపై ఈ కార్యక్రమాలు జరుగుతుంటాయి. సామాజిక బాధ్యతగాను, కంపెనీ ప్రతిష్ఠ కోసం కూడా జరుగుతుంటాయి. పన్ను మినహాయింపులు కూడా ఇందులో లభిస్తాయి. జకాత్ మాదిరిగా సియస్సార్ విషయంలో నిర్దిష్ఠ శాతం సంపద నుంచి చెల్లించాలనే నిర్బంధం ఏదీ లేదు. సియస్సార్‌కు- జకాత్‌కు మధ్య కీలకమైన తేడాలున్నాయి.

జకాత్ తప్పనిసరి విధి కావడం వల్ల స్థోమత ఉన్న ముస్లిం ఎవరు కూడా దీన్ని చెల్లించకుండా ఉండడం కుదరదు. సియస్సార్ విషయంలో అలాంటి నిర్బంధమేదీ లేదని చెప్పుకున్నాం. ఏ పనయినా చేయడానికి ఒక ప్రేరణ ఉండాలి. స్వచ్ఛందంగా చేయడానికైనా ప్రేరణ కావాలి. సియస్సార్ విషయంలో కంపెనీల ప్రతిష్ఠ ప్రేరణ కావచ్చు. కాని సియస్సార్ పెద్ద పెద్ద కంపెనీలు మాత్రమే చేపట్టే కార్యక్రమం. జకాత్ అలా కాదు. వ్యక్తిగతంగా స్థోమత ఉన్న ముస్లిం ప్రతి ఒక్కరికి తప్పనిసరి. స్థోమత అంటే కోట్లాది ఆస్తులు కూడా కాదు. కొన్ని లక్షల రూపాయలు మిగులు సంపద దాటితే చాలు జకాత్ పరిధిలోకి వస్తారు. జకాత్ చెల్లించడానికి ప్రేరణ ఆధ్యాత్మికం. ఏ విధంగానైతే రమజాన్ మాసంలో ఒంటరిగా, ఎవ్వరు చూడని ఏకాంతంలో ఉన్నా కూడా ఉపవాసాన్ని నిష్ఠగా దైవప్రసన్నత కోసం పాటిస్తారో, అంతే నిష్ఠగా జకాత్ చెల్లిస్తారు. ధార్మిక విశ్వాసం నుంచి వైదొలిగితే తప్ప జకాత్ చెల్లింపును తప్పించుకునే అవకాశం లేదు. కాబట్టి జకాత్ వసూలు చేయడానికి పెద్ద యంత్రాంగం అవసరమేమీ లేదు. వ్యక్తిగత స్థాయిలో చెల్లింపులు జరిగిపోతాయి. వ్యవస్థాగతంగా చేస్తే పేదరిక నిర్మూలనకు గొప్ప సాధనమవుతుంది. చట్టాలు చేయవలసిన అవసరమూ లేదు. చట్టాలను అమలు చేసే యంత్రాంగము అవసరం కూడా లేదు. జకాత్ సంతోషంగా చెల్లిస్తుంటారు.

మనం చాలా తరచుగా వింటూ వస్తున్న పదం ఉచిత తాయిలాలు అనే పదం. నిజానికి జకాత్ ఈ సమస్యకు కూడా పరిష్కారం చూపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ జకాత్ చెల్లించవలసిన వ్యక్తికి ప్రేరణ అతని అంతరాత్మ. బాహ్య చట్టాలు, యంత్రాంగాల ఒత్తిడి కాదు. అందువల్ల జకాత్ వల్ల ప్రయోజనం పొంది తన పరిస్థితి మెరుగుపరచుకుని, మరుసటి సంవత్సరం కాస్త మెరుగైన స్థితికి వస్తే, అంటే జకాత్ చెల్లింపు పరిధికి వస్తే, ఆ వ్యక్తి కూడా జకాత్ చెల్లిస్తాడు. అంటే ఉచిత తాయిలాల కోసం ఎదురు చూసినట్లు జకాత్ కోసం ఎదురు చూడడమూ ఉండదు. ఇది ఒక వలయంగా పని చేస్తూ ఉంటుంది. సంపద పంపిణీ కావడమూ, పేదరికం నుంచి కొందరు బయటకు వచ్చి తమ సంపద నుంచి పేదలకు పంచడమూ కొనసాగుతూ ఉంటుంది.

జకాత్ గురించిన లెక్కలు చూస్తే ఏ స్థాయిలో జకాత్ పేదలను ఆదుకుంటుందో అర్థమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా 600 బిలియన్ డాలర్ల జకాత్ నిధులు వసూలవుతున్నాయి. ఇవి కేవలం వ్యవస్థీకృత వసూళ్ళు. అసంఘటితంగా వ్యక్తిగతంగా చెల్లించే జకాత్ లెక్కలు ఇందులో లేవు. ఒక్క ఇండోనేషియాలోనే 13 బిలియన్ డాలర్లు 2021లో వసూలయ్యాయట. విద్య, సామాజిక సంక్షేమం, ఆరోగ్యం తదితర రంగాల్లో దీనికి ఖర్చు పెట్టారు. ఈ నిధులు పేదరిక నిర్మూలనకు, ఆదాయాల్లో అసమానతలను తొలగించడానికి, ఆర్థిక స్థిరత్వానికి కారణమవుతున్నాయి. సియస్సార్ లెక్కలు చూస్తే ప్రపంచవ్యాప్తంగా 20 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. అలాగే మానవీయ సహాయం, హ్యూమానిటేరియన్ ఎయిడ్‌లో కూడా జకాత్ కీలకపాత్ర పోషిస్తోంది. 2023లో దాదాపు ఇరవై లక్షల మంది శరణార్థులకు 23 దేశాల్లో జకాత్ నిధులతో సహాయపడడం జరిగింది. రిఫ్యూజీ జకాత్ ఫండ్‌తో ఈ సహ కారం అందించారు. యునైటెడ్ నేషన్స్ హై కమీషనర్ ఫర్ రిఫ్యూజీస్ ఈ కార్యక్రమాలు పర్యవేక్షిస్తారు. రిఫ్యూజీ జకాత్ ఫండ్ 2017లో ప్రారంభమైనప్పటి నుంచి 26 దేశాల్లో 60 లక్షల మందికి సహాయపడింది. 2023లో యునైటెడ్ నేషన్స్ రిఫ్యూజీ హైకమీషన్ 21.3 మిలియన్ డాలర్ల జకాత్ నిధులు పొందింది. ప్రపంచంలో హ్యూమానిటేరియన్ ఎయిడ్ కన్నా ఎక్కువగా జకాత్ నిధులతో బాధితులను ఆదుకోవచ్చని చాలా మంది భావిస్తున్నారు. దాదాపు 1 ట్రిలియన్ డాలర్ల వరకు ప్రపంచంలో జకాత్ నిధులు పంపిణీ అవుతున్నట్లు కొన్ని అంచనాలున్నాయి. జకాత్ నిధుల్లో కొంతభాగం ఉపయోగించినా ముస్లిం దేశాల్లోని పేదరికాన్ని పారదోలవచ్చును. కాని సరయిన ప్రణాళిక, వ్యవస్థాగత ఆచరణలు కరువయ్యాయి.

జకాత్ కేవలం ఆర్థిక లావాదేవీ మాత్రమే కాదు. ధార్మిక విశ్వాసం, నైతిక బాధ్యతలతో కూడుకున్నది. దివ్యఖుర్‌ఆన్ సంపదను జకాత్ ద్వారా శుద్ధి చేసుకోవాలని గట్టిగా చెప్పింది.

**ప్రవక్తా! నీవు వారి సంపదల నుండి సదఖా తీసుకుని వారిని పరిశుద్ధపరచు.** (9:103)

కాబట్టి ఇది ఆరాధన. అంతేకాదు, ముస్లిం విశ్వాసం ప్రకారం సంపదకు అసలు యజమాని దేవుడే. మనిషికి ఒక అప్పగింతగా ఇచ్చాడు. ఇచ్చి పరీక్షిస్తున్నాడు. దాన్ని పేదలతో పంచుకుంటాడా లేదా అన్నది చూస్తున్నాడు. ఈ నమ్మకం బలంగా ఉన్నప్పుడు పేదల సంక్షేమం సమాజంలో దానికదే చోటు చేసుకుంటుంది. ప్రత్యేక కార్యక్రమాల అవసరమే ఉండదు. ఎందుకంటే ధార్మిక విధి అయిన జకాత్ చెల్లించకుండా ఉంటే ఆధ్యాత్మిక పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్న భయం ఉంటుంది. మరో విషయం, జకాత్ చెల్లించడం బాధ్యత అయినప్పుడు, ఆ బాధ్యత నిర్వర్తించే ప్రేరణ ఆధ్యాత్మికం అయినప్పుడు, జకాత్ చెల్లించే బాధ్యత నిర్వర్తించుకునే పనిలో ఉన్న వారికి జకాత్ పుచ్చుకునే వారు నిజానికి ఉపకారం చేస్తున్న పరిస్థితి ఉంటుంది. ఇలాంటి రోల్ రివర్సల్ మనకు మరో వ్యవస్థలో కనబడదు. చారిత్రకంగా ఈ స్థితిని జకాత్ సాధించింది. ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ కాలంలో జకాత్ ఇచ్చేవారు వెదికినా జకాత్ పుచ్చుకునే వారు కనిపించని పరిస్థితి ఉండేది.

సాధారణంగా ముస్లిములు రమజాన్ మాసంలో జకాత్ చెల్లింపులు చేస్తుంటారు. రమజాన్ ఉపవాసాల పవిత్ర మాసం కాబట్టి, సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసాలు పాటించే ఆరాధనతో పాటు జకాత్ చెల్లింపుల ఆర్థిక ఆరాధనను కూడా కలిపి రమజాన్ శుభాలు పొందే ప్రయత్నం చేస్తారు.

ఉపవాసాలు మనిషిని సామాజిక జీవిగా మార్చుతాయి. పేదల ఆకలి బాధ ఏమిటో తెలుసుకునేలా చేస్తాయి.


అందువల్లనే జకాత్‌తో పాటు ఈ నెలలో సదకాలు, దాన ధర్మాల వంటివి స్వచ్ఛందంగా కూడా చేస్తుంటారు. రమజాన్ సృష్టించే ఆధ్యాత్మిక వాతావరణం, ఒకే సమయంలో సహరీ చేయడం, ఒకే సమయంలో ఉపవాస విరమణ, మస్జిదుల్లో దైవనామస్మరణలు, నమాజులు, ఒక సామూహికతత్వం, ఒకరికి ఒకరున్నారనే భావన, దేవునితో సంబంధం బలపరచుకోవాలన్న ఉత్సాహం- ఇవన్నీ రమజాన్ మాసాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. డిజిటల్ యుగంలో, మొబైల్ ఫోన్లతో బిజీబిజీగా గడిపేవాళ్ళు, సోషల్ మీడియాలో గడిపేవారు, ఇవన్నీ కాస్త పక్కన పెట్టి ఒకరితో ఒకరు కలిసే, కలిసి ప్రార్థించే వాతావరణం సామాజిక జీవనానికి కొత్త ప్రాణం పోస్తుంది. ఆత్మనిగ్రహాన్ని అలవాటు చేసే ఉపవాసాలు, క్రమశిక్షణను అలవాటు చేసే నమాజులు, వాటితో పాటు పేదలను ఆదుకునే జకాత్, సదకాలు, ఈ వాతావరణం ప్రతి మనిషిని మంచి అలవాట్లకు, సమాజశ్రేయానికి, సానుభూతి, కరుణ, ప్రేమల వాతావరణానికి కారణమవుతుంది.

**జకాత్ ఇవ్వండి. మీ భవిష్యత్తుకోసం మీరు చేసి ముందుగా పంపించే సత్కార్యాలను మీరు అల్లాహ్ వద్ద చూస్తారు. మీరు చేసేదంతా అల్లాహ్ దృష్టిలో ఉంది.** (2:110)



ఎస్.ఎమ్. మలిక్

# రమజాన్ కానుక- దివ్య కుర్ఆన్!



**రమజాన్ నెల, ఇందులోనే కుర్ఆన్ అవతరించింది. ఈ గ్రంథం మానవాళి అంతటికీ సన్మార్గ బోధనం. ఇందులో విస్పష్టమయిన బోధనలున్నాయి. సత్యాసత్యాల వ్యత్యాసాన్ని విడమర్చి తెలిపే గీటురాయి ఉంది. *(అల్ బకర : 2: 185)***

**ఇది దైవగ్రంథం, ఇందులో ఎలాంటి సందేహం లేదు. (అల్ బకర 2: 2)**

**మేము నీ వద్దకు అవతరింపజేసిన ఈ గ్రంథం సత్యబద్ధమయినది, దేవుని ఉద్గ్రంథంలోనిది ఏదయితే దాని సమక్షంలో ఉందో (గత దైవగ్రంథాల్లోని) దాన్ని అది ధ్రువీకరిస్తుంది, పరిరక్షిస్తుంది. *(అల్ మాయిద 5: 48)***

## అనన్య గ్రంథం

పైన ఉదహరించినవి దివ్య కుర్ఆన్‌లోని వచనాలు. ఈ వచనాల ద్వారా కుర్ఆన్ పరిచయం, స్వయంగా దాని మాటల్లోనే మన ముందుకు వస్తుంది. రమజాన్ నెల మాన్యత, ప్రత్యేకత, ప్రాముఖ్యత ఏమయినా ఉంటే అది దివ్య కుర్ఆన్ మూలంగానే. ఈ నెలలోనే దేవుని అంతిమ సందేశం, దివ్య కుర్ఆన్ రూపంలో మానవాళికి అందడం మొదలయింది. నేటికి 14 శతాబ్దుల పూర్వం, అరేబియాలోని అతి ప్రాచీన నగరం మక్కాలో, ఆ నగర నివాసి ముహమ్మద్(స), దైవధ్యానంలో ఉండగా దైవదూత ఆయనకు ప్రత్యక్షమయి అందజేసిన దైవ వాణియే దివ్య కుర్ఆన్‌లోని వచనాలు. అది రమజాన్ నెల, ప్రారంభ వచనాలు అప్పుడే అవతరించడం మొదలయింది. ఆ తరువాత 23 ఏళ్ల పర్యంతం, ముహమ్మద్(స) దైవ సందేశాన్ని, దివ్య కుర్ఆన్ వచనాల రూపంలో అందజేస్తూ వచ్చారు. ఆయన సహచరమాన్యులు వాటిని ఏ రోజుకు ఆ రోజు గ్రంథస్థం చేస్తూ, కంఠస్థం చేసుకుంటూ వచ్చారు. అప్పుడు కడసారిగా 23 ఏళ్ల తరువాత మక్కా నగరంలోనే చివరి వచనాలూ ఆయనకు అవతరించాయి.

అలా 23 ఏళ్లపాటు అవతరించగా గ్రంథస్థం చేస్తూ వచ్చిన భాగాలను దైవాజ్ఞానుసారం కూర్చి సంపూర్ణ దైవగ్రంథం దివ్య కుర్ఆన్‌గా మానవాళికి అందజెయ్యడం జరిగింది. 800 కోట్ల ప్రపంచ జనాభాలో నాల్గవ వంతు, 200 కోట్ల ప్రజలు దాన్ని దైవగ్రంథంగా, దేవుని అంతిమ ప్రవక్త ముహమ్మద్(స) అందజేసిన దేవుని అంతిమ గ్రంథంగా విశ్వసిస్తారు. ప్రపంచమంతటా విస్తరించిన ఈ 200 కోట్ల ముస్లిములు దాని ఆధారంగా తమ జీవన విధానాన్ని నిర్మించుకుంటారు. తమ జీవితాల్లో అనుదినం దాన్ని అనుసరిస్తారు. ఈ గ్రంథం మూల భాష అరబీ. ప్రపంచ భాషలన్నింటిలో దాని అనువాదాలున్నాయి. 200 కోట్ల ముస్లిములలో కేవలం 20 శాతం జనులే అరబీ భాష మాతృభాషగా మాటలాడేవారు, మిగతా 80 శాతం ముస్లిములు తమకు అరబీ భాషలో మాటలాడటం వీలుకాకపోయినా ఈ అరబీ గ్రంథాన్ని ఎంతో కొంత, ప్రతి ముస్లిమ్ వ్యక్తి, స్త్రీ అయినా పురుషుడయినా, చైనీయుడయినా, అమెరికన్ అయినా అందరూ కంఠస్థం చేసుకుంటారు. అనుదినం పారాయణం చేస్తారు. తమ భాషలో

గల దాని అనువాదాన్ని అనుసరించి అర్థం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తారు.

## అనుపమ గణాంకాలు

ఇంతకూ ప్రపంచమంతటా విస్తరించిన ముస్లిమ్ జనాభాలో, పాశ్చాత్యులు, ప్రాచ్యులు, అరబ్బులు, భారతీయులు, అమెరికన్లు, చైనీయులు అందరిలో ఈ దైవగ్రంథం మొత్తాన్ని పూర్తిగా కంఠస్థం చేసుకున్నవారు 15 కోట్ల మంది ఉన్నారు. వారిలో అత్యధిక శాతం 15 ఏళ్ల వయసు లోపలే కంఠస్థం చేసుకుంటారు. అలాగే దాని జ్ఞానం, అర్థం, వ్యాఖ్యానం ఎరిగినవారు, పండితులు కూడా కోటానుకోట్ల మంది ఉంటారు. ఈ గ్రంథంలో మొత్తం 6666 వచనాలున్నాయి. ఇది మొత్తం 114 అధ్యాయాల్లో ఉంది. దీన్ని ఒక నెలలో పూర్తిగా పారాయణం చేసుకునేందుకు వీలుగా 30 భాగాల్లో విభజించుకోవడమూ జరిగింది. ప్రతి ముస్లిమ్ వ్యక్తి స్త్రీ అయినా పురుషుడయినా జీవితంలో అనేక పర్యాయాలు పూర్తిగా పారాయణం చేస్తారు. రమజాన్ నెలలో ప్రతి వ్యక్తి స్త్రీ పురుషులు, కనీసం ఒక్కసారయినా పూర్తిగా పారాయణం చెయ్యడానికి దాదాపు 75 శాతం మంది మూడు పర్యాయాలు పూర్తిగా పారాయణం చేయడానికి ప్రయత్నిస్తారు. కోట్లాది జనం దీన్ని తమ భాషలలోని అనువాదాన్ని అనుసరించి అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తారు.

భారతావనిలోని ముస్లిముల జనాభా 20 కోట్లల్లో కనీసం ప్రతి సంవత్సరం 15 లక్షల మంది దివ్య కుర్‌ఆన్ కంఠస్థం చేసుకున్న 'హుఫ్ఫాజ్' లేదా 'స్మర్తలు' పాఠశాలల నుండి వెలువడుతుంటారు. వారు కుర్‌ఆన్ పఠనం తరువాత డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్ ఆఫీసర్లుగా మాత్రమేకాక వివిధ రంగాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దివ్య కుర్‌ఆన్ ప్రభావం, వారి జీవితాల్లో, వారి వృత్తుల్లో, వారి దైనందిన వ్యవహారాల్లో సత్యాన్ని, నిజాయితీని, న్యాయాన్ని నింపి ఉత్తమోత్తమ నాగరికులుగా మలుస్తుంది. ధార్మిక అవగాహన వారి నడవడిలో, వ్యవహారశైలిలో పెను మార్పులు తీసుకు వస్తుంది. ఒకప్పుడు ప్రపంచమంతటా ముస్లిములు తమ సంతానాన్ని కుర్‌ఆన్ పఠనం ద్వారానే విద్యనభ్యసించడాన్ని ప్రారంభించేవారు. నాలుగేళ్లు నిండగానే ధార్మిక విద్యనభ్యసించడానికి మస్జిద్‌లకు ప్రాతఃకాలం బడుల్లో దివ్య కుర్‌ఆన్ పఠనం నేర్చు కునేందుకు పంపేవారు తల్లిదండ్రులు. ఆ తరువాతనే సామాన్య పాఠశాలలకు పంపడం జరిగేది. దివ్య కుర్‌ఆన్ పఠనం ముస్లిముల జీవితాలతో ప్రగాఢంగా అల్లుకుపోయింది. పెనవేసుకు పోయింది. ముస్లిముల వీధుల్లో ఉదయానే తిరిగినట్లయితే ప్రతి ఇంటి నుండి కుర్‌ఆన్ పఠనం వినిపించేది.

## కుర్‌ఆన్ బహిరంగ ప్రకటనలు!

కుర్‌ఆన్ స్వయంగా కొన్ని ప్రకటనలు చేస్తుంది. వాటిలో అతి ప్రముఖమయినవి మూడు:

**హుదల్లిన్నాస్ :** ఇది మానవాళి అంతటికీ సన్మార్గ బోధిని. అంటే- ఇది ముస్లిముల మత గ్రంథం కాదు, అరబ్బులకూ, అరబీ భాష తెలిసినవారికి కూడా కాదు, ఆర్యులకూ, ద్రావిడులకు, అమెరికన్లకూ చైనీయులకు, ఐరోపా వారికీ ఆఫ్రికా వారికీ- సమస్త ప్రపంచ వాసులకు, దేశం, జాతి, భాష అన్న వ్యత్యాసం, భేదభావం లేకుండా, అన్నింటికీ అతీతంగా సకల భూవాసులకు వర్తించే మార్గబోధన ఇందులో ఉంది - ఈ దావా (Claim) పరిశీలనీయమయినది.

**బయ్యినాత్ :** దీని బోధనలు అతి స్పష్టమయినవి, ప్రస్ఫుటమయినవి- అంటే, ఇది కేవలం పండితులకు, ధార్మిక విద్య నేర్చిన మౌలవీలకు మాత్రమే కాదు- దీన్ని చదివేవారు, ఎవరయినా, పండితులూ పామరులూ ఎవరయినా అతి సునాయాసంగా అర్థం చేసుకోగలరని ఇది వాదిస్తుంది. సామాన్య మానవులకు ఇది సుబోధకం అని అంటుంది. ఇదీ పరిశీలనార్హమయిన దావాయే.

**ఫుర్కాన్ :** ఇది గీటురాయి. దీని ఆధారంగా ఏ విషయమయినా నిజమయినదేనా, నికార్సయినదేనా అని తేల్చడానికి వీలుంటుంది. సత్యాసత్యాలను దీని బోధనల ప్రామాణికత ఆధారంగానే తెలుసుకోవలసి ఉంటుంది. ధర్మాధర్మాలు, న్యాయాన్యాయాలు దీని నిర్ణయాల ఆధారంగానే నిర్ణయించడం సాధ్యమవుతుంది. ఏది మంచిదో, శ్రేయస్కరమో, ఏది చెడుదో, హానికరమో దీని మౌలిక ప్రమాణాల ప్రాతిపదికగా తెలుసుకోవడం సాధ్యమవుతుంది. ఇది కూడా జాగ్రత్తగా తెలుసుకోవడం అవసరం.

ఈ ప్రామాణికతలు, ఈ బోధనలు, ఈ వాదనలు ఒక ఎత్తయితే మరోవైపున, గత దైవిక గ్రంథాల నిజసారం ఇందులో ఉంది. ఇది ధ్రువీకరించిన బోధనలే గత ధార్మిక గ్రంథాలు సయితం బోధించాయని కూడా ఇది ప్రకటిస్తుంది.

## కొన్ని బోధనలు

ఇది- దివ్య కుర్‌ఆన్- అనేకానేక విషయాలు బోధిస్తుంది. ఇందులో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఎన్నో విశేషాలను ఇది వెల్లడిస్తుంది. కొన్ని ముఖ్యమయిన వాటిని పరిశీలిద్దాము. దీని ప్రముఖ బోధన ఒకటి, ఇది చర్చించే విడమర్చి చెప్పే విషయం ఒకటి, మానవ జీవితంలో సఫలత, నిష్ఫలతలు ఏ విషయాల ఆధారంగా రూపొందుతాయన్నది. ఈ జీవితం సఫలమవడమయినా, నిష్ఫలమవడమయినా ఏ విషయాల మీద ఆధారభూతమయి ఉందో అన్నది.

దివ్యకుర్‌ఆన్ ప్రకారం, ఈ జీవితం నిరంతరమయినది, అనంతమయినది. ప్రపంచంలో మనిషి మనుగడ ఓ వ్యవధి మాత్రమే. ఈ వ్యవధి ముగిసిన తరువాత, ఈ భౌతిక కాయానికి అంతం సంభవించిన తరువాత ఈ వ్యక్తిత్వం, ప్రతి మానవుని వ్యక్తిత్వం, దాని ప్రత్యేకతలతో మరో ప్రపంచంలో, మరో వ్యవస్థలో, మరో జీవన ప్రమాణాల ఆధారంగా పునరుజ్జీవనం పొందుతుంది. అదే నిరంతర జీవితం, అనంత జీవితం, శాశ్వత జీవితం. అదే పరలోక జీవితం.

ఇహలోక జీవితం కేవలం మానవుడు తన పరలోక జీవితం, నిత్య జీవితం కొరకు ఆచరణ రూపేణ తన వ్యక్తిత్వాన్ని నిర్మించుకునే వ్యవధి మాత్రమే. ఒక విధంగా ఈ జీవితం శాశ్వత పరలోక జీవితం కొరకు పరీక్ష వంటిది. ఇది పరీక్షా వ్యవధి. ఈ పరీక్ష ద్వారానే మనిషి తన పరలోక జీవితాన్ని, శాశ్వత జీవితాన్ని రూపొందించుకుంటాడు, నిర్మించుకుంటాడు.

## పరీక్ష

ఆయనే మృత్యువునూ, జీవితాన్నీ సృష్టించాడు. తద్వారా మిమ్మల్ని పరీక్షించాలని, మీలో ఎవరు ఉత్తమ ఆచరణను ఆచరించి చూపుతారో (అన్నదే ఆ పరీక్ష) *(అల్ ముల్క్ 67: 2)*

మానవునికి సకల శక్తిసామర్థ్యాలు, స్వేచ్ఛ, విచక్షణా జ్ఞానం ప్రసాదించి ఈ నేలపైన అతన్ని పరీక్షకు పంపించాడు విశ్వ ప్రభువు, దైవం. మనిషిలోని శక్తి సామర్థ్యాలను, మంచినీ చెడును, దేన్నయినా సరే, వినియోగించుకుని తన వ్యక్తిత్వాన్ని, దాని ఔచిత్యాన్ని, ఔన్నత్యాన్ని నిరూపించుకునే అవకాశాన్ని ప్రసాదించాడు ఈ జీవితం ద్వారా. మనిషి తన బలిమిని, పటిమను, యోగ్యతను నిరూపించుకునే అవకాశం అన్నమాట ఈ జీవన వ్యవధి.

ఈ జీవితం- మనిషి ఎప్పుడో చేసిన తప్పుకు, అపరాధానికి శిక్ష కాదు. ఇది మనిషి తన భవితవ్యాన్ని తానే రచించుకునే వ్యవధి. మనిషికి ఇహంలోనయినా, పరంలోనయినా తాను చేసుకున్నదే అతనికి ప్రాప్తమవుతుంది. ఈ జీవితం ఎవరో దానంగా ప్రదానం చేసింది కాదు, ఇంకా మనిషి తాను చేసుకున్న అపరాధాలకు మరెవరో తన ప్రాణ దానం చేసి, తన ప్రాణాన్ని బలిగొని, ఏ మానవుణ్ణీ కాపాడలేరు. మనిషే స్వయంగా తన ఆచరణ ద్వారా తనను తాను కాపాడుకోవాలి. మనిషికి, సదా చేసుకునే వానికి చేసుకున్నంత! ఇదీ నిజానికి మానవుని పరీక్ష!! అతని సత్తా, అతనిలోని మంచీ చెడుల పరీక్ష!!!

## సఫలతా మార్గం

**మానవుని ఆంతర్యం మీద ఒట్టు, దాన్ని చక్కబరచిన వాని మీద ఒట్టు. మనిషికి తప్పును తెలుసుకుని దాన్నుండి తప్పించుకునే బుద్ధిని అతని ఆంతర్యంలో కల్పించడం జరిగింది. ఇక ఆంతర్యాన్ని పరిశుద్ధ పరచుకున్నవాడు, సఫలీకృతుడయ్యాడు. దాన్ని (పాపాలతో) అణచివేసినవాడు నిష్ఫలుడయ్యాడు. *(అష్ షమ్స్ 91: 7-10)***

మనిషిలో మంచీ చెడులకు, సత్యాసత్యాలకు, సద్గుణాలకూ, దుర్గుణాలకు ఆలవాలము అతని ఆంతర్యం. అందులో మంచీ చెడులు, పాప పుణ్యాల, సద్గుణ దుర్గుణాల స్పృహ కలిగించి దాన్ని చక్కబరచినవాడు సృష్టికర్త, ప్రభువు, దైవం. దైవం ప్రసాదించిన విచక్షణా జ్ఞానాన్ని వినియోగించుకుని ఆంతర్యాన్ని చెడుల రోత నుండి ప్రక్షాళించుకున్నవాడు సాఫల్యాన్ని సాధిస్తాడు. పరీక్షలో నెగ్గుతాడు. మరెవరయితే ఆంతర్యాన్ని పాపభూయిష్టం చేసుకుని అందులోని సద్గుణాపేక్షను అణచివేస్తాడో, అతను పరీక్ష రీత్యా నిష్ఫలుడయిపోతాడు. ఇహలోక జీవితంలో తన నడవడి రీత్యా, జీవన విధానం దృష్ట్యా పరిశుద్ధ జీవితం గడిపిన వాడు పరలోక జీవితంలో సఫలతను సాధించగా అలా పరిశుద్ధ పరచుకోలేని వ్యక్తి నష్టానికి, శాశ్వత నిష్ఫలతకు గురవుతాడు.

కుర్ఆన్ ప్రతిపాదించే జీవితం వాస్తవానికి ఇహపరాల సమంజసమయిన సుందర సంగమం, సమ్మిశ్రమం. కుర్ఆన్ ప్రకారం, ఇహలోకపు జీవితానికి నిలువుటద్దం పరలోక జీవితం. ఈ లోక జీవితానికి ప్రతిబింబమే ఆ లోక జీవితం!

## ఇహం లేనిదే పరం లేదు!

ఇస్లామ్ ప్రతిపాదించే జీవన విధానంలో 'జుమా' (శుక్రవారం) ప్రార్థన ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని కుర్ఆన్ బోధనను గమనించండి-

**విశ్వసించిన జనులారా! జుమా రోజున నమాజ్ కొరకు పిలుపు (అజాన్) ఇచ్చినప్పుడు దైవ సంస్మరణ (నమాజ్) కొరకు పరుగిడండి. క్రయ విక్రయాలను (మీ ఐహిక మగ్నతను) విడనాడండి. మీరు గ్రహించగలిగితే, ఇదే మీ కొరకు ఉత్తమమయినది. ఆపైన నమాజ్ పూర్తయిన తరువాత భువిలో విస్తరించి దైవానుగ్రహాన్ని అన్వేషించండి (జీవిక అన్వేషణలో మగ్నమవండి). ఇంకా దైవాన్ని విరివిగా సంస్మరిస్తూ గడపండి, తద్వారా మీకు సాఫల్యం ప్రాప్తమవుతుంది.**

***(అల్ జుముఅ 62: 9,10)***

దివ్యకుర్ఆన్‌ని అనుసరించి, ఇవీ ఇహలోక జీవన సత్యాలు. ఈ జీవితాన్ని ఇలా పరలోక జీవితం కొరకు గడపడం ఎంత అవసరమో అంతకన్నా అధికంగా ఈ జీవితంలో విశ్వాసం రీత్యా అత్యంత ప్రముఖమయింది, ప్రధానమయింది, అనివార్యమయింది దేవుని ఏకత్వ భావన- 'తౌహీద్'. దేవుని ఏకత్వపు భావన లేక తౌహీద్ అంటే అర్థం విశ్వంలో 'ఉనికి' గల సమస్తానికీ, ఇహపరలోకాలకు, నిఖిల జగతికి కర్త, స్వామి, ప్రభువు, నిర్వాహకుడు, వినాశకుడు- సర్వం ఒక్కడే. ఆయనే దైవం, గాడ్, యెహోవా, పరమేశ్వరుడు, అల్లాహ్!

విశ్వంలో ముగ్గురు దేవుళ్ళూ లేరు, ముక్కోటి దేవుళ్ళూ లేరు. ఆయన ఒక్కడే, సర్వలోక ప్రభువు, పరిపాలకుడు, పరిపోషకుడు, జీవన మృత్యువుల ప్రదాత దైవం. మృత్యువు అన్నది విశ్వంలోని పరమ సత్యం. ఎవరయినా కానరాని ఆ ప్రభువును దైవాన్ని నమ్మకపోవచ్చు. కాని పుట్టిన ప్రతి ప్రాణికి మరణించక, అంతమవక తప్పదు అన్నది మాత్రం మనిషి గట్టిగా నమ్ముతాడు. తన కనుల ముందు పుట్టిన ప్రతి జీవి నాశనమవుతూ ఉండగా కూడా చూసి మృత్యువు ఈ లోకపు పరమ సత్యమని నమ్మకపోయే వ్యక్తి స్వయంగా మృతునితో సమానం!

మరణం తరువాతే ప్రారంభమవుతుంది మనిషి నిజ జీవితం, శాశ్వత జీవితం, అంతంకాని జీవితం, ETERNAL LIFE! 'మృత్యువు' జీవితానికి 'అంతం' కాదు, 'ఆరంభం'! ఆ జీవితంలో సఫలత సాధించడమే మానవ జీవన పరమార్థం. ఆ సాఫల్యసాధనా మార్గదర్శకత్వమే దైవగ్రంథం- దివ్య కుర్ఆన్- రమజాన్ కానుక!! ✤

మానవులారా! మీవద్దకు మీ ప్రభువు తరఫునుండి హితోపదేశం వచ్చేసింది. అది హృదయాల వ్యాధులకు స్వస్థత. దానిని స్వీకరించేవారికి అది మార్గదర్శకత్వం, కారుణ్యం. ప్రవక్తా ఇలా అను: "అల్లాహ్ తన అనుగ్రహం వల్ల తన కారుణ్యం వల్ల దానిని పంపాడు. దానికి ప్రజలు సంబరపడాలి. ప్రజలు కూడబెట్టే వాటన్నింటికంటే అది ఉత్తమమైనది."

(దివ్య ఖుర్ఆన్–10 :57,58)

రమజాన్ శుభాకాంక్షలతో...

# Ghori & Co
## OPTICIANS

**VIQARUDDIN GHORI,** B.Sc Optometrist, F.C.L.I

**Cell: 7842052127**

**Ghori & Co:** 4-1-444, Bank Street, Hyderabad - 500 001

**Phone: 040-24742127, 7842052127**

# Ghori's Optical

**Dr. ILIYAS GHORI,** M.B.B.S., M.S., (Ophthalmic Surgeon)

**OBAID UR RAHMAN GHORI,** B.Sc., Optometrist (LVPEI), MHM

**Cell: 9989268655**

Quality Eye Wear Since 1950

CONTACT LENS SPECIALIST

**Ghori's Optical**

Beside NMDC Building, Road No-1, Castle Hills,
Masab Tank, Hyderabad-500057. Telangana
Phone: 040-66786319. Cell: 9989268655

# రమజాన్ ఉపవాసాల్లో మానవ సమస్యల పరిష్కారం



డాక్టర్ సాజిద్ అబ్బాసీ

**అల్లాహ్ రమజాన్ నెలలో** ఉపవాసాలను విశ్వాసులకు విధిగా నిర్ణయించాడు. దీని అసలు ఉద్దేశ్యం ఏమిటంటే, రమజాన్ నెలలో ఒక నెల పాటు ఉపవాసాలు పాటించడం వల్ల దైవంపట్ల భయభక్తులు జనిస్తాయి.

> **"విశ్వసించిన ప్రజలారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించ బడింది-ఏ విధంగా మీకు పూర్వం ప్రవక్తలను అనుసరించే వారికి కూడ విధించబడిందో. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది." *(దివ్యఖుర్ఆన్ 2: 183)***

ఓ విశ్వాసులారా! మునుపటి ప్రవక్తల అనుచరులకు విధించి నట్లుగానే మీకు కూడా ఉపవాసాలు విధించబడ్డాయి. దీనిద్వారా మీలో తక్వా గుణం అభివృద్ధి చెందుతుంది.

దైవంపట్ల భయభక్తులు లేదా తఖ్వా అంటే ఏమిటి? అల్లాహ్ ఎల్లప్పుడు చూస్తున్నాడనే ఎరుకతో మనిషి ఎల్లప్పుడు అప్ర మత్తంగా ఉండేలా చేయటం. తక్వా కలిగిన మనిషి పాపాలకు దూరంగా ఉండడం ద్వారా అల్లాహ్ ఆగ్రహానికి గురికాకుండా ఉండాలని ప్రయత్నిస్తాడు. ఆయన ఆజ్ఞలను పాటిస్తూ, ఆయన పట్ల అవిధేయతకు దూరంగా ఉంటాడు. అల్లాహ్‌కు అన్నింటి పైనా అధికారం ఉందనే పూర్తి విశ్వాసం అలాంటి మనిషికి ఉంటుంది. అల్లాహ్ ఆగ్రహించి తనకు ప్రసాదించిన ఏ అనుగ్ర హాన్నయినా లాక్కోవచ్చనే భయం ఉంటుంది. లేదా తనపై ఏదైనా విపత్తు వచ్చిపడవచ్చని మనిషి భయపడతాడు. పర లోకంలో సమస్త అధికారాలు అల్లాహ్ చేతుల్లో మాత్రమే ఉంటాయని కూడా అలాంటి వ్యక్తికి స్పష్టమైన ఎరుక ఉంటుంది. అందువల్ల, పరలోక జీవితం గురించి చింత ఎల్లప్పుడు అలాంటి వ్యక్తిలో ఉంటుంది. దైవం పట్ల భయభక్తులు మనిషికి గొప్ప ప్రేరణనిస్తాయి. మనిషిని అల్లాహ్‌కు పూర్తి విధేయుడిగా మార్చి, పాపాలకు దూరంగా ఉండేలా చేసే గుణమిది. తక్వా లేని జీవితం బ్రేకుల్లేని కారులాంటిది. అలాంటి కారును నడిపేవారె వరైనా సరే ప్రమాదాల నుండి తప్పించుకోలేరు. అల్లాహ్ నిఘాలో ఉన్నామనే గొప్ప చైతన్యాన్నిచ్చే గుణం తక్వా. మనిషిలో ధార్మిక విశ్వాసాన్ని ధార్మిక ఆచరణలుగా మార్చే సామర్థ్యం ఉన్న గుణమిది. ఇది మనిషిని పాపాల నుంచి నిరోధిస్తుంది. పుణ్యాల వైపు నడిపిస్తుంది.

ప్రపంచంలో మానసిక ప్రశాంతత కోసం అనేక ఆధ్యాత్మిక భావన లున్నాయి. కాని ఎందులోనూ వాస్తవికమైన శాంతి ఉండదు. ఆధ్యాత్మికత అంటే అల్లాహ్‌తో నేరుగా సంబంధం కలిగి ఉండడం. సృష్టికర్త అయిన అల్లాహ్‌తో, సృష్టిలో భాగమైన మనిషి సంబంధాన్ని నెలకొల్పుకోవడం.

ఇది రెండు విధాలు. దైవం పట్ల భయభక్తులు, శ్రేయో వైఖరి. తక్వా లేదా దైవం పట్ల భయభక్తులు అంటే దాసుడు ఎల్లప్పుడు

తనను దేవుడు చూస్తున్నాడనే స్పృహ కలిగి ఉండడం. దీనివల్ల మనిషి అల్లాహ్ ఆదేశాలకు నిబద్ధుడయ్యే ప్రేరణ లభిస్తుంది. రెండవది శ్రేయోవైఖరి లేదా ఎహ్సాన్. అంటే దాసుడు తాను దేవుణ్ణి చూస్తున్నాననే విధంగా జీవించడం. వాస్తవానికి మనిషి అల్లాహ్‌ను భౌతికంగా చూడలేడు, కానీ అల్లాహ్ గుణగణాలకు అనుగుణంగా వ్యవహరించి అల్లాహ్ సాన్నిహిత్యం పొందడానికి ప్రయత్నించడం. అలాంటి మనిషి కేవలం విధులను మాత్రమే పాటించి ఊరుకోడు. స్వచ్ఛంద ఆచరణలు కూడా శక్తిమేరకు చేసి అల్లాహ్ ప్రసన్నతను పొందడానికి ఉవ్విళ్ళూరుతుంటాడు. ఉపవాసం (మనిషిలో దైవం పట్ల భయభక్తులు జనింపజేసే అత్యంత ప్రభావవంతమైన మార్గం.) దీనివల్ల సమాజంపై సమగ్రమైన ప్రభావం పడుతుంది. దైవం పట్ల భయభక్తులు కలిగి ఉండడం అనే లక్షణం సమాజంలో అనేక ప్రధాన సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉన్న గుణం. వ్యక్తిగతంగా ఇది మనిషి ఆధ్యాత్మికతను శిఖరస్థాయికి చేర్చడమే కాదు, సమాజంలో సమగ్ర వికాసానికి, సంక్షేమానికి కూడా ఉపయోగపడుతుంది. వ్యక్తుల్లో దైవంపట్ల భయభక్తులుంటే వారు అబద్ధం, మోసం, దొంగతనం, లంచం వంటి చెడులకు దూరంగా ఉంటారు. ఎందుకంటే వారిలో అల్లాహ్ ముందు జవాబు చెప్పుకోవాలన్న భయం ఉంటుంది. అలాంటి వ్యక్తులు సమాజానికి కారుణ్యం వంటి వారు. సమాజంలో వ్యక్తులు ఒకరికొకరు హాని కలిగించకుండా, ఒండొరుల మేలు కోరేవారిగా మారిపోతే ఆ సమాజంలో న్యాయం నెలకొంటుంది. చట్టాన్ని అమలు చేయడం, నేరాలను అదుపు చేయడంలో పోలీస్, న్యాయవ్యవస్థ, జైళ్ళ వంటి సంస్థల ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పరస్పర సానుభూతి, సహాయ సహకారాల వాతావరణం ఏర్పడుతుంది. కుటుంబాల్లో ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాదలు నెలకొంటాయి. ఈ కుటుంబాలు సమాజానికి బలమైన, సదాచరణల పునాదులవుతాయి. దైవం పట్ల భయభక్తులు మనిషిని దానధర్మాలు, సదకా, జకాత్, పరోపకారానికి ప్రోత్సహిస్తాయి. దీనివల్ల సత్సమాజ రూపకల్పన జరుగుతుంది. సమాజంలో స్వార్థం, లాభాపేక్షల వాతావరణానికి బదులు పేదలు, అనాథలు, అవసరార్థుల పట్ల సానుభూతి వాతావరణం అలుముకుంటుంది. అల్లాహ్ సంప్రదాయం ప్రకారం ఏదన్నా సమాజంలో మెజారిటీ ప్రజలు దైవం పట్ల భయభక్తులు కలిగి ఉంటే అక్కడ ఒక సత్సమాజం ఏర్పడుతుంది. అలాంటి సమాజానికి, దేశానికి ధర్మపరాయణులు, సదాచారసంపన్నులు నేతలయ్యే సౌభాగ్యాన్ని అల్లాహ్ ప్రసాదిస్తాడు. సమాజంలో మెజారిటీ ప్రజలు దుర్మార్గం, దుష్కర్మల్లో కూరుకుపోతే అటువంటి సమాజంపై దేవుడు క్రూరమైన పాలకులను విధిస్తాడు.

రమజాన్ ఉపవాసం అంటే భోజనం, పానీయాలను విడిచిపెట్టడమే కాదు, ఇది ఒక సంపూర్ణ జీవన విధానం. ఇది భౌతికతకు ప్రతిగా ఆధ్యాత్మికతను, కోరికలకు వ్యతిరేకంగా ఆత్మనిగ్రహాన్ని, స్వార్థానికి బదులుగా పరోపకార భావాన్ని, అన్యాయానికి బదులుగా న్యాయాన్ని ప్రోత్సహిస్తుంది. రమజాన్‌లో ఉపవాస పద్ధతి ప్రపంచ సమస్యలైన ఆకలి, మాదక ద్రవ్యాల సేవనం, హింస, లంచగొండితనం, అశ్లీలతను నిరోధించడంలో సహాయపడుతుంది.

రమజాన్ ఉపవాసాలు కేవలం అన్నపానీయాలు మానుకోవడం కాదు. ఇది ఒక సమగ్రమైన ఆచరణ. భౌతిక ప్రపంచ లాలసకు బదులు ఆధ్యాత్మికతను, మనోవాంఛల దాస్యానికి బదులు ఆత్మనిగ్రహాన్ని, స్వార్థానికి బదులు సానుభూతిని, అన్యాయం స్థానంలో న్యాయాన్ని స్థాపిస్తుంది. రమజాన్ ఉపవాసాలు ప్రపంచ సమస్యలు-ఆకలి, మాదకద్రవ్యాలు, హింస, లంచం, అసభ్యత, అశ్లీలం, భౌతిక ప్రపంచ లాలసత వంటి సమస్యలను పరిష్కరిస్తుంది.

### ఆకలి, పేదరికాలకు పరిష్కారం

ఉపవాసం పాటించే వారు స్వయంగా ఆకలిని అనుభవించడం వల్ల అన్నార్తుల పట్ల సానుభూతి, జాలి జనిస్తాయి. ఫలితంగా,



# A. Zameer Ahmed
Authorised Distributor
BLUE STAR

Quality Airconditioning & Refrigeration

**Show Room:** # Shop No.4, G.M.S. Complex,
Opp. Municipal Office, Old Rajani Bar Lane, Anantapuramu Cell: 9440097606
**Service:** 12/3-435-1, HariHara Temple Road Indoor Stadium 2nd Lne (Cross)
Ashok Nagar, Anantapuramu-515 001. Ph: 08554-220139
Email:zameerquality786@gmail.com, zameer_@yahoo.co.in

ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే ప్రయత్నాలు చేస్తారు. దాన ధర్మాలు, సదకాలు, జకాత్, విరాళాలను విరివిగా అందిస్తారు. రమజాన్‌లో ఉపవాసులకు భోజనం పెట్టాలని ప్రోత్సహించడం జరిగింది. భోజనం పెట్టినవారికి కూడా ఉపవాసికి సమానమైన పుణ్యం లభిస్తుంది, ఉపవాసి స్వయంగా పొందే పుణ్యంలోను ఎలాంటి తగ్గుదల ఉండదు.

భారతదేశం Global Hunger Index (GHI)లోని 127 దేశాలలో 105వ స్థానంలో ఉంది. ఇది చాలా ఆందోళన కలిగించే అంశం. ఇస్లాంలో అన్నార్తులకు అన్నం పెట్టడం చాలా ముఖ్యమైన ఆచరణ. సమాజంలోని పేదలకు సహాయం చేయడం, అన్నార్తులకు అన్నం పెట్టడం అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపే ఒక ముఖ్యమైన మార్గం. రమజాన్‌లో ఉపవాసులకు ఇఫ్తార్ భోజనాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరుగుతూ ఉంటుంది. దీనివల్ల రమజాన్ తర్వాత కూడా ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టే అలవాటు పెరుగుతుంది. ప్రవక్త ముహమ్మద్ (స) ఏమన్నారంటే, ఇరుగుపొరుగు ఆకలి కడుపుతో నిద్రిస్తున్నప్పుడు తాను కడుపునిండా తినేవాడు విశ్వాసి కాడు. (ముస్నద్ అహ్మద్) నరకవాసుల ఒక ముఖ్యమైన లక్షణం వారు ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టేవారు కాదు (అల్ ముదస్సిర్ 44).

## మాదక ద్రవ్యాలు, వ్యసనాలకు పరిష్కారం

రమజాన్ ఉపవాసాలు పూర్తి నెల పాటించాల్సి ఉంటుంది కాబట్టి రమజాన్ మాసం చెడు అలవాట్లు, వ్యసనాలు- మాదక ద్రవ్యాల సేవనం, పొగ త్రాగడం, మద్యం సేవించడం నుంచి బయటపడే అమూల్యమైన అవకాశం కల్పిస్తుంది. ఉపవాసం మనిషికి మనో వాంఛలపై నియంత్రణ సాధించే ఆచరణాత్మక సాధన. అన్న పానీయాల వంటి ప్రాథమిక అవసరాలను కూడా కేవలం అల్లాహ్ భయంతో వదులుకున్న వ్యక్తి ఇతర చెడు అలవాట్లు, వ్యసనాలు, మాదక ద్రవ్యాలను కూడా వదిలించుకునే శక్తిని పొందుతాడు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యంపై, కుటుంబ వ్యవస్థపై, ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు పడుతాయి. రమజాన్‌లో నమాజులు, దుఆలు, ఖురాన్ పఠనం వల్ల ఆధ్యాత్మిక శక్తి లభిస్తుంది. ఇది వ్యసనగ్రస్తుల మానసిక ప్రశాంతతకు దోహదపడుతుంది. ఉపవాసం పాటించడం వల్ల వ్యసనపరులు చెడుస్నేహాలకు కూడా దూరంగా ఉంటారు. మంచివారితో మంచి పనుల్లో పాల్గొనే అవకాశాన్ని పొందుతారు. తమ కుటుంబ సభ్యులతో సమయం గడపడం, సజ్జనుల సాంగత్యం వల్ల వ్యసనాల నుంచి విముక్తి పొందే వీలు లభిస్తుంది. ప్రస్తుతం అశ్లీల వీడియోల వ్యసనం యువతను మానసికంగా బానిసలు చేస్తోంది. ఇది వారి లైంగిక సామర్థ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. రమజాన్ నెల ఈ వ్యసనాన్ని వదిలించుకోవడానికి గొప్ప అవకాశాన్నిస్తుంది. కొంతకాలం పాటు ఈ వ్యసనానికి దూరంగా ఉంటే దీన్ని వదిలించుకోవచ్చని నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.

## వ్యభిచారం, లైంగిక నేరాలకు అడ్డుకట్ట

ఉపవాస సమయంలో అన్నపానీయాలపై తాత్కాలిక నిషేధంతో పాటు, భార్యాభర్తల మధ్య లైంగిక సంబంధపై కూడా నిషేధం ఉంటుంది. హలాల్ ఆహారం, హలాల్ లైంగిక సంబంధం - వీటికి కూడా ఉపవాస సమయంలో దూరంగా ఉంటారు. దీనివల్ల అక్రమ సంబంధాలను వదులుకోడానికి గొప్ప శిక్షణ లభిస్తుంది. రమజాన్‌లో ఎల్లెడలా ఆధ్యాత్మిక, ధర్మపరాయణ వాతావరణం ఉంటుంది. అలాగే షైతాను శక్తుల ప్రలోభాలు, ప్రోద్బలాలు కూడా రమజాన్ నెలలో స్తంభిస్తాయి. అందువల్ల రమజాన్‌లో పాపాలకు పాల్పడడం కష్టమవుతుంది, పుణ్య కార్యాలు సులువవుతాయి. ఇస్లాం వ్యభిచారం దరిదాపుల్లోకి కూడా పోవద్దని అంటుంది. వ్యభిచారాన్ని చెడ్డమార్గంగా ప్రకటించింది. అంటే, వ్యభిచారం వల్ల సమాజంలో దుష్పరిణామాలు చోటు చేసుకుంటాయి. చాలా హత్యల వెనుక అక్రమ సంబంధాలు ప్రధాన కారణంగా ఉంటాయి.

మనిషిలో పాపాలకు దూరంగా ఉండే ప్రేరణ లేకపోతే కళ్ళెంలేని గుర్రంలా, విశృంఖలుడై చివరకు ఏదో ఒక గోతిలో పడకతప్పదు.

గ్లిడెన్ (Glidden) నివేదిక ప్రకారం దేశంలో 53 శాతం వివాహిత మహిళలు, 43 శాతం వివాహిత పురుషులు అక్రమ సంబంధాలు కలిగి ఉన్నారు. అక్రమ సంబంధం బయటపడుతుందనే భయం హత్యలకు దారితీస్తోంది. 2021 నేరగణాంకాల ప్రకారం ప్రతి రోజూ 87 అత్యాచార కేసులు నమోదవుతున్నాయి. నమోదు కాని సంఘటనలు ఇంకా ఎక్కువగా ఉంటాయి. కొన్నిసార్లు అత్యాచార కేసుల్లో నేరాన్ని కప్పిపుచ్చడానికి హత్యలు జరుగుతుంటాయి. ఇస్లాం పరలోక సాఫల్యానికి మార్గం చూపించడమే కాదు ప్రపంచలో న్యాయం, శాంతి స్థాపనకు కూడా హామీ ఇస్తుంది. మహిళల భద్రత విషయంలో ఇస్లాం ఇచ్చిన మొదటి ఆదేశం చూపులను కాపాడుకోవడం. పరాయి స్త్రీ-పురుషులు ఏకాంతంలో కలవకుండా ఉండడం. మహిళలు హిజాబ్ ధరించాలన్న ఆదేశం ద్వారా నగ్నత్వం, అర్ధనగ్నత్వాలను నివారించింది ఇస్లాం. ఆ విధంగా పురుషుల్లో కామోద్రేకాన్ని రెచ్చగొట్టే వాతావరణం ఏర్పడకుండా చూసింది. హిజాబ్ వల్ల మరో ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, ఇది మర్యాదను కాపాడుతుంది. ఉపవాసం లైంగిక కోరికల నియంత్రణకు అత్యంత ప్రభావవంతమైన సాధనం. ప్రవక్త ముహమ్మద్ (స)ఇలా చెప్పారు: "యువకులారా! మీలో ఎవరికైనా వివాహం చేసుకునే స్థోమత ఉంటే, వారు వివాహం చేసుకోవాలి. ఎందుకంటే, అది చూపు

లను కాపాడుకోవడానికి, సౌశీల్యానికి ఉత్తమ మార్గం. ఇక ఎవరికైనా వివాహం చేసుకునే స్థోమత లేకపోతే ఉపవాసాన్ని పాటించాలి, ఎందుకంటే ఉపవాసం రక్షణ కవచంలా ఉంటుంది" *(బుఖారి, ముస్లిం).*

ముఖ్యమైన విషయం ఏమిటంటే, అక్రమ సంబంధాలు భయంకరమైన పరిణామాలకు దారి తీస్తాయి. సెక్సువల్ ఇన్ఫెక్షన్లు (STD), హెచ్ఐవీ వంటి ప్రాణాంతక వ్యాధులు దాపురిస్తాయి.

## కోపం - గృహ హింస

ఉపవాసం వలన కోపాన్ని అదుపు చేసుకోవడం, సహనాన్ని పాటించడం అలవాటవుతుంది. కుటుంబ సభ్యులతో మంచి వ్యవహారశైలి కలిగి ఉండాలని ఇస్లాం నొక్కి చెబుతుంది. ప్రవక్త ముహమ్మద్(స) హదీసు ప్రకారం: ఉపవాసం ఒక డాలు వంటిది. కాబట్టి, మీరు ఉపవాసంలో ఉంటే, అసభ్యకరమైన మాటలు పలకరాదు, గొడవలు చేయరాదు. ఎవరైనా మిమ్మల్ని దూషిస్తే లేదా తగవు పడితే, 'నేను ఉపవాసంలో ఉన్నాను' అని పలకాలి *(బుఖారీ, ముస్లిం).*

రమజాన్ నెల సహనం, ఓరిమి, సానుభూతి, కోపాన్ని అదుపులో ఉంచడాన్ని నేర్పుతుంది. కోపం హింసను ప్రేరేపిస్తుంది. ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతుంది. రమజాన్ నెలలో ఆరాధనలు, దుఆలు, దైవస్మరణలు, ఖురాన్ పఠనం వలన ఆధ్యాత్మిక శాంతి లభిస్తుంది. ఇది కోపం, ద్వేషం వంటి భావాలను తగ్గిస్తుంది. రమజాన్ మనకు క్షమించడాన్ని, మన్నించడాన్ని నేర్పుతుంది. ప్రవక్త ముహమ్మద్ (స) ప్రకారం "రమజాన్‌లో ఎవరైనా ఇతరులను క్షమిస్తే, ప్రళయదినాన అల్లాహ్ అతనిని క్షమిస్తాడు." క్షమాగుణం, మన్నించడం వంటి వాటివల్ల సమాజంలో ప్రేమ, శాంతి నెలకొంటాయి. ఇది హింస, ప్రతీకారేచ్ఛలను నివారిస్తుంది.

## నేరాల అదుపు

దొంగతనం, దోపిడీ, మహిళలపై దాడులు, ఆర్థిక వివాదాలవల్ల జరిగే దాడులు, ద్వేషం, శత్రుత్వం వలన జరిగే హింస, హత్యలు వగైరా నేరాల అదుపునకు ఉపవాసం ఉపయోగపడుతుంది. ఉపవాసం మనిషిలో దైవం పట్ల భయభక్తులను పెంచుతుంది కాబట్టి భావావేశాలను అదుపు చేసుకునే మానసిక శక్తినిస్తుంది. అందువల్ల, పాపాలు, అపరాధాలు, అన్యాయాలు, నేరాలకు మనిషి దూరంగా ఉంటాడు. దైవం పట్ల భయభక్తులు మనిషిని అల్లాహ్ హక్కుల పట్ల మాత్రమే కాదు, తోటివారి హక్కుల విషయంలోనూ జాగ్రత్తగా ఉండేలా చేస్తుంది. అల్లాహ్ భయం ఉన్నప్పుడు, పరలోకంలో లెక్క చెప్పుకోవాల్సిన బాధ్యతాభావం ఉన్నప్పుడు మనిషి నేరానికి పాల్పడలేడు. పైగా సమాజానికి రక్షకుడిగా మారిపోతాడు. ఉపవాస స్థితిలో ఇతరులను క్షమించాలని నొక్కి చెప్పడం జరిగింది. ఇది హింసను అరికడుతుంది, వివాదాలకు శాంతియుత పరిష్కారాలను ప్రోత్సహిస్తుంది.

## అక్రమ ఆదాయాలు: లంచం, దొంగతనం, మోసం

ఉపవాసం వలన అల్లాహ్ చూస్తున్నాడనే భయం పెరుగుతుంది. దీనివల్ల సమాజంలో అక్రమ ఆదాయ మార్గాలు (లంచం, దొంగతనం, మోసం) తగ్గుతాయి. ఉపవాసం మనిషిలో అత్యాశ, భౌతిక ప్రపంచ లాలసత స్థానంలో ధర్మబద్ధమైన సంపాదన పట్ల సంతృప్తిని పెంచుతుంది. అన్యాయంగా డబ్బు సంపాదించాలన్న కోరిక, అత్యాశ మనిషిని నేరాలకు పురికొల్పుతుంది. మనిషి ఉపవాసం పాటిస్తూ, అబద్ధం, మోసం, లంచం వంటి వాటికి దూరంగా ఉంటున్నప్పుడు ఈ అలవాటు రమజాన్ తర్వాత కూడా అతని జీవితంలో భాగమవుతుంది. ప్రవక్త హదీసు ప్రకారం, "ఎవరైనా అబద్ధం చెప్పడాన్ని, అబద్ధాన్ని ఆచరించడాన్ని మానుకోకపోతే అలాంటి వ్యక్తి అన్నపానీయాలు మానుకోవడం పట్ల అల్లాహ్‌కు ఆసక్తి ఏమీ లేదు" (బుఖారి). ఒక హదీస్ ప్రకారం, "ఒక నిజమైన విశ్వాసి, ఒక దొంగ సమానులు కారు, నిజమైన విశ్వాసి, అబద్ధాలు చెప్పే వ్యక్తి సమానులు కారు." (బుఖారి, ముస్లిం).

మరో హదీస్‌లో ప్రవక్త ఇలా చెప్పారు: "అక్రమ సంపాదన ద్వారా పోషించబడిన శరీరం స్వర్గంలో ప్రవేశించదు" (తిర్మిజీ). ఇంకో హదీసు ప్రకారం, "ఎవరైనా అబద్ధం, చెడు మాటలు, చెడు పనులు మానుకోకపోతే అతను ఆకలిదప్పులతో ఉండడం పట్ల అల్లాహ్‌కు ఆసక్తి లేదు" *(బుఖారి).*

ఉపవాసం కేవలం బాహ్య ఆచరణ మాత్రమే కాదు, నైతిక శిక్షణ, ఆచరణల శిక్షణ. మన దేశం అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారణం లంచగొండితనం, మోసం. వీటి వల్ల ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు, పేదలు మరింత పేదలవుతున్నారు. ప్రజలు ప్రదర్శన కోసం ఆడంబరాల కోసం వృధా ఖర్చు చేస్తున్నారు. ఇది కూడా అక్రమ సంపాదనకు ఒక ప్రేరణ అవుతోంది.

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఏమన్నాడంటే: "ఆదము సంతానమా! ప్రతి ఆరాధనా సమయంలో మీ వస్త్రాలంకరణపట్ల శ్రద్ధ వహించండి. తినండి, త్రాగండి, మితిమీరకండి. అల్లాహ్ మితిమీరేవారిని ప్రేమించడు." *(ఆరాఫ్: 31)*

ఇస్లాం సుఖవిలాసాలకు బదులు దానధర్మాలను, సదకా, జకాత్ ఇవ్వడాన్ని ప్రోత్సహిస్తుంది, ఈ విధంగా మనిషి ధనం పరిశుద్ధమవుతుంది. అలాగే మనస్సు కూడా పరిశుద్ధమవుతుంది. ఒక హదీసులో ప్రవక్త ఇలా అన్నారు: "దానం సంపదను తగ్గించదు, పైగా అల్లాహ్ దానితో సౌభాగ్యాన్ని కలిగిస్తాడు" (ముస్లిం).

అల్లాహ్‌తో సంబంధం ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుంది. సంపద వల్ల కాదు. "తెలుసుకోండి! అల్లాహ్ సంస్మరణ ద్వారానే హృదయాలకు నెమ్మది పొందే భాగ్యం ప్రాప్తమవుతుంది."
(అర్రాద్ : 28).

## విఛ్ఛిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థ

భారతదేశంలో కూడా పాశ్చాత్య సంస్కృతి ప్రబలుతోంది. అందువల్ల కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమవుతోంది. స్త్రీపురుషులు వివాహం చేసుకోకుండానే కలసి జీవిస్తున్నారు. వివాహానికి ముందు, వివాహం తరువాత అక్రమ సంబంధాలు పెరగడం వల్ల వివాహ వ్యవస్థ అర్థరహితంగా మారుతోంది. వివాహం తర్వాత అమ్మాయిలు పెట్టే అబద్ధపు కేసుల వల్ల యువకులు పెళ్ళికి విముఖులైపోతున్నారు. భార్యాభర్తల మధ్య నమ్మకం తగ్గిపోతోంది. విడాకుల సంఖ్య పెరిగిపోతుండటంతో, పిల్లల పెంపకంపై దుష్ప్రభావం చూపుతోంది. అక్రమ సంబంధాల వల్ల మనశ్శాంతి క్షీణించడంతో పాటు మానసిక ఒత్తిడి పెరుగుతోంది. దీని ప్రభావం మానసిక ఆరోగ్యంపై పడుతుంది. రమజాన్ ఉపవాసాలు, భయభక్తులను పెంచుతాయి. అక్రమ సంబంధాలు, మోసం, విశ్వాసఘాతుకం నుంచి దూరంగా ఉంచుతాయి. రమజాన్ ఆధ్యాత్మిక శిక్షణ వల్ల అక్రమ సంబంధాలకు ఆనకట్ట పడుతుంది. వివాహితుల మధ్య విశ్వాసపూరిత వాతావరణం ఏర్పడుతుంది. దీనివల్ల కుటుంబ వ్యవస్థ బలపడుతుంది. ఉపవాసాల వల్ల దైవంపట్ల భయభక్తులు పెరిగి, మనిషి చెడులకు, అశ్లీలానికి దూరంగా ఉంటాడు. చూపులను అదుపులో ఉంచడం పట్ల శ్రద్ధ వహిస్తాడు.

## ఆరోగ్య ప్రయోజనాలు

ఉపవాసం వల్ల మెటాబాలిజం రేటు మెరుగవుతుంది. శరీరం అధిక క్యాలరీలను దగ్ధం చేస్తుంది. ఈ మెటాబాలిక్ ప్రక్రియ శరీరంలో కొవ్వును తగ్గిస్తుంది. శరీరంలో కొవ్వు తగ్గినప్పుడు, ఊబకాయం కూడా తగ్గుతుంది. రమజాన్ ఉపవాసాలు, ఊబకాయాన్ని తగ్గించే సహజమైన, సమర్థవంతమైన మార్గం. ఉపవాసం వల్ల పొట్ట ఖాళీ అయినప్పుడు, శరీరంలోని విషపదార్థాలను (toxins) తొలగించడంలో జీర్ణవ్యవస్థ నిమగ్నమవుతుంది. ఉపవాసాల కారణంగా శరీరంలో డీటాక్సిఫికేషన్ (detoxification) ప్రక్రియ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడుతుందని డాక్టర్లు కూడా చెబుతున్నారు. ✤


రమజాన్ శుభాకాంక్షలు!

**నా మాట**

దేవునికి ఆమోదయోగ్యమైన ఒకే ఒక్క మతం ఇస్లాం. దాదాపు పాతిక సంవత్సరాల అధ్యయనం తర్వాత ఇస్లాం గురించి నా అవగాహనను ఈ పుస్తకంలో రాశాను. ఈ పుస్తకంలో వివేకభరితమైన వాక్యాలన్నీ విశ్వ ప్రభువు అల్లాహ్ అనుగ్రహాలుగాను, నా గురువు, ప్రముఖ విద్వాంసులు ఇమామ్ అమీన్ అహ్సన్ ఇస్లాహీ శిష్యరికం ద్వారా నేను నేర్చుకున్నవిగాను భావించాలి. ఈ పుస్తకంలో అసంబద్ధంగా అనిపించేది ఏమున్నా అది నా అవగాహనా రాహిత్యంగా పరిగణించాలని నివేదన.

**- జావిద్ అహ్మద్ గామిది**



ఇస్లాం ధర్మాన్ని ఖురాన్ మరియు సున్నత్ ఆధారంగా స్పష్టంగా వివరించే **మీజాన్** పుస్తకం త్వరలో తెలుగులో లభించనుంది. అనేక దశాబ్దాల పరిశోధన ఫలితంగా మౌలిక సత్యాన్ని, వివిధ భావజాలాల ప్రభావం లేకుండా అందించే ఈ రచన మీ కోసం.




**For advance booking WhatsApp 76600 80909**

Ramazan Mubarak

**Narrated Abu Huraira : The Prophet (p.b.u.h) said, "The Best charity is that which is practiced by a wealthy person. And start giving first to your dependents."** (Sahih Bukhari : 507)

# F.D. KHAN & SONS

Abid Road, Hyderabad - 500 001. T.S. (India)

Ph: 040-24758170, 24758171









All Kinds of

★ Bed Sheets
★ Curtains
★ Sofa Cloth
★ Towels
★ Mosquito nets

Available here





# సత్కార్యాల శుభ రుతువు రమజాన్



హిబా అర్జుమంద్ ఖాన్

**శుభాల సిరుల** వరాల మాసం రమజాన్. విశ్వమానవ సముదాయాన్ని తన కరుణతో కప్పేయడానికి ఏతెంచిన శుభ వసంతం. మానవ సహజ దౌర్బల్యాలను సరిదిద్దుకోడానికి, పాప పంకిలమైన జీవితాలను పునీతం చేసుకోడానికి, దురలవాట్లకు దూరంగా మానవీయ సుగుణాలను పెంపొందించుకోడానికి ఇదొక అపూర్వ తరుణం. అందుకే శుభాలు కురిసే ఈ వసంతాన్ని అత్యంత శ్రద్ధా భక్తులతో అందిపుచ్చుకోవాలని, అత్యంత గౌరవభావంతో, హుందాగా స్వాగతం పలకాలని ముహమ్మద్ ప్రవక్త (స) ఉపదేశించారు.

రమజాన్ మాసం ప్రారంభానికి ముందు, షాబాన్ చివరిలో ప్రవక్త మహనీయులు రమజాన్ విశిష్టతను గురించి ఇలా వివరించారు: 'ప్రజలారా! ఒక మహత్తరమైన, శుభప్రదమైన పవిత్ర మాసం తన కారుణ్య ఛాయను మీపై కప్పబోతోంది'.

అందుకని పవిత్ర రమజాన్‌లో ఆరాధనల పట్ల ప్రత్యేక శ్రద్ధను, ప్రేమను పెంపొందించుకొని ఉపవాస (రోజా) వ్రతాన్ని ప్రారంభించాలి. ఫర్జ్ , సున్నత్ , నఫిల్‌లతోపాటు, ప్రత్యేకంగా 'తరావీహ్' నమాజులు ఆచరిస్తూ, ఎక్కువగా సత్కార్యాలు ఆచరించడానికి ప్రయత్నించాలి. ఎందుకంటే, ఈ మాసం దేవుడు మానవాళికి ప్రసాదించిన అసంఖ్యాక అనుగ్రహాల్లో అత్యంత విలువైన కానుక. దీని ఔన్నత్యానికి సంబంధించి పవిత్ర ఖురాన్ అనేక కారణాలు చెప్పింది. సమస్త మానవ జాతికి మార్గదర్శక గ్రంధమైన ఖురాన్ రమజాన్‌లోనే అవతరించింది. మానవుల మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి మహత్తరంగా ఉపకరించే ఉపవాస వ్రతం ఈ మాసంలోనే విధిగా ప్రకటించబడింది. వెయ్యి మాసాలకన్నా విలువైన రాత్రి అని చెప్పబడిన 'లైలతుల్ ఖద్ర్' కూడా ఈ మాసంలోనే ఉంది. అందుకే దీనికి ఇంతటి ప్రాముఖ్యత ఏర్పడింది. కనుక ఈ మాసంలో అల్లాహ్‌తో సంబంధాన్ని పటిష్ట పరచుకోవాలి. మొక్కుబడిగా కాకుండా మనస్ఫూర్తిగా ఆరాధనల పట్ల శ్రద్ధ వహించాలి. నమాజులను లాంఛనప్రాయంగా కాకుండా చిత్తశుద్ధి ప్రధానంగా నెరవేర్చాలి. ఆరాధనల ప్రభావం పూర్తి జీవితంపై పడేలా ఉండాలి. దానధర్మాలు అధికంగా చెయ్యాలి. పేదసాదలు, అనాధలు అభాగ్యులు, వితంతువులు, వికలాంగులు, అగత్యపరులను ఆదరించాలి. శక్తిమేర వారిని ఆదుకోవాలి. సమాజం పట్ల బాధ్యతను గుర్తెరగాలి. ప్రవక్త మహనీయులు(స) రమజాన్‌ను 'సానుభూతుల మాసం' అన్నారు. కనుక సాటి మానవులతోపాటు, సృష్టిలోని సమస్త జీవరాసుల పట్ల ప్రేమ, దయ, జాలి, కరుణ, సానుభూతి కలిగి ఉండాలి.


హజ్రత్ ఇబ్నె అబ్బాస్(ర) ప్రకారం : 'ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సహజంగానే మొదటినుండీ దాన ధర్మాలు అధికంగా చేసేవారు. అయితే రమజాన్ నెలలో మరీ ఎక్కువగా చేసేవారు. రమజాన్ రాత్రుల్లో హజ్రత్ జిబ్రీల్ (అ) ప్రవక్త వద్దకు ఖురాన్ వినిపించడానికి వచ్చినప్పుడు ఆయన గారి దానధర్మాల వేగం వేగంగా వీచేగాలి కన్నా ఎక్కువగా ఉండేది.' అంటే, ఇతర రోజులు, ఇతర నెలలతో పోల్చుకుంటే

రమజాన్‌లో దానధర్మాలు, సత్కార్యాలు అధికంగా చెయ్యాలని మనకు దీనిద్వారా తెలుస్తోంది. రమజాన్ వచ్చిందంటే చాలు, ప్రవక్తవారు ఆరాధనల కొరకు నడుం బిగించేవారు. ఆరాధనలు అధికమయ్యేవి. అభ్యర్థన, వేడుకోలు, దుఆలలో వినయ వినమ్రతలు ఉట్టిపడేవి. హదీసులో ఇలా ఉంది: 'రమజాన్ నెలలో, దేవుడు సింహాసనం మోసే దైవదూతలతో, మీరు మీ సేవలు, ఆరాధనలు అన్నీ ఆపేసి ఉపవాసం పాటిస్తున్నవారి దుఆలకు ఆమీన్ పలకండి' అని ఆదేశిస్తాడు.

ఇంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, శుభాలు కలిగిన రమజాన్ రోజాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలి. ఈ ఉపవాసాలను దేవుడు విశ్వాసులకు విధిగా నిర్ణయించాడు. పవిత్ర ఖురాన్‌లో ఇలా ఉంది: 'విశ్వాసులారా! పూర్వప్రవక్తల అనుయాయులపై ఏ విధంగా ఉపవాసాలు విధిగా నిర్ణయించబడ్డాయో, అదే విధంగా మీపైన కూడా విధిగా నిర్ణయించడం జరిగింది. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది.' (అల్ బఖర : 183) అయితే మానవుల బలహీనతలను, వారి కష్ట సుఖాలను బాగా తెలిసినటువంటి దేవుడు, రమజాన్ రోజాలను విధిగా నిర్ణయించినప్పటికీ, కొందరికి కొన్ని మినహాయింపులు కూడా ప్రసాదించాడు. చిన్న పిల్లలు, బాటసారులు, వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, మతి స్థిమితం లేనివాళ్ళు, రుతుచక్రంలో ఉన్న స్త్రీలు- ఇలాంటి వారికి రోజా నుండి మినహాయింపు ఉంది. మానవుల పట్ల దేవుని ప్రేమకు ఇది కూడా ఒక నిదర్శనమే.

### 'రోజా' ఎలా ఉండాలి?

ఇస్లామీ ధర్మశాస్త్రం ప్రకారం, రోజా పాటించాలనుకునేవారు ఉషోదయానికి ముందే, అంటే తెల్లవారుజామున అన్నపానీయాలు సేవించాలి. ఆకలిగా లేకపోయినా కొద్దిగానైనా తినడం మంచిది. కనీసం మంచి నీళ్ళయినా తాగాలి. దీన్నే 'సహ్‌రి' అంటారు. తరువాత సూర్యాస్తమయం వరకు పచ్చి మంచి నీళ్ళు కూడా ముట్టకూడదు. సూర్యాస్తమయం కాగానే రోజా విరమించాలి. దీన్ని 'ఇఫ్తార్' అంటారు. అబద్ధాలు, చాడీలు చెప్పడం, అపనిందలు మోపటం, అసభ్య పదజాల ప్రయోగం అన్ని వేళలా అధర్మమే, నిషిద్ధమే. అయితే ఉపవాసకాలంలో మరీ అప్రమత్తంగా ఉండాలి. ఒకవైపు ఉపవాసం పాటిస్తూ మరోవైపు నోటిని గాలికి వదిలేయడం విశ్వాసులకు శోభించే లక్షణం కాదు. ఎవరైతే రోజా వ్రతం పాటిస్తూ అబద్ధాలు పలకడం, అబద్ధాలపై నడవడం మానుకోరో, అలాంటివారు దైవం కోసం, పుణ్యం కోసం కాక, అనవసరంగా కడుపు మాడ్చుకుంటూ పస్తులున్నట్లే. ఇలాంటి ఉపవాసాలు పాటించేవారిపట్ల దైవానికి ఏ మాత్రం ఆసక్తి ఉండదు. నిజానికి ఉపవాసం అబద్ధం,

# రమజాన్ శుభాకాంక్షలు!

**అబద్ధం పలకడం ఏ పరిస్థితిలోనూ ధర్మం కాదు. గంభీరంగా గానీ, పరిహాసంగా గానీ అబద్ధం చెప్ప కూడదు. మీ పిల్లలకు ఏదయినా ఇస్తామని చెప్పి తరువాత ఇవ్వకపోతే అది కూడా ధర్మం కాదు.**

(అల్ అదబుల్ ముఫ్రద్)

## ఓ సోదరుడు

అసభ్యం, అశ్లీలతల నుండి, సమస్త దుర్వ్యసనాల నుండి కాపాడే రక్షణ కవచం. కనుక ఎవరైనా అజ్ఞానంతోనో, అహంకారంతోనో తిట్టినా, కయ్యానికి కాలు దువ్వినా తాము మాత్రం వ్రతం పాటి స్తున్నామని, తమకిలాంటి చేష్టలు శోభించవని తెలుసు కోవాలి. ఇతరులు రెచ్చగొట్టినా సహనం వహించాలి. అన్ని సమయాల్లో, అన్ని రోజుల్లో దానగుణం, దయాగుణం, సహన గుణం కలిగి ఉండాలి. అయితే ఉపవాసం పాటిస్తున్న కాలంలో ఈ సుగు ణాలు మరింత వేగం పుంజుకోవాలి. మానవుల మార్గదర్శక గ్రంథమైన పవిత్ర ఖురాన్‌ను వీలైనంత ఎక్కువగా పారాయణం చేయడానికి, అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. సాధ్యమైనంత అధికంగా 'అల్లాహ్' పవిత్ర నామాన్ని స్మరిస్తూ ఉండాలి. ప్రవక్త వారిపై సలాములు పంపుతూ ఉండాలి. అనవసర కాలక్షేప కబుర్లకు దూరంగా ఉంటూ, సత్కార్యాల్లో లీనమైపోవాలి. 'కలిమా' వచనంతోపాటు, దురూదె షరీఫ్ పఠిస్తూ ఉండాలి. ప్రవక్తవారి హితోపదేశాల వెలుగులో ఆరాధనలు జరుపుకోవాలి. అల్లాహ్ అందరికీ రమజాన్ శుభాలను సమృద్ధిగా ప్రసాదించా లని కోరుకుందాం. ✤

## రమజాన్ శుభాకాంక్షలు



యం.డి. ఉస్మాన్ మేస్త్రి
అధ్యక్షులు :అంజుమన్ కమిటీ, పిడుగురాళ్ళ
సెల్ : 9440820544
IIC టోల్‌ఫ్రీ నెం.: 1800 200 0787

★ "పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించిన నెల రంజాన్ మాసం. మానవులందరికీ ఈ పవిత్ర ఖుర్‌ఆన్ మార్గదర్శకం" **(సూరె బఖర 2: 185)**

★ "ఎవరు ఖుర్‌ఆన్‌ను అనుసరిస్తారో వారు మార్గం తప్పరు, దౌర్భాగ్యానికి గురికారు. ఖుర్‌ఆన్‌కు దూరమైన వారి జీవితం దుర్భరం (ఇరుకు) అవుతుంది. ప్రళయంనాడు మేము అతనిని అంధునిగా లేపుతాము" **(సూరె తాహా 20: 123)**

★ "మీరు ఖుర్‌ఆన్ గురించి ఆలోచన చెయ్యరా ? లేక మీ హృదయాలపై తాళాలు పడి వున్నాయా ? **(సూరె ముహ్మద్ 47:24)**

★ "దివ్యఖుర్‌ఆన్ సర్వ మానవులకు ఒక సందేశం. వారిని హెచ్చరించాలని, యదార్థముగా దేవుడు కేవలం ఒక్కడేనని వారు తెలుసుకోవాలని బుద్ధి వున్నవారు గ్రహించాలని ఇది పంపబడినది" **(సూరా ఇబ్రహీం 14: 52)**

★ జకాత్ (తప్పనిసరిగా ఇవ్వవలసిన దానం) "ఎవరైతే నమాజ్ మాత్రమే చేస్తూ జకాత్ చెల్లించరో వారి నమాజ్ నెరవేరదు"

★ "ఎవరైతే జకాత్ ఇవ్వడానికి నిరాకరించారో వారు కాఫిర్లుగా భావించి వారితో యుద్ధం చేస్తాను" (ఖలీఫా అబూబకర్(రజి)

★ "ఎవరి వద్దనైతే డబ్బు, బంగారం, వెండి విలువ 33 వేలు ఒక సం॥పాటు నిలువ ఉంటే దానికి జకాత్ 100కి రూ.2-50పై. చొప్పున చెల్లించాలి" (ప్రవక్త(స)

★ "ధనవంతుడు దేవుడు తనకు ప్రసాదించిన ధనము నుండి జకాత్ ఇవ్వకపోతే ప్రళయదినాన ఆ ధనమే బోడిగుండు సర్పం రూపంలో అతనిని చుట్టుకుంటుంది. దాని కళ్ళలో భయంకరమైన 2 మచ్చలు ఉంటాయి. ఆ పాము నువ్వు ప్రోగుచేసిన నిధిని నేనే, నువ్వు కూడబెట్టిన ధనాన్ని నేనే అంటూ తన దవడలతో గట్టిగా పట్టుకుంటుంది." **(బుఖారి, ముస్లిం)**


★ "ఎవరికైనా జకాత్ గాని, దానం గాని ఇచ్చిన తర్వాత అతన్ని బాధించడం, ఎత్తిపొడవడం చేస్తే దాని వల్ల మీ దానాలు వ్యర్థమవుతాయి" (సూరె బఖర 2: 264)

## తెలుగు పాఠకులకు రమజాన్ నెల శుభాకాంక్షలు!


## ఇస్లామీయ తెలుగు సాహిత్యానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన గ్రంథాలు, పుస్తకాల వివరాలు




Rs.1200 | Rs.300 | Rs.499 | Rs.425 | Rs.300 | Rs.750



Rs.250 & 250 Part-1& 2 | Part-1 to 5 Total Rs.1950 | Rs.175 & 250 Part-1& 2 | Rs.600 & 400 Part-1& 2 | Rs.359 & 359 Part-1& 2 | Rs.200



Rs.50 | Rs.350 | Rs.250 | Rs.60 | Rs.35 | Rs.350



Rs.25 | Rs.80 | Rs.50 | Rs.20 | Rs.35 | Rs.15

ఈ పుస్తకాలతో పాటు మీకు కావలసిన ఖుర్‌ఆన్, తౌహీద్, మరియు
సామాజిక అంశాలకు సంబంధించిన పుస్తకాలు కూడా అతి తక్కువ ధరకు సప్లయి చేయబడును.

**అధిక మొత్తంలో (రూ.1000 కన్నా ఎక్కువ) కొనుగోలు చేసే వారికి ప్రత్యేకమైన డిస్కౌంట్ మరియు ఉచిత డెలివరి చేయబడును.**

**వివరాలకు సంప్రదించండి : 9441055065**

ముహమ్మద్ అలీ జిన్నా, మార్కాపురం..



# మహోన్నత మాసం ఉన్నత వ్యక్తిత్వ వికాసం

**వ్యక్తిత్వం** అనేది ఇతర వ్యక్తుల నుండి మిమ్మల్ని వేరు చేసే ఆలోచనలు, భావాలు, ప్రవర్తనల ప్రత్యేకమైన, శాశ్వతమైన నమూనా.

సమాజంలో మన స్థానమేమిటో నిర్ణయించేది మన వ్యక్తిత్వమే! ఉన్నత వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటే ఉన్నత స్థానంలో, అధమ, నీచపు వ్యక్తిత్వం కలిగి ఉంటే సమాజంలో ఎలాంటి విలువలేని స్థానంలో ఉంటాడు మనిషి. వ్యక్తిత్వం (Personality) అంటే చాలా మంది వ్యక్తి రంగు, రూపురేఖలు, ఎత్తు, బరువు అని భావిస్తుంటారు. ఇది పూర్తిగా తప్పుడు భావన!

పుట్టుక నుండి మరణం వరకు మనిషి వ్యక్తిత్వ వికాసం ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. పుట్టి పెరిగిన ప్రదేశం, కుటుంబం, సమాజం మనిషి వ్యక్తిత్వ వికాసంపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తిత్వ వికాసాన్ని ప్రధానంగా రెండు విధాలుగా విభజించవచ్చు. వ్యక్తిత్వానికి ప్రధాన కేంద్ర బిందువు మనస్సు మరియు మెదడు. వికాసం లేదా వృద్ధి జరగాలంటే మనస్సులో అప్పటి వరకు పేరుకుపోయిన చెడు భావాలను దూరం చేయాలి. అంటే మనస్సును మెదడును శుద్ధి చేయాలి. ఆ తరువాతనే వృద్ధి మొదలవుతుంది. ధార్మిక కోణంలో సృష్టికర్త కోరే వ్యక్తిత్వమే అసలు వ్యక్తిత్వం. దాన్ని ఖురాన్, రమజాన్ మనకు అందించడంలో ప్రధాన భూమిక వహిస్తాయి.

## రమజాన్‌లో శుద్ధి ఖురాన్‌తో వృద్ధి

మనిషిలో అనవసరంగా గూడు కట్టుకున్న భ్రమలు, భావోద్వేగాలు, కోపాలు - ఇవన్నీ ఎదుటి వారిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. మాట్లాడే విధానం, ప్రవర్తించే తీరు- ఇవన్నీ మానవ సంబంధాల తీరు తెన్నులను నిర్ణయిస్తాయి.

రమజాన్ ఉపవాసాలు, రమజాన్ ప్రత్యేక ప్రార్థనలు మనిషి మనసును మస్జిద్ యందే లగ్నం చేస్తాయి. ఆరాధన వాతావరణంలో ఉన్న మనిషి తన్ను తాను నియంత్రించుకుంటూ ఉంటాడు. ఒకవైపు ఆకలిని నియంత్రించుకుంటూ తన ప్రభువు ప్రసన్నతను చూరగొనే ప్రయత్నం చేస్తాడు. మరో వైపు తన రోజు వారి వ్యవహారాలలో ఎదురయ్యే ఆగ్రహాన్ని దిగమ్రింగుతూ తన ఉపవాసాన్ని కాపాడుకుంటాడు. తీవ్ర ఆకలి బాధలో ఉంటూ తాను ఒక నిరుపేదలా జీవిస్తూ నేను అందరి కన్నా గొప్ప అనే అహం కారం నుండి దూరంగా ఉంటాడు.

రమజాన్ అనవసర ఆగ్రహాన్నే కాదు ధర్మబద్ధ ఆగ్రహాన్ని కూడా అపుకోమంటుంది.

అబూహురైరా (రజి) ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త(స) ఇలా తెలిపారు: ఉపవాసం డాలు వంటిది. (కనుక) ఉపవాసం పాటిస్తున్న మనిషి అశ్లీలమైన పలుకులు పలకడంగాని, మూర్ఖుడిలా అజ్ఞానిలా ప్రవర్తించడంగాని చేయకూడదు. ఎవరైనా అతనితో జగడానికి దిగితే లేదా దూషిస్తే అతనా వ్యక్తితో తాను ఉపవాసం

ఉన్నానని రెండుసార్లు చెప్పాలి. "ఎవరైనా జగడానికి వచ్చినాసరే నేను ఉపవాసంతో ఉన్నాను" అని ఆ జగడాన్ని అక్కడే ఆపే యాలి.

సహజంగానే వచ్చే కోపాన్ని ఆపుకోగలిగే అలవాటు చేసే రమజాన్, మిగిలిన రోజుల్లో అనవసర కోపాలు ఉద్రేకాలు కూడా దరి చేరనీయకుండా చేస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇవే మనిషిని చెడ్డవానిగా చేసే దుర్లక్షణాలు.. వీటిని మనసు నుండి శుద్ధి చేసినప్పుడే దైవం మెచ్చే సద్గుణాలు వృద్ధి చెందుతాయి. అదే విషయాన్ని ఖురాన్ ఇలా సెలవిస్తుంది :

"తన ఆత్మను పరిశుద్ధ పరుచుకున్న వ్యక్తి సఫలుడయ్యాడు".
(దివ్య ఖురాన్- 91: 9)

## ఖురాన్‌తో వృద్ధి


వ్యక్తిత్వ వికాసం ప్రధానంగా మూడు రకాలుగా జరగవలసి ఉంది. శారీరక, మానసిక, మేధోపర వికాసం. ఈ మూడింటి సమైక్య వృద్ధినే నిజమైన వ్యక్తిత్వ వికాసం అంటారు. ఇస్లాం కేవలం ధార్మిక బోధనలు చేసి మనిషిని ఒక సన్యాసిలా కూర్చోమని చెప్పదు, మానసికంగా ఎంత దృఢంగా, ఆరోగ్యంగా ఉండమని చెబుతుందో, శారీరకంగా కూడా అంతే ఆరోగ్య వంతంగా ఉండాలని అంటుంది. శరీరం ఆరోగ్యంగా లేకపోతే మనిషి మానసికంగా బలహీనుడవుతాడు..

బలహీనమైన విశ్వాసి కన్నా బలమైన విశ్వాసియే అల్లాహ్‌కు ప్రియమైన వాడు అని ఇస్లాం అంటుంది. రమజాన్ ఉపవాసాలు మనిషి శరీరంలోని అన్ని వ్యవస్థలను పరిశుభ్ర పరిచి ఆరోగ్య వృద్ధిని కలిగిస్తాయి. నేటి ఆధునిక కాలంలో గొప్ప గొప్ప వైద్యులు ఆరోగ్యం కోసం అప్పుడప్పుడు ఉపవాసాలు పాటించాలని సూచిస్తున్నారు.

## మేధోపర వికాసం

మనిషిని ఇస్లాం అధ్యయనం ద్వారా జ్ఞానం సంపాదించ మంటుంది.

ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స)పై అవతరించిన మొట్టమొదటి ఆయత్ "పఠించు. సృష్టించిన నీ ప్రభువు పేరుతో". అంతటి మహోన్నత వ్యక్తిత్వం గల ప్రవక్త ముహమ్మద్(స) వారికి అల్లాహ్ ఇచ్చిన మొట్టమొదటి ఆదేశం పఠించమని. రమజాన్ పవిత్ర మాసంలో విశ్వాసి ఖురాన్ అధ్యయనం చేస్తూ ప్రభువు సామీ ప్యాన్ని పొందుతాడు. పఠించడంలోనే మనిషి వృద్ధి సాధించ గలుగుతాడు. జ్ఞాన సంపన్నత వ్యక్తిత్వం కలవారు అంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టం.



రమజాన్ మనిషికి ఖురాన్ పఠనం అలవాటు చేస్తుంది. ఈ ప్రక్రియలో ఖురాన్ బోధనలను చురుకుగా అధ్యయనం చేయడం ద్వారా దైనందిన జీవితంలో దానిని అన్వయించడం ద్వారా, బలమైన నైతిక స్వభావాన్ని పెంపొందించుకోవడం ద్వారా, నిజాయితీ, కరుణ, న్యాయం మరియు బాధ్యత వంటి గొప్ప లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారా మనిషి సదాచార సంపన్నునిగా రూపుదిద్దుకుంటాడు.

రమజాన్‌లో జిక్ర్, తరావీహ్‌తో తన ఆధ్యాత్మిక సంబంధాన్ని మెరుగుపరచుకోవడానికి చురుకుగా కృషి చేయడం ద్వారా, ఖురాన్ నీతిమంతమైన ప్రవర్తన యొక్క సూత్రాలకు అనుగుణంగా జీవితాన్ని గడపడానికి కృషి చేయడం ద్వారా మనిషి శీల నిర్మాణం జరుగుతుంది.

## భావోద్వేగ వికాసం

కోపాన్ని దిగమింగడమే సహనం, ఉపవాసం పాటించేవారు సహనంగా ఉండాలి అని ఇస్లాం అంటుంది. కోపోద్రేకాలను, నకారాత్మక ఆలోచనలను అదుపులో ఉంచేందుకు-ఉపవాసం ఎంతో ఉపయోగపడుతుంది. ఇతరుల గురించి చెడుగా మాట్లాడే, చాడీలు చెప్పే అవకాశం వచ్చినాసరే మనల్ని మనం నిగ్రహించుకోవాలి.

## ఆత్మ నిగ్రహం

ఆకలిదప్పులు మనల్ని దహించివేస్తున్నాసరే ఉపవాస దీక్ష పూర్తయ్యే వరకు సహనం పాటిస్తాం. మన భావోద్వేగాలను అదుపులో ఉంచుకునే ప్రక్రియలో మనలో సకారాత్మక భావాలు, భావనలు వృద్ధి చెందుతాయి.

## గొప్ప వ్యక్తిత్వం అందించే సామాజిక ప్రతిఫలం

గొప్ప వ్యక్తిత్వం కేవలం వ్యక్తి పరిధి వరకే పరిమితం కాదు. ఎలాగైతే మనిషిలోని చెడు తనతోపాటు తన చుట్టూ ఉన్నవారికి నష్టం చేకూర్చుతుందో అలాగే గొప్ప వ్యక్తిత్వంలోని మంచి తనతో పాటు తన చుట్టూ ఉన్న వారికి కూడా లాభం చేకూర్చుతుంది. తనలో సామాజిక స్పృహ మేల్కొలుపుతూ అనుక్షణం సామాజిక భాధ్యతను గుర్తు చేస్తూ ఆ దిశగా ప్రోత్సహిస్తుంది.

రమజాను మాసం మనిషిలో సామాజిక స్పృహను పెంచే మహా తరుణం. అందరితో కలసి సామూహిక ఆరాధనలు చెయ్యడం, బీదసాదల అవసరాలను తీర్చే ప్రయత్నం చెయ్యడం, ఇరుగు పొరుగు బంధుమిత్రులకు ఆహారం, వస్త్రాలు సమకూర్చడం, జకాత్ ఇవ్వడం- ఇవన్నీ రమజాను నెలలో కనబడే మహత్కార్యాలు.

## ఆదర్శ వ్యక్తిత్వం

విశ్వప్రభువు అల్లాహ్ మానవ సమాజం మొత్తాన్ని మరీ ప్రత్యేకంగా ముస్లిం సమాజాన్ని, ప్రవక్త ముహమ్మద్(స)వారి ఉత్తమ అలవాట్లను, అత్యుత్తమ సుగుణాలను అనుసరించమని ఆదేశించాడు. తమ జీవితాలలో, ప్రవక్త(స) పవిత్ర జీవితం ద్వారా వెలుగును, మార్గదర్శకత్వాన్ని పొందమని ఆజ్ఞాపించాడు. ''వాస్తవంగానే అల్లాహ్ ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉండినది, అల్లాహ్‌పై, అంతిమ దినంపై ఆశలు పెటుకుని అత్యధికంగా అల్లాహ్‌ను స్మరించే ప్రతి వ్యక్తికి.'' (33:21).

ప్రవక్త(స)తో ఎంత దృఢమైన బంధం కలిగి ఉంటామో, అంతటి గొప్ప వ్యక్తిత్వం మన సొంతమవుతుంది. రమజాను నెల, ఉపవాసాలు మనల్ని అల్లాహ్‌కు, ఆయన ప్రవక్త(స)కు చాలా దగ్గర చేసి, మనల్ని ఉత్తములుగా తీర్చిదిద్దుతాయి.

మన వ్యక్తిత్వాన్ని మనం మూడు విధాలుగా ఆత్మ విమర్శన చేసుకోవాలి.

1. మన దృష్టిలో మనం.

2. ఎదుటివారి దృష్టిలో మనం.

3. అల్లాహ్ దృష్టిలో మనం...

ఈ మూడు అంశాలను సునిశితంగా పరిశీలించుకుంటూ ఉండాలి. మన దృష్టిలో మన వ్యక్తిత్వం మంచిగానే అన్పిస్తుందా లేదా ఆలోచించాలి. ఎదుటి వారి దృష్టితో నన్ను నేను చూసుకుంటే నా వ్యక్తిత్వం మంచిదేనా? కాదా? అనేది పరిశీలించుకోవాలి. దైవం దృష్టిలో నా వ్యక్తిత్వం మంచిదేనా? కాదా? అనేది ఆత్మ పరిశీలన చేసుకుంటూ ఉండాలి.అల్లాహ్ దృష్టిలో మన వ్యక్తిత్వం ఉత్తమంగా తీర్చి దిద్దుకోగలిగితే మిగిలిన రెండు కోణాలు వాటికవే సరిదిద్దబడుతాయి.

ఈ విధంగా మనకు మనంగా మచ్చ లేని, స్వచ్ఛమైన, అందమైన వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవచ్చు. దానికి రమజాన్ మాసం గొప్ప ఆయుధంగా ఉపయోగపడుతుంది.

నిరంతరం దివ్య ఖురాన్, ప్రవక్త (స), సహాబా జీవిత చరిత్ర అధ్యయనం చేస్తూ ఇస్లామీయ జ్ఞాన, నైతిక జ్యోతిని తన అంతరంగంలో వెలిగించుకున్న నాడే దాని ప్రకాశవంతమైన కాంతి గొప్ప వ్యక్తిత్వమై బాహ్య రూపేణా విరాజిల్లుతుంది.


రమజాన్ ఒక సాధారణ మాసం అనుకుంటే అది అలాగే కనబడుతుంది.. ఇది ఒక మహోన్నత మాసం అని భావిస్తూ, దీని మహోన్నత విలువను గ్రహించి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోగోరే వారికి, ఇస్లామీయ బోధనలు ఆచరించే వారికి ఇది మహదవకాశం.

# HIMALAYA BOOK WORLD


**BOOKS | STATIONERY | TOYS | BAGS | GIFTS**
**ART MATERIAL | CRAFT MATERIAL**

- Panjagutta : 040 - 23355598
- Secunderabad : 040 - 27802248
- S.R. Nagar : 040 - 23701290
- Banjara Hills : 040 - 29554149
- MJ Road : 040 - 24612145
- Mehdipatnam : 040 - 23514072
- Shanti Nagar : 040 - 23348880
- Asif Nagar : 040 - 23530649

H.O. & Wholesale 040-24732057, 24732097, 24732098
himalaya_bookworld@yahoo.com



# ఉపవాస పరమార్థం ఆత్మ ప్రక్షాళనం



- సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ

**సహజంగా ప్రతి మనిషిలో** కొన్ని కోరికలు ఉంటాయి. తన ఇంట సిరి తోట పూయాలని, తన దారి విరి బాట అవ్వాలని, లోకాలన్నింటినీ ఒకేసారి గెలవాలని ముచ్చట పడుతుంది మనసు. అవును, మనిషి మనసు కోరికలకు పుట్టినిల్లు. ప్రతి మనిషి మనసులో కలిగే తపన, ఆరాటమే కోరిక. అది ఆశగా ఉండొచ్చు. అత్యాశగా రూపాంతరం చెందవచ్చు. ఆశ మనిషి కీర్తి పెంచితే, అత్యాశ అన్నింటినీ నట్టేట ముంచుతుంది. చెలమను తోడినకొద్దీ నీరు ఊరినట్టు కోరికలు తీరిన కొద్దీ కొంగ్రొత్తవి ఊరుతూనే ఉంటాయి, ఊరిస్తూనే ఉంటాయి. అందుకే ఒకవేళ ఆదం పుత్రుని వద్ద బంగారం నిండిన ఒక లోయ ఉన్నా, రెండు ఉంటే బాగుండు అని కోరుకుంటాడు. ఒకవేళ అతని వద్ద రెండు బంగారు లోయలుంటే ఇంకొకటి ఉంటే ఇంకా ఎంత బాగుండు! అని ఆశ పడతాడు. "వాస్తవంగా ఆదమ్ పుత్రుని కడుపును ఒక్క కాటి మట్టి తప్ప మరేదీ నింపజాలదు" అన్నారు మహనీయ ముహమ్మద్ (స). (ముస్లిం)

'ఆస్తి మూరెడు- ఆశ బారెడు' అన్నట్టు కోరికల్ని పెంచుకోవడం అంటే ఆగ్నికి ఆజ్యం పోసినట్టే. పెరగడమే కానీ, తరగడం ఉండదు. తృప్తి ఉండదు, శాంతి ఉండదు. మనుషుల్లో కరుణ ఉండదు. కరుణామయుని పట్ల భయముండదు. కోరికలే గుర్రాలయితే, ఆ కోరికలే అసంఖ్యాకమయితే, అవి మనిషిని పదార్థ పూజారిగా మార్చేస్తాయి, శాంతిని మింగేస్తాయి. జీవితాన్ని కుక్కలు చింపిన విస్తరిని చేస్తాయి.

కోరికలు తప్పుడు కోరికలు కానంత వరకు కోరికలుండటం తప్పు కాదు. పచ్చని సంసారాన్ని, చక్కని సంతానాన్ని కోరుకోని వారు ఎవరుంటారు చెప్పండి. తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలని, ఉన్నత హోదాలను అధిరోహించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇలా మనిషి కోరుకునే వాటిలో జర్-ధనం, జన్-స్త్రీ, జమీన్-భూమితోపాటు కీర్తికండూతి కూడా ఉంది. "స్త్రీలూ, కుమారులూ, పోగు చేయబడిన బంగారు రాసులూ, అచ్చు వేయబడిన మేలు జాతి అశ్వాలూ, పశువులూ, పంట పొలాలు వంటి వ్యామోహాలపై ప్రేమ జనులకు మనోజ్ఞంగా చేయబడింది" అని సెలవియ్యడంతో పాటు- ఇది ప్రాపంచిక సామగ్రి మాత్రమే. అత్యుత్తమ నివాసమయితే అల్లాహ్ వద్దనే ఉంది" అన్న యథార్థాన్ని సయితం ఖుర్ఆన్ తెలియజేస్తుంది. ఇలా అంటుంది: "ఓ ప్రవక్తా! వారికి చెప్పు, వీటికన్నా మేలైనదేదో నేను మీకు తెలుపనా? దైవభీతి కలవారికి వారి ప్రభువు వద్ద స్వర్గ వనాలున్నాయి. వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. వాటిలో వారు ఎల్లకాలం ఉంటారు. పవిత్రమయిన భార్యలు వారి కోసం ఉంటారు. వీటన్నింటితోపాటు అల్లాహ్ ప్రసన్నత వారికి ప్రాప్తిస్తుంది" *(దివ్య ఖుర్ఆన్-3: 14,15)*

మనిషి కష్టానికి భయపడతాడు, నష్టానికి భయపడతాడు. శత్రువులకు భయపడాతడు, మిత్రులకు భయపడతాడు. సంతానానికి భయపడతాడు, సహధర్మచారిణికి భయపడతాడు. కొందరికి బతుకంటే భయం. కొందరికి చావంటే భయం. అసలు

సంతాపం, దుఃఖం, భయం లేని ప్రపంచాన్ని మనం ఊహించ లేము. అది సాధ్యం కాదు కూడా. కానీ ఓ లోకం ఉంది. సత్క ర్మల సామగ్రితో అక్కడికి చేరుకున్న వారికి ఎలాంటి దుఃఖము గానీ, బాధగాని, భయముగానీ కలుగదు. అదే స్వర్గలోకం! మహోన్నతుడయిన అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: "మరి ఎవరయితే ఆచరణలో అత్యుత్తమ రీతిని అవలంబించి తనను తాను అల్లాహ్ సన్నిధిలో సమర్పించుకుంటాడో అతనికి తన ప్రభువు వద్ద ప్రతిఫలం ఉంది. అలాంటి వారికి ఎలాంటి భయము గానీ, దుఃఖముగానీ ఉండదు". *(దివ్య ఖుర్ఆన్-2: 112)*

వరాల వసంతం రమజాను మాసంలో మానవాత్మలు, అంత రాత్మలు సచేతనంగా, సజీవంగా, సస్యశ్యామలంగా కమనీయ కాంతులీనుతూ ఉంటాయి. నిత్య నిర్మల మనో వసంతాన్ని తలపిస్తూ ఉంటాయి. వందేళ్ళ జీవితానుభూతుల్ని చవిచూసిన పండు వృద్ధులయినా, విద్యాసాగర సంచితాన్ని ఔపోసన పట్టిన పండిత మహాశయులయినా, సందిగ్ధంలో సద్వివేకాన్ని, సద్వర్త నుల్ని సంప్రదించి సరైన సమయంలో జీవితాన్ని అతలాకుతలం చేసే అల్లకల్లోలాల అలల మధ్య నుండి బయట పడేయగల నిర్ణయాలు తీసుకునే స్ఫూర్తి, సమయస్ఫూర్తిగా గల సామాన్యు లైనా తమకు ప్రాప్తమయిన ఈ శుభ ఘడియల్లో తనివితీరా ఓలలాడేందుకు పరితపిస్తూ కనబడతారు. తూనీగల్లా ఝుమ్మని బైకులేసుకు తిరిగే కుర్రాళ్లల్లో, రంగు రంగుల దుస్తుల్లో భువన తారకల్లా మెరిసిపోతూ, పారిజాతాల్లాంటి పవిత్ర దరహాసంతో తేనెలొలుకు పలుకులతో తుళ్లుతూ వీధుల నిండా విహరించే చిన్నారి బాలిబాలకల్లో ఒకే స్థాయి భక్తిభావాలు తొణికిసలాడుతూ దర్శనమిస్తాయి. అయిదు పూటల నమాజు సలపడం మానేసి, బజార్లలో బాతాఖానీలో, మాటల మాంత్రికులనిపించుకునే సరదా సాహెబులు, సారాయి రాయుళ్ళు సయితం బుద్ధిగా ప్రార్థనల్లో పాల్గొంటూ తారసపడతారు. తలను నున్నగా దువ్వు కుని సాదాసీదా బట్టలేసుకుని వీపుకి పుస్తకాల బ్యాగు తగిలించు కుని, అటూ ఇటూ దిక్కులు చూడకుండా రోడ్డు మీద ఎక్కడా ఆగి పెత్తనాలు చేయకుండా నేరుగా పాఠశాలకు వెళ్ళే చిన్నారి విద్యార్థులు సయితం రోజా వ్రతం పాటిస్తూ ఔరా అనిపిస్తారు. ఎముకలుడిగిన వయసుతో బక్కచిక్కిన ముసలివారు సయితం ఎంతో నిష్ఠగా ఉపవాసాలు పాటిస్తూ పరవశించిపోవడం ఒక రమజాను మాసంలోనే కనబడుతుంది. ఇలా రకరకాల సుభక్త జనాలతో హరివిల్లులోని రంగులన్నీ ఒకే చోట అలరారుతున్న ట్లుంటుంది వరాల వసంతం రమజాను మాసం. సమాజ హితా నికి, సంఘ సంక్షేమానికి, వ్యక్తి సంపూర్ణతకి కావలసిన, భక్తిభావ నల్ని, ప్రేమాభిమానాన్ని, నమ్మకాన్ని, వ్యక్తా వ్యక్త స్వేచ్ఛని, అనురాగాన్ని, అనుబంధాన్ని, త్యాగాన్ని, పరస్పర సహకారాన్ని, సుహృద్భావాన్ని రమజాను మాసం మనలో జనింపజేస్తుంది. ఏదైనా కానీ, ఏమైనా కానీ మరణం దాకా ప్రార్థించడమే మానవ జీవితానికి అర్థం. దైవప్రేమ తోడుంటే కుత్సిత మతులు ఎన్ని కుయుక్తులు పన్నినా ధర్మోన్నతి కోసం పాటు పడటమే పరమార్థం. ప్రార్థించడం అంటే అనుకున్నంత తేలికయిన విషయం కాదు! మనల్ని మనం దైవానికి పూర్తిగా అర్పించుకోనిదే అది సాధ్యం కాదు. అనునిత్యం మనం మన ఆంతర్యాన్ని దైవ ప్రేమ అనే జ్యోతితో వెలిగించే ఉంచాలి. అపసవ్యమయిన ఆలోచనలకు తావియ్యకూడదు.

ప్రియ పాఠకుల్లారా! రమజాన్ మనందరి పాలిట దైవం ప్రసా దించిన మహదవకాశం. మన కోరికలకు కళ్ళెం వేసి సరయిన దిశలో నడిపించే మహత్తర సమయం. మనలో దైవభక్తిని, నైతిక రీతిని, పరలోక భీతిని, స్వర్గ ప్రీతిని పెంపొందించే పూర్ణ మాసం రమజాన్. ఈ మాసపు కరుణానుగ్రహాలకు అర్హులయినవారే సౌభాగ్యవంతులు. ఈ మాసపు మేలుని జార విడుచుకున్న వారే పరమ దౌర్భాగ్య జీవులు. రమజాను మాసాన్ని వ్యర్థ కార్యకలా పాల్లో వృధా పరచిన వారిని దైవదూతల నాయకులు జిబ్రయీల్ (అ) వారు అభిశపించగా, అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) వారు 'ఆమీన్' అన్నారు. కాబట్టి చినుకు చినుకే వరదవుతుంది. కడవ కడవే కడలవుతుంది. మనం చేసే మంచికయినా, మనం చేసే చెడుకయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అది మనల్ని గట్టునయినా పడేస్తుంది. లేదా నట్టేటనయినా ముంచుతుంది. కాబట్టి అల్లాహ్ మన కర్మల లెక్కలు మన నుండి తీసుకోక ముందే మనం మన లెక్కలను సరి చూసుకోవాలి. సరి చేసు కోవాలి. సరిగ్గా సన్మార్గాన స్థిరంగా సాగిపోవాలి.

పరమ దయాళువు అయిన అల్లాహ్ మనందరికీ ఇస్తున్న ప్రేమైక పిలుపు:

> **"మీ ప్రభువు క్షమాభిక్ష వైపునకు, స్వర్గం వైపునకు పోయే మార్గంలో పరుగెత్తండి. ఆ స్వర్గం భూమ్యాకాశాల అంత విశాలమయింది. అది భయభక్తులు కలవారి కొరకు తయారు చెయ్యబడింది. వారు కలిమిలో, లేమిలో, ఏ స్థితిలో ఉన్నా తమ సంపదను ఖర్చు చేసేవారు, కోపాన్ని దిగమ్రింగేవారు, ఇతరుల తప్పులను క్షమించేవారు- ఇలాంటి సజ్జనులంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టం- వారి స్థితి ఎలా ఉంటుందంటే, ఎప్పు డైనా ఏదైనా అశ్లీల కార్యం వారి వల్ల జరిగిపోతే లేదా ఏదైనా పాపం చేసి, వారు తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్న ట్లయితే, వెంటనే వారికి అల్లాహ్ జ్ఞాపకం వస్తాడు. అప్పుడు వారు ఆయనను తమ తప్పులు క్షమించు అని వేడుకుంటారు- ఎందుకంటే అల్లాహ్ తప్ప పాపాలను క్షమించగలిగేవాడెవడు న్నాడని" *(ఆలె ఇమ్రాన్ : 133-135)***

# దివ్య ఖుర్ఆన్ హక్కులు



ముహమ్మద్ గౌస్ ఖాన్

**"పవిత్ర ఖుర్ఆన్ అవతరించిన నెల రమజాను నెల. మానవులందరికీ ఆ గ్రంథం మార్గదర్శకం. రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరిచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి. కనుక ఇక నుండి రమజాన్ నెలను పొందిన వారు ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి".**
*(అల్ బఖర- 185)*

అల్లాహ్ ద్వారా పంపించబడిన ఆకాశ గ్రంథాలలో దివ్య ఖుర్ఆన్ ఒకటి. ఇది సర్వమానవాళికి మార్గదర్శిని. ముస్లింలపై దీని హక్కులు కొన్ని ఉన్నాయి. వాటిని నెరవేర్చడం ప్రతి ముస్లిం బాధ్యత.

ప్రతి ముస్లింపై ఖురాన్ హక్కులు అయిదు ఉన్నాయి.

(1) ఖుర్ఆన్‌ను విశ్వసించడం.
(2) ఖుర్ఆన్‌ను పఠించడం.
(3) ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోవడం .
(4) ఖుర్ఆన్‌ను అనుసరించడం.
(5) ఖుర్ఆన్ బోధనల్ని ఇతరులకు చేరవేయడం.

**మొదటి హక్కు :** "ఖుర్ఆన్‌ను విశ్వసించడం". ఈ చిట్టచివరి (ఖుర్ఆన్) గ్రంథాన్ని అల్లాహ్ అంతిమ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) పై అవతరింపజేసాడు. ఇందులో సర్వమానవులకు కావలసిన మార్గదర్శకాలు స్పష్టంగా, సంపూర్ణంగా పొందుపరచబడి ఉన్నాయి. ఇందులో ఎటువంటి లోటు గాని, లోపము గాని లేదు. ప్రవక్తల పరంపర కాలం ముగిసినందున, అల్లాహ్‌ను చేరడానికి మంచి మార్గం, అందరికీ మార్గదర్శకం ఈ దివ్య గ్రంథమేనని విశ్వసించాలి.

దివ్య ఖురాన్‌లో ఇలా తెలుపబడింది: "మేము పంపిన మార్గదర్శకత్వాన్ని ఎవరయితే అనుసరిస్తారో, వారు (ప్రపంచములో) సన్మార్గాన్ని తప్పరు. (పరలోకములో) నిష్ఫలతకు గురికారు.
*(తాహా : 123)*

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ కొన్ని విషయాల పట్ల మౌనం వహించాడు. ఈ విషయమై ప్రవక్త (స) ఇలా తెలిపారు:

అబూహురైరా (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (స) ఇంకా ఇలా ఉపదేశించారు: "దివ్య ఖుర్ఆన్‌లో అయిదు అంశాలు ఉన్నాయి. అవి హలాల్, హరామ్, ముహ్కమ్, ముతషాబిహ్ మరియు అమ్సాల్. హలాల్‌ను హలాల్‌గానే భావించండి. హరామ్‌ను హరామ్‌గానే పరిగణించండి. ముహ్కమ్‌ను అమలు పరచండి. ముతషాబిహ్‌ను విశ్వసించండి. ఇంకా అమ్సాల్ ద్వారా గుణపాఠం పొందండి. *(మిష్కాత్)*

ఖుర్ఆన్ మొత్తం ప్రవచనాలను అయిదు రకాలుగా వర్గీకరించడం జరిగింది. హలాల్‌ను హలాల్‌గానే భావించడమంటే, ధర్మ సమ్మతమయిన వాటిని నిషేధించడంకానీ, వాటిని అమలు పరచటానికి జంకడం కానీ జరగరాదని భావం. హరామ్‌ను హరామ్‌గానే పరిగణించడం అంటే, నిషిద్ధమయిన వాటిని అనుమతించడం కానీ, వాటిని ఎలాగైనా అమలు జరపాలని సాకులు వెదకటం కానీ చెయ్యరాదు, అలా చెయ్యడం అపరాధమని అర్థం.

ముహ్కామ్‌ను అమలు పరచడమంటే, విశ్వాసాలు, శాసనాంగం గురించి తెలిపే బోధనలను అర్థం చేసుకొని వాటి ప్రకారం జీవన వ్యవస్థను రూపొందించుకోవడం అని అర్థం.

ముతషాబిహ్‌ని విశ్వసించడమంటే - స్వర్గ నరకాల వంటి అజ్ఞాత విషయాలు ప్రస్తావించబడిన ఖుర్‌ఆన్ వాక్యాలను పెకలించే ప్రయత్నం చెయ్యకుండా, వాటిని యథాతథంగా గ్రహించి, విశ్వసించడమే శ్రేయస్కరమని భావం.

అమ్సాల్ ద్వారా గుణపాఠం పొందడమంటే "గతంలో సమసిపోయిన జాతుల గురించి ఖుర్‌ఆన్‌లో అనేక గాథలు ఉన్నాయి. వాటి వెలుగులో తమ స్థితిని సమీక్షించుకుంటూ తమని తాము సంస్కరించుకోవడం" అని అర్థం.

అల్లాహ్ ఇలా తెలిపాడు: "పవిత్ర ఖురాను అవతరించిన నెల రమజాను నెల. మానవులందరికీ (ఆ గ్రంథం) మార్గదర్శకం. ఋజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి". *(అల్-బఖర: 185)*

అలాగే అల్ హిజ్ర్ సూరా 9వ వాక్యంలో "ఇక ఈ జ్ఞాపిక (ఖుర్‌ఆన్), దానిని మేము అవతరింపజేశాము. స్వయంగా మేమే దానిని రక్షిస్తాము" అని తెలుపబడింది.

ఇది, అల్లాహ్ సర్వ మానవాళి కోసం పంపిన గ్రంథం. ఒక జాతికి లేదా ఒక రంగు ప్రజలకు ప్రత్యేకించబడినది ఎంత మాత్రం కాదు.

పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఆదేశాలన్నింటినీ విశ్వసించడం తప్పనిసరి. ఎవరైనా దాని ఆదేశాలను తిరస్కరించినా లేదా పవిత్ర ఖుర్‌ఆన్‌ను సురక్షితమైన, మార్పులు చేర్పులకు గురికాని గ్రంథమని విశ్వసించకపోయినా అతను విశ్వాసి కాజాలడు. కాబట్టి పవిత్ర ఖుర్‌ఆన్ అల్లాహ్ గ్రంథమని, ఇతరులెవరూ దానిని సృష్టించలేదని విశ్వసించడం చాలా అవసరం.

**రెండవ హక్కు** "ఖుర్‌ఆన్ పారాయణం": పారాయణం అంటే ఏకాగ్రతతో చదవడం లేదా పఠించడం అని అర్థం. ఖుర్‌ఆన్ పఠనానికి ముందు పరిశుభ్రతను, పవిత్రతను పూర్తిగా పాటించాలి. ముస్లింలు వుజూ లేకుండా ఖుర్‌ఆన్‌ను ముట్టరాదు. పరిశుభ్రమైన స్థలంలో కూర్చొని పఠనం చేయాలి. ఏదయినా పనిని ప్రారంభించే ముందు బిస్మిల్లాహ్ చదివి ప్రారంభిస్తాము. కానీ, ఖుర్‌ఆన్ పారాయణం ప్రారంభించే ముందు బిస్మిల్లాహ్ తోపాటు


**అల్ హఖ్ తెలుగు పబ్లికేషన్స్ తరఫున పాఠకులకు రమజాన్ నెల శుభాకాంక్షలు**

| క్ర.సంఖ్య | పుస్తకాలు | వెల రూ. |
|---|---|---|
| 1. | మహాప్రవక్త (స) మహితోక్తులు-I | 175-00 |
| 2. | మహాప్రవక్త (స) మహితోక్తులు-II | 250-00 |
| 3. | హదీసు మకరందం-I | 250-00 |
| 4. | హదీసు మకరందం-II | 250-00 |
| 5. | ఇస్లాం ధర్మశాస్త్రం-I | 60-00 |
| 6. | ఇస్లాం ధర్మశాస్త్రం-II | 40-00 |
| 7. | మహాప్రవక్త(స) జీవిత చరిత్ర | 425-00 |
| 8. | మార్గదర్శక ఖలీఫా- హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) | 12-00 |
| 9. | మార్గదర్శక ఖలీఫా-హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) | 15-00 |
| 10. | మార్గదర్శక ఖలీఫా-హజ్రత్ ఉస్మాన్ గని (రజి) | 20-00 |
| 11. | మార్గదర్శక ఖలీఫా-హజ్రత్ అలీ (రజి) | 20-00 |
| 12. | ఆదర్శ మహిళ హజ్రత్ ఆయిషా (ర.అ) | 70-00 |
| 13. | పవిత్ర ఖుర్‌ఆన్ పరిచయం | 35-00 |
| 14. | ఇస్లాం జీవన శైలి | 22-00 |
| 15. | హృదయాల విజేత ముహమ్మద్ (స) | 60-00 |
| 16. | దేవుడు ఒక్కడే | 25-00 |
| 17. | మస్జిద్ వ్యవస్థ | 20-00 |
| 18. | రమజాన్ శుభాలు | 15-00 |
| 19. | తల్లిదండ్రుల హక్కులు | 15-00 |
| 20. | భార్యాభర్తల హక్కులు | 10-00 |
| 21. | సంతానం హక్కులు | 10-00 |
| 22. | అజాన్ | 4-00 |
| 23. | బాలలు : ఇస్లాం | 20-00 |
| 24. | స్త్రీ : ఇస్లాం వెలుగులో | 30-00 |
| 25. | కారుణ్యం కురిసే వేళ | 5-00 |
| 26. | ప్రవక్త గారి ప్రార్థనలు | 20-00 |
| 27. | సత్యపథంలో అవరోధాలు | 6-00 |
| 28. | రుజుమార్గం | 15-00 |
| 29. | సూరె ఫాతిహ సారాంశం | 6-00 |
| 30. | సుమధుర సందేశం | 12-00 |
| 31. | ప్రవక్తల పిలుపు | 25-00 |
| 32. | మానవ జీవితంపై నమాజ్ ప్రభావం | 15-00 |
| 33. | వడ్డీ | 12-00 |
| 34. | ఇస్లాం మెచ్చిన మహిళలు | 30-00 |
| 35. | హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మలై) | 20-00 |
| 36. | సమాధి....!? | 15-00 |
| 37. | అసూయ | 8-00 |
| 38. | మానసిక రుగ్మతలు | 10-00 |
| 39. | ఆలస్యం అమృతం విషం | 10-00 |
| 40. | పశ్చాత్తాపం | 25-00 |
| 41. | పరదా | 10-00 |
| 42. | ముహమ్మద్(స) క్రీస్తు సహజ వారసులు | 25-00 |
| 43. | ఇస్లాం నైతిక విధానం- I | 15-00 |
| 44. | ఇస్లాం నైతిక విధానం-II | 12-00 |
| 45. | అల్లాహ్ శరణు | 8-00 |
| 46. | సమాధుల సందర్శన | 15-00 |
| 47. | మహాప్రవక్త (స) దాంపత్య జీవితం | 20-00 |
| 48. | తావీజులు - తాయెత్తులు | 15-00 |
| 49. | సంపూర్ణ నమాజ్ | 60-00 |
| 50. | ఏం సమాధులు ఏం ఉత్సవాలు | 25-00 |
| 51. | ముహమ్మద్ (స) ఆదర్శ మహాప్రవక్త | ఉచితం |
| 52. | సూరె ఫాతిహ విపులీకరణ | 100-00 |
| 53. | హజ్ ఉమ్రా ఔర్ జియారత్ | 50-00 |

పుస్తకాల కోసం సంప్రదించండి :

**అల్ హఖ్ తెలుగు పబ్లికేషన్స్**

**AL HUQ TELUGU PUBLICATIONS**

**Edgah Compound, Akbar Bagh, Saidabad,** Hyderabad **- 500 059.**

**Whatsapp**
**9441055065**
**Ph : 24550007, 24551582**
**Website:**
**www.alhaqsociety.org**

**ఈ పుస్తకాలను అధిక మొత్తంలో కొనుగోలు చేయువారికి ప్రత్యేకమైన రాయితి ఇవ్వబడును.**

“అఊజు బిల్లాహి మినష్షైతానిర్రజీమ్” చదవమని ఆదేశించడమైనది.

ఖుర్‌ఆన్ గ్రంథములో ఇలా తెలుపబడింది:

> **“మీరు ఖురాను పఠనం ప్రారంభించినప్పుడు శాపగ్రస్తుడైన షైతాను బారి నుండి అల్లాహ్ శరణు కోరుకోండి. విశ్వసించి తమ ప్రభువును నమ్ముకున్న వారిపై వాడి (షైతాను) అధికారం సాగదు. *(అన్ నహ్ల్: 98,99)***

ఖుర్‌ఆన్ పారాయణం గురించి ప్రవక్త(స)కు ఇలా ఉపదేశించడం జరిగింది: నీ ప్రభువు గ్రంథంలో నుంచి నీకు వహీ చేయబడుతున్న దానిని అనుసరించు. (అల్ కహఫ్: 27)

మరోచోట ఇలా సెలవీయబడింది: (ప్రవక్తా!) వహీ ద్వారా నీ వద్దకు పంపబడిన గ్రంథాన్ని పారాయణం చెయ్యి, నమాజును స్థాపించు..

దైవప్రవక్తకు పారాయణం చేయాలని ఇచ్చిన ఆదేశం, ఆయన అనుచర సమాజమయిన ముస్లిములకూ వర్తిస్తుంది. పారాయణం చేస్తే మనస్సు, శరీరాలపైన దాని ప్రభావం కానరావాలి. హృదయం కంపించాలి. శరీరంపైన భయభక్తుల స్థితి ఆవహించాలి. ఇది దైవగ్రంథం ద్వారా మనిషి దాని శుభసౌభాగ్యాలను పరిగ్రహిస్తున్నాడనడానికి ఆనవాలు. అతనికి సన్మార్గ బోధన ప్రాప్తమయిందనడానికి ఇది ఒక చిహ్నం..

ఖుర్‌ఆన్ పారాయణం విషయంలో విశ్వాసుల స్థితిని దివ్య ఖుర్‌ఆన్ ఇలా తెలుపుతుంది:

> **“నిజమైన విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావన విన్నంతనే భయంతో కంపిస్తాయి. వారి సమక్షంలో అల్లాహ్ వాక్యాలు పారాయణం చెయ్యబడినప్పుడు వారి విశ్వాసం పెరుగుతుంది. వారు తమ ప్రభువు పట్ల నమ్మకం కలిగివుంటారు.”**
>
> ***(అల్ అన్ఫాల్: 2)***

హజ్రత్ ఉమర్ (ర) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త(స) ఇలా తెలిపారు: “హృదయానికి కూడా త్రుప్పు పడుతుంది. ఇనుముకు నీరు చేరినప్పుడు త్రుప్పు పట్టినట్లు.” అక్కడున్న వారు అడిగారు: ‘దైవప్రవక్తా (స)! హృదయాల త్రుప్పును వదిలించేది ఏదో సెలవియ్యండి’ అని. దానికి ఆయన (స) “హృదయానికి పట్టిన త్రుప్పు దూరమవటానికి మనిషి మృత్యువును సదా గుర్తు చేసుకుంటూ ఉండాలి. దివ్య ఖుర్‌ఆన్‌ను పఠిస్తూ ఉండాలి” అని ఉపదేశించారు. *(మిష్కాత్)*

మహాప్రవక్త (స) ఇలా హెచ్చరించారు: “ఖుర్‌ఆన్‌ని విశ్వసించే వారలారా! పవిత్ర ఖుర్‌ఆన్‌ను తలదిండుగా మార్చివేయకండి. రేయింబవళ్ళు దాన్ని పారాయణం చేయవలసిన ఉత్తమ రీతిలో పారాయణం చేయండి.” *(మిష్కాత్)*



ఖుర్ఆన్‌ను నేర్చుకోవడం, నేర్పించడం ఎంతో గొప్ప కార్యమని హదీసు గ్రంథాల ద్వారా తెలుస్తుంది.

**మూడవ హక్కు "ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోవడం":** ఖుర్ఆన్‌ను బాగా అర్థం చేసుకుంటే, మార్గదర్శకత్వం పొందడం సులభమవుతుంది. అల్లాహ్ ఇలా తెలిపాడు: ఇది అల్లాహ్ గ్రంథము. ఇందులో ఏమాత్రం సందేహం లేదు. అల్లాహ్ భీతి కలవారికి ఈ గ్రంథం మార్గదర్శకం. *(అల్-బఖరా: 2)*

అల్లాహ్, సర్వమానవాళి మార్గదర్శకత్వం కోసం ఖుర్ఆన్ ను పంపిస్తే, దానిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించకపోవడం ఖుర్ఆన్ హక్కును ఉల్లంఘించడమే అవుతుంది.

ఖుర్ఆన్ వాక్యాలను కేవలం ఉచ్చరించడం నిరక్షరాస్యులకయితే ధర్మ సమ్మతం కావచ్చు. కాని చదువుకున్నవారు మాత్రం ఖుర్ఆన్ పారాయణంతో పాటు దాన్ని అర్థం చేసుకోవడానికి కూడా ప్రయత్నించాలి. చదువుకున్నవారికి అరబీ భాషలో కొద్దిపాటి ప్రావీణ్యం సంపాదించడం పెద్ద కష్టమయిన పనేమీ కాదు. దాని వల్ల ఖుర్ఆన్‌ని కొంత మేరకయినా తేలిగ్గా అర్థం చేసుకోవచ్చు. ఒకవేళ అదీ సాధ్యపడకపోతే, మనకు తెలిసిన భాషలో ఖుర్ఆన్ అనువాదాన్ని, వ్యాఖ్యానాన్ని చదివి అర్థం చేసుకోవచ్చు.

ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోవడానికి అంత శ్రమ కూడా అవసరం లేదు. అల్ హందులిల్లాహ్, నేడు దాదాపు అన్ని భాషల్లోనూ ఖుర్ఆన్ అనువాదాలు, వ్యాఖ్యానాలు అందరికీ అందుబాటులో ఉన్నాయి. కాబట్టి ప్రతి ముస్లిం, వాటి వెలుగులో ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా తెలియజేశాడు: ''మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధకై సులభమైన మార్గంగా చేశాము. ఇక హితబోధను స్వీకరించేవాడెవడైనా ఉన్నాడా?'' (అల్ ఖమర్: 32)

**నాల్గవ హక్కు "ఖుర్ఆన్ ను అనుసరించడం"** : అంటే అల్లాహ్ ఖుర్ఆన్ ద్వారా తెలియజేసిన ఆదేశాలను నిత్య జీవితంలో అమలు పరచడమని అర్థం. ప్రతి వ్యక్తి ఈ హక్కును నెరవేర్చడానికి శాయశక్తులా ప్రయత్నం చెయ్యాలి. ఎందుకంటే- ఖుర్ఆన్‌ను విశ్వసించి, పఠించి, అర్థం చేసుకున్న తర్వాత ఖుర్ఆన్ సూచనలను అమలు చేయడమే ముఖ్యమైన ఘట్టం. ఇటు వ్యక్తిగతంగా, అటు సామూహికంగా ఆచరణాత్మక జీవితంలో అమలు పరచాలి. పవిత్ర ఖుర్ఆన్ సర్వమానవాళి సంపూర్ణ మార్గదర్శిని. ఇది జీవితములోని ప్రతి రంగంలోనూ మార్గ నిర్దేశనం చేస్తుంది. ఆచరించని జ్ఞానం, జ్ఞానమే కాదు. ఆచరణ విషయమై ప్రవక్త(స) గారి జీవితం మనందరికీ మార్గదర్శకం. పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా తెలుపబడింది : ప్రవక్తా! నీపై నీ ప్రభువు తరపు నుండి అవతరించిన 'వహీ'ని అనుసరిస్తూ ఉండు. (అల్ అన్ ఆమ్: 106)

ఖుర్ఆన్‌ను విశ్వసించడం, చదవడం, అర్థం చేసుకోవడం అన్నీ ఆచరణ కోసమే అన్నది మరువరాదు. ఎందుకంటే, పవిత్ర


**STANDARD ELECTRICALS**

**Wholesale Distributors & Stockist**

S.No.5-1-546/1,2&3, Troop Bazar,
Beside Narsing Lodge,
Hyderabad- 500 095. (T.S.)

Tel. :040-24613159, 24744626
6281508816, M:7730857090
Dist. Customer Care: 24607967
Lighting:6300221719

We have no Branch

Sunday Holiday

Email: standard_07@yahoo.com

**Distributors & Stockist for**

ACCESSORIES: Maru, Fighter, Anchor, Standard, Legrand, Havells, Gold Medal
LED LIGHTING : MAGDOLIN LED, SUPERLAC LED, JMK LED, VELOX LED, Philips LED, Havels LED, Syska LED, Cromption LED, Wipro LED
GATE LIGHTS: United, Abdullah Lighting & Chandellers Hanging
Fans & Appliances : Shaan, Orient, Maxima, Bajaj, Usha Crompton, Almonard, Philips, V Gaurd & Wondercool
WIRE & CABLES: Magdolin, Bullet, P. Flex, Power Plast, Super Lac, V Guard, Havells, Standard, Finolex, Finecab & Polycab
MCBS : MDS, Sputink, Maru, Velox, Tag Haiger, Havells & Maco
PVC Pipes & CNC : Dart, Sigma Sudhakar, Myco, Jet & Modi

AND ALL REPUTED BRANDS ELECTRICAL GOODS

ఖుర్‌ఆన్ కేవలం వ్యాధి నివారణ కోసం, పుణ్యము కోసం లేదా ఆపదలను దూరం చేయడం కోసం మాత్రమే చదివే గ్రంథం ఎంత మాత్రం కాదు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను అనుసరించి, అది చూపిన మార్గంలో నడిచినప్పుడు దాని ఉద్దేశ్యం నెరవేరుతుంది.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: "ఒక వ్యక్తి చేసే సంకల్పం, మనో ప్రవృత్తులు నేను తెచ్చిన దానికి (దివ్య ఖుర్‌ఆన్‌కు) లోబడి రూపొందనంత వరకు మీలో ఏ ఒక్కడూ నిజమయిన మోమిన్ (విశ్వాసి) కాజాలడు" (మిష్కాత్). అంటే, ఒక వ్యక్తి ఖుర్‌ఆన్ పై ఆచరించడానికి ప్రయత్నిస్తే, అతను సరైన మార్గంలో ఉంటాడు. అతని మార్గదర్శకత్వంలో ఎదుగుదల ఉంటుంది. లేనిచో దారి తప్పడం ఖాయం.

ప్రవక్త (స) సహచరులు ఖుర్‌ఆన్‌లోని చిన్న చిన్న అధ్యాయాలను సైతం అర్థం చేసుకోవడంలో సంవత్సరాల తరబడి కాలాన్ని వెచ్చించేవారు."ఓ అల్లాహ్! మేము చదివిన, తెలుసుకున్న ఖుర్‌ఆన్ విషయాలను ఆచరణలో పెట్టే సద్బుద్ధిని ప్రసాదించు" అని ఎల్లవేళలా ప్రార్థించేవారు.

**అయిదవ హక్కు "ఖుర్‌ఆన్ బోధనలను ఇతరులకు తెలియ జేయడం"** : సందేశ పరిచయ కార్యం ప్రాముఖ్యతను తెలుపుతూ అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ప్రవక్తా! నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరించిన దానిని ప్రజలకు అందజెయ్యి. ఒకవేళ నీవు ఆ విధంగా చెయ్యకపోతే, ఆయన ప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వ హించనట్లే. ప్రజల బారినుండి అల్లాహ్ నిన్ను రక్షిస్తాడు."

*(అల్ మాయిదా :67)*

ఈ ఆయత్ అవతరించిన నాటి నుండి ప్రవక్త(స) రాత్రింబవళ్లు ఖుర్‌ఆన్ ప్రచారం జరిపేవారు. ఆ మార్గంలో ఎన్నో కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది. ఉహుద్, బద్ర్ వంటి యుద్ధాలు జరిగాయి. అయినా, సందేశ ప్రచారాన్ని ఆపలేదు.

ప్రవక్తల పరంపర ముగియడం వలన సందేశ ప్రచార బాధ్యత ప్రతి విశ్వాసిపై ఉంది. ప్రవక్త (స) బోధనల ప్రకారం ఖుర్‌ఆన్‌ను చదవడం చదివించడం చాలా గొప్ప కార్యం. ఇబ్ను అబ్బాస్ (రజి) ఉల్లేఖనం ప్రకారం, ఆయన (స) ఇలా అన్నారు: "రాత్రివేళ జాగరణ చేసి ఆరాధనల్లో నిమగ్నమవడం కన్నా రాత్రిలో కొంత భాగం జ్ఞానసముపార్జన చెయ్యడం, బోధించడం ఎంతో ఉత్తమం".

*(మిష్కాత్)*

ప్రవక్త (స) ఇలా బోధించారు : మీలో, ఖుర్‌ఆన్ నేర్చుకునేవారు, బోధించేవారు ఎంతో ఉత్తములు. అంటే-ఖుర్‌ఆన్‌ను విశ్వసించడం, చదవడం, అర్థం చేసుకోవడం మరియు ఆచరించడంతో పాటు, దానిని ఇతరులకు తెలియజేయడం, ప్రతి విశ్వాసిపై అతని శక్తి సామర్థ్యాల మేరకు తప్పనిసరి అవుతుంది.

ప్రవక్త (స), దైవదౌత్యపు 23 సంవత్సరాల కాలంలో దివ్య ఖుర్‌ఆన్ సందేశ ప్రచార హక్కును నెరవేర్చారు. అల్లాహ్ తనకు అప్పజెప్పిన బాధ్యతను నెరవేర్చారు. ప్రవక్త (స)-"మీరు నా ద్వారా విన్న ఏ చిన్న విషయమైనా ఇతరులకు చేరవేయండి" అని చెప్పి ఖుర్‌ఆన్ సందేశ ప్రచార మొత్తం బాధ్యతను తన ఉమ్మత్ (అనుచరుల)కు అప్పగించారు.

దాదాపు లక్షా ఇరవై నాలుగు వేల మంది సహచరులు పాల్గొన్న హజ్జతుల్ విదా (చివరి హజ్) ప్రసంగములో ప్రవక్త (స) "ఓ ప్రజలారా! అల్లాహ్ సందేశాన్ని నేను మీ వరకు పూర్తిగా చేర వేశానా?" అని అడిగారు. దానికి అక్కడ ఉన్నవారు అవును అని సమాధానమిచ్చారు. అప్పుడు ఆయన (స), తన వ్రేలిని పైకి లేపి ఓ అల్లాహ్! నీవే సాక్షి, నీవే సాక్షి, నీవే సాక్షి అని పలికి, "ఓ ప్రజలారా! ఈ సందేశాన్ని ఇక్కడ లేని వారి వరకు చేర వేయడం మీ బాధ్యత" అని అన్నారు.

ఈ విధంగా, ప్రళయ దినం వరకు ఖుర్‌ఆన్ బోధనలను ఇతరులకు తెలియజేసే బాధ్యత ప్రవక్త (స) ఉమ్మత్ (అనుచరుల)పై మోపబడింది. కాబట్టి ముస్లిం సమాజములోని ప్రతి వ్యక్తి తన శక్తి సామర్థ్యాల మేరకు ఖుర్‌ఆన్ బోధనలను ఇతరులకు తెలియజేయడం తప్పనిసరి.

దేశ ప్రజలకు ఖురాన్ బోధనలను అందించవలసిన ముస్లిములే నేడు ఖురాన్ బోధనలకు, వాటి ఆచరణలకు దూరంగా ఉండటం చూస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. కాబట్టి నేటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్వయాన ముస్లింలకు కూడా ఖురాన్ బోధనలను తెలియజేయడం చాలా అవసరం.

ఖుర్‌ఆన్‌లో ఒక చోట ఇలా తెలియజేయబడింది: "మేము మా సందేశాన్ని అందజేసే నిమిత్తం ప్రవక్తను పంపినప్పుడల్లా, అతడు తన జాతి ప్రజలు మాట్లాడే భాషలోనే మా సందేశాన్ని అంద జేశాడు. వారికి అతడు విషయాన్ని చక్కగా అర్థమయ్యేటట్టు చెప్పటానికి". *(ఇబ్రాహీమ్ :4)*

ప్రస్తుత పరిస్థితులలో ఖుర్‌ఆన్ పట్ల అల్ప స్థాయి హక్కు ఏమి టంటే - ఖుర్‌ఆన్ అనువాదాలు వ్యాఖ్యానాలు అనేక భాషలలో అధిక మొత్తంలో ప్రచురించబడాలి. ఖుర్‌ఆన్ బోధనల కోసం కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించబడాలి. ఇంకా, ఖుర్‌ఆన్ పట్ల ఎవరికి ఏ స్థాయిలో అవగాహన ఉందో ఆ మేరకు ఖుర్‌ఆన్ సందేశం ఇవ్వాలి.

**ముగింపు :**

దివ్య ఖుర్‌ఆన్ హక్కులను నెరవేర్చే విషయమై అల్లాహ్‌తో ఎప్పుడూ ఇలా దుఆ చేస్తూ ఉండాలి. తద్వారా మనకు వాటిని నెరవేర్చే అవకాశం లభిస్తుంది. "ఓ అల్లాహ్! పవిత్ర దివ్య ఖుర్‌ఆన్ గొప్పతనము వలన మాపై దయ చూపు. దానిని మా కోసం వెలుగు, మార్గదర్శకంగా మార్చు. మేము మరచిపోయిన విషయాలను గుర్తు చేసి, మాకు తెలియని వాటిని నేర్పించు. రాత్రింబవళ్లు దానిని పారాయణం చేసే భాగ్యాన్ని కల్పించు. ప్రళయ దినం నాడు నీ సమక్షంలో అది మా కోసం సిఫారసు చేసేదిగా చెయ్యి. దానిని మా కోసం అనుకూలంగా చెయ్యి. ✤

+91 8143 000 862
+91 9989 77 43 30

RADIANCE PUBLISHERS™

RPH RADIANT PUBLISHING HOUSE™

POLYTECHNIC BOOKS
PUBLISHERS AND LIBRARY SUPPLIERS

CIVIL | MECHANICAL | ELECTRICAL & ELECTRONICS | ELECTRONICS & COMMUNICATION
COMPUTER | AUTOMOBILE AND INSTRUMENTATION ENGINEERING

# 4-5-58, First Floor, Women's College Road,Beside Andhra Bank,
Kothi, HYDERABAD - 500 001, Telangana

amazon

radiancepublisher@gmail.com

+91 8019 66 44 52
+91 9989 77 43 30

NIGHTINGALE PUBLISHERS™

PUBLISHERS AND LIBRARY SUPPLIERS

B.Sc. NURSING | GENERAL NURSING & MIDWIFERY
INTERMEDIATE VOCATIONAL COURSE

# 4-5-58, First Floor, Women's College Road,Beside Andhra Bank,
Kothi, HYDERABAD - 500 001, Telangana

AS PER NEW INC SYLLABUS • REVISED & UPDATED EDITION

amazon
flipkart.com

nightingalepublishers@gmail.com

షేక్ అబ్దుస్సమద్, నంద్యాల



# రమజాన్‌లో వెల్లివిరిసే మత సామరస్యం

**ఫయాజ్, కిరణ్** బైక్ పార్కింగ్ చేసి మస్జిద్‌లోకి ఎంటర్ అయ్యారు. శుక్రవారం ఇంకా జుమా ప్రసంగం మొదలు కాలేదు. ఫయాజ్ వుజూ చేసుకొని మస్జిద్ లోపలి భాగంలోకి వెళితే కిరణ్ మస్జిద్ ఆవరణలో కూర్చున్నాడు. మస్జిద్‌లో కూలర్స్ నుంచి చల్లగాలి వీస్తోంది. ఫయాజ్, కిరణ్ ఒకే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఒకే ప్రాజెక్టు చేస్తున్నారు, యువకులు, సేమ్ ఏజ్ గ్రూప్ కాబట్టి సహజంగానే మిత్రులు. వాస్తవం చెప్పాలంటే కిరణ్ కుమార్ ఫయాజ్ టీం లీడర్, సీనియర్. ఇద్దరూ మెహిదీపట్నంలో ఓ అపార్ట్మెంట్స్‌లో ఉంటున్నారు. తమది అమెరికా బేస్డ్ కంపెనీ కాబట్టి అసలు వర్క్ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం అవుతుంది. గత రెండు నెలల నుండే ఆఫీసుకు కంటిన్యూగా వెళుతున్నారు, అంతకు ముందు వర్క్ ఫ్రమ్ హోమ్ ఉండేది. సాఫ్ట్‌వేర్ సంస్కృతిలో సీనియర్, జూనియర్ లేదా వయసుతో నిమిత్తం లేకుండా అందరూ బైనేమ్ పిలుచుకుంటారు. కిరణ్ కుమార్ కర్నాటక రాష్ట్రవాసి అయినా ఉర్దూ హిందీ కూడా బాగా మాట్లాడుతాడు.


ఖతీబ్ లేచి ప్రసంగం మొదలు పెట్టారు. రమజాన్ మొదటి శుక్రవారం కాబోలు. రమజాన్ ఔన్నత్యం వివరిస్తూ రోజా ప్రాముఖ్యత సహరీ, ఇఫ్తార్ నియమాలు తదితర అంశాలు వివరించి వచ్చే వారం జకాత్ ఆవశ్యకత వివరిస్తానని ముగించారు. ఇక్కడ ఖతీబ్ జుమా ఖుత్బా చాలా వివరణాత్మకంగా కాలానుగుణమైన ఉదాహరణలతో బాగా వివరిస్తారు కాబట్టి శుక్రవారం మస్జిద్ నమాజీలతో కిక్కిరిసిపోతుంది. జుమా నమాజ్ తరువాత ఇద్దరూ గచ్చిబౌలిలోని ఆఫీసు వైపు బయలుదేరారు. కిరణ్ బండి నడుపుతున్నాడు, హెల్మెట్ ఉంది కాబట్టి మాటలు వినిపించవు. ఫయాజ్ ఆలోచనలు రమజాన్, ఉపవాసాల వైపు సాగుతున్నాయి. హైదరాబాద్‌లో సహరీ, ఇఫ్తార్‌లకు అసలు కష్టమే అనిపించదు. ఎక్కడైనా అన్ని వసతులతో ఏర్పాట్లు ఉంటాయి. ఇలాంటివి ఫయాజ్‌కే కాదు చాలా మందికి సంతోషం కలిగిస్తాయి. సోషల్ మీడియాలో వాస్తవంగా కూడా కొంతమంది మతవైషమ్యాలకు అవకాశాన్ని వెతుకుతుంటారు. కాని రమజాన్‌లో మరీ ముఖ్యంగా ఇఫ్తార్‌లో మతసామరస్యం వెల్లివిరుస్తుంటుంది. అసలు ఆ వాతావరణంలో పులకిస్తూ రమజాన్ మాసం కాస్తా సంవత్సరంగా మారిపోతే ఎలా ఉంటుంది! అనిపిస్తుంది. ఫయాజ్ కంపెనీలో వివిధ మతాలవారు ఉన్నారు. మతాలు గురించి ఎవరూ చర్చించరు. ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకుంటారు. ఇఫ్తార్ టైమ్‌లో కొంతమంది ఒక గదిలో చేరితే ఆ సమయానికి చాలామంది వచ్చి చేరిపోతారు. అసలు ఎవరు ముస్లిం ఎవరు కాదో అర్థం కాదు. కొందరు గౌరవంగా టోపీ పెట్టుకొని వచ్చి మరీ జాయిన్ అవుతారు. తాము తెచ్చిన ఫ్రూట్స్, స్వీట్స్ అందరికీ పంచుతారు. ఆ దృశ్యం, ఆ ప్రేమ చూస్తే కళ్ళు చెమర్చుతాయి. ఈ బంధాలు ఇలాగే కొనసాగాలని మనసు నుండి తెలియకుండానే ఒక దుఆ వస్తుంటుంది. అసలు రమజాన్‌లో క్యాంటిన్‌లో మధ్యాహ్నం ఎక్కువ మంది రావడం లేదని భోజనం చాలా తక్కువ చేస్తాం అంటుంటారు క్యాంటీన్ ఓనర్ సుబ్బయ్య గారు. చాలా మంది ఉపవాసం పాటిస్తారు. కొంతమంది ఆరోగ్య రీత్యా చాలామంది

దినమంతా రోజా తరువాత ఇఫ్తార్‌లో మొదటి చుక్క నీరు గొంతులో దిగేటప్పుడూ ఆ ఆనందమే. ఏమైనా ఇఫ్తార్‌లో ఆ కలయిక ఓ ఐక్యతకు నిదర్శనమే!

ఫయాజ్ ఆలోచనలు ఇలా కొనసాగుతుండగానే కిరణ్ బండి మణికంఠ హొటల్ ముందు పార్కింగ్ చేసాడు. ఎప్పుడు కిటకిటలాడే ఆ హొటల్ మూగబోయినట్లుంది. అక్కడక్కడా భోజనాలు నడుస్తున్నాయి. మొన్ననే హొటల్ పార్టనర్ సాగర్ చెప్పినాడు, ఈ రమజాన్ అంతా అంతే సార్! అయినా దేవుని దయవల్ల సాయింత్రం నుండీ ఫుల్ గిరాకీ, లాభాలు మామూలుకన్నా ఎక్కువగా వుంటాయి అని. కిరణ్ ఇఫ్తార్‌కు కొన్ని స్నాక్స్, వడలు ప్యాక్ చేయించి మళ్ళీ బయలు దేరాడు. మూడు గంటల లోపలే ఆఫీసు చేరుకొని వర్కులో బిజీ అయిపోయారు. హైదరాబాద్‌లోనే కాదు చాలా చోట్ల ముస్లిం సోదరులతో పాటు చాలా మంది రమజాన్ ఉపవాసాల్లో పాల్గొంటారు. ప్రభుత్వం కూడా ముస్లిం ఉద్యోగులు రమజాన్‌లో రోజా విరమణ కోసం సాయింత్రం నాలుగు గంటలకే వెళ్ళాలన్న జీవో ఇచ్చింది. జమాఅతె ఇస్లామీ హింద్ లాంటి సంస్థలు మత సామరస్యానికి చిహ్నంగా అన్ని మతస్థుల వారిని పిలిచి "ఇఫ్తార్ పార్టీలు" ఏర్పాటు చేయడం కద్దు. ప్రభుత్వాల తరపున కూడా ఇఫ్తార్ పార్టీలు జరుగుతుంటాయి.

శనివారం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఆఫీసు ఉండదు. సాయంత్రం మిత్రులు చార్మినార్ వైపు వెళ్ళి అక్కడే ఇఫ్తార్ తరువాత హలీం తిని రావాలని ప్రోగ్రాం పెట్టుకున్నారు. పాత నగరంలోకి ఎంటర్ అవుతూనే ఆ వాతావరణమే హలీం వంటలతో ఘుమఘుమ లాడుతుంది. తమలాగే చాలా మంది మిత్రులు, ఎంప్లాయిస్ ఇఫ్తార్ ఎంజాయ్ చేయడానికి వచ్చారు. చాలా మంది తమ దోస్తుల కోసం నెలంతా ఉపవాసాలు ఉంటారు. ఆఫీసుల్లో సైతం ఆ వాతావరణం తొణికిసలాడుతుంటుంది. పాత నగరంలోని పదిహేను మంది ముస్లిం ఎంప్లాయిస్ మధ్య గత ముప్ఫై ఏళ్ళుగా కలిసి టి.ఐ.పి సంస్థలో పని చేస్తున్న లక్ష్మీనారాయణ గారు రమజాన్ మాసమంతా మధ్యాహ్న భోజనం త్యజించి వారితో అనుబంధానికి చిహ్నంగా ఉపవాసం పాటిస్తారంటే అంతకన్నా మతసామరస్యానికి నిదర్శనం ఏమి కావాలి? ఆయన వారి మధ్య ఏనాడూ ఎలాంటి వివక్ష చూపలేదు. మక్కా మస్జిద్ ఫ్రెండ్స్‌తో జట్లు జట్లుగా నిండి పోతుంది. మక్కా మస్జిద్‌లో వేల మంది చిన్నా పెద్ద, పేదా ధనిక భేదం లేకుండా తాము తెచ్చింది ప్రక్క వారికి షేర్ చేస్తూ ఇఫ్తార్ ముగించే ఆ సన్నివేశం చూడతరమా! చాలా మంది రోజా ముగించుకొని హొటళ్లలో చేరిపోతున్నారు. అసలు ఆ సీన్ చూస్తే అలాంటి ఆప్యాయతలు విరబూసే ఓల్డ్ సిటీలో కలహాలకు ఆజ్యం పోసే దుష్టులు సిగ్గు పడాలి.

రమజాన్ ప్రత్యేకత ఏమోగాని రమజాన్ వస్తూనే ఆ వాతావరణంలో స్నేహశీలతా, ఆప్యాయతలు మానవత్వం విలువలను తట్టి గుర్తు చేస్తూనే ఉంటాయి. ఓ నిర్మాణ కంపెనీలో ఉపవాసం పాటించే సహచరులకు లైట్ పని ఇవ్వటం, ఉపవాసం ఉన్న సాటి సోదరుల పని షేర్ చేసుకోవడం చూస్తుంటే ఈ సామరస్యం ఇలాగే ఉండాలని మనసులోనే దైవాన్ని వేడుకుంటాం. ఇళ్ళ మధ్య అమ్మ అక్కలు ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులు ఇంటికి ఇఫ్తార్ కోసం వంటలు, పండ్లు పంపడం ఆనవాయితీ. అసలు ఓ మస్జిద్‌లో ఇఫ్తార్ టైముకు ఓ కానిస్టేబుల్ రోజా అరటి పండ్లు, ఖర్బుజా ఇలా ఏదో ఒకటి నెలంతా స్వయానా తెచ్చి ఇస్తాడు. మస్జిదు పెద్దతో "నా జీతం డబ్బులు హజ్రత్, రోజా విరమణ పవిత్ర సంపాదనతోనే చేస్తారని తెలుసు" అంటూ తనంత తానే వివరణ ఇచ్చి మరీ ఇస్తుంటాడు. ఇతరులకు ఇఫ్తార్ చేయించే ఏర్పాటు కూడా చేయాలి. దానికి గొప్ప పుణ్యఫలం ఉంది. మహా ప్రవక్త ముహమ్మద్ (సఅసం) అన్నారు, ఏ వ్యక్తి అయితే రమజాన్‌లో ఒకరికి ఇఫ్తార్ చేయిస్తాడో దేవుడు అతని పాపాల్ని క్షమిస్తాడు, అతన్ని నరకాగ్ని నుండి రక్షిస్తాడు. ఇఫ్తార్ చేయించిన వ్యక్తికి ఉపవాసం ఉన్న వ్యక్తికి సమానంగా పుణ్యం ప్రాప్తిస్తుంది. అదే సమయంలో ఉపవాసం ఉన్న వ్యక్తి పుణ్యఫలంలో ఎలాంటి తగ్గింపు చేయబడదు. ఒక ఖర్జూర ఫలంతో లేక గ్రుక్కెడు పాలతో, కనీసం నీళ్ళతో అయినా ఇఫ్తార్ చేయించవచ్చు. ఏమైనా ఇఫ్తార్‌లో వెల్లివిరిసే ఈ మత సామరస్యం మన దేశంలో అలాగే వెలుగొందాలని ఇఫ్తార్‌లో దుఆ చేద్దాం.. ✤



రంజాన్ శుభాకాంక్షలతో.... Cell : 9948281684, 9392023008

STAR BAGS & FANCY

WHOLESALES & RETAIL

ALL KINDS OF BAGS AVAILABLE

Jandapanja Road, RAJAHMUNDRY-1.

# ఖుర్ఆన్ దర్పణంలో మహిళామణులు



తస్నీమ్ జహాన్

**అల్లాహ్ వద్ద** నుండి అవతరించిన అంతిమ ఆకాశ గ్రంథం దివ్య ఖుర్ఆన్. మానవ మార్గదర్శనం కోసం పంపబడిన చిట్టచివరి దైవగ్రంథం మహిళలకు ఏ విధంగా గౌరవాన్ని, న్యాయాన్ని, కట్టుబాట్లను, హక్కుల్ని సూచిస్తుంది? ఖుర్ఆన్‌లో మహిళల ప్రస్తావన ఏ విధంగా ఉంది? మహిళలకు ఖుర్ఆన్ ఎలాంటి విలువనిస్తుంది? ఇటువంటి కొన్ని అంశాలను సంక్షిప్తంగా చర్చించుకుందాం.

**సమానత్వం :** స్త్రీ పురుషులిద్దరూ సమానమే అని ఖుర్ఆన్ బోధిస్తుంది. ఇద్దరూ ఒకే జంట నుండి పుట్టించబడ్డారని, మగ వారికి మహిళలపై ఎలాంటి హక్కులున్నాయో, మహిళలకు కూడా మగవారిపై అలాంటి హక్కులే ఉన్నాయని బోధిస్తుంది. అంటే హ్యూమన్ డిగ్నిటీలో ఇద్దరూ సమానమే. అల్లాహ్ దృష్టిలో ఇద్దరూ సమానమే.

> **"మానవులారా! మీ ప్రభువుకు భయపడండి. ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించాడు. అదే ప్రాణి నుండి దాని జతను సృష్టించాడు. ఇంకా ఆ జంట ద్వారా ఎంతో మంది పురుషులను, స్త్రీలను అవనిలో వ్యాపింపజేశాడు." (4: 1)**

> **"మగవారికి మహిళలపై ఉన్నటువంటి హక్కులే ధర్మం ప్రకారం మహిళలకు కూడా మగవారిపై ఉన్నాయి." (2: 228)**

> **"పురుషులు సంపాదించిన దానికి తగినట్టుగా వారి భాగం ఉంటుంది. స్త్రీలు సంపాదించిన దానికి తగినట్టుగా వారి భాగం ఉంటుంది." (4: 32)**

## స్త్రీలు శాంతిని పొందే మార్గాలు

అనేక మతాలు స్త్రీని కించపరుస్తూ స్త్రీని సకల పాపాలకు మూలంగా అభివర్ణించటం జరిగింది. కాని ఖుర్ఆన్‌లో అల్లాహ్ స్త్రీలను శాంతి, ప్రేమ, కారుణ్యాలకు మూలాలుగా పేర్కొన్నాడు. గొప్ప గొప్ప అల్లాహ్ సూచనల్లో ఒక సూచనగా స్త్రీలను ప్రత్యేకంగా లెక్కించటం జరిగింది.

> **"ఆయన సూచనలలో మరొకటి ఏమిటంటే; ఆయన మీ కొరకు భార్యలను మీ జాతిలో నుండే సృష్టించాడు- మీరు వారి వద్ద శాంతిని పొందటానికి, మీ మధ్య ప్రేమనూ, కారుణ్యాన్నీ సృజించాడు. నిశ్చయంగా ఆలోచనా పరులకు ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి." (30: 21)**

హజ్రత్ ఆదం(అ)ను స్వర్గం నుండి భూలోకం తీసుకుని వచ్చేందుకు హజ్రత్ హవ్వా (అ) కారణం అని కొన్ని మత వర్గాలవారు స్త్రీలను కించపరిచేలా వ్యాఖ్యానిస్తూ ఉంటారు. ఖుర్ఆన్‌లో ఆదమ్(అ) ప్రస్తావన వచ్చిన ఏ చోట కూడా ''హవ్వా(అ) వల్లనే

పొరపాటు జరిగిందని, ఆమె వల్లనే భూలోకంలో ఆదం దింప బడ్డార''ని చెప్పబడలేదు. ''చివరకు షైతాన్ వారిద్దరిని ఆ చెట్టు వైపునకు ఆకర్షించి, మా ఆజ్ఞాపాలనం నుండి దూరం చేశాడు. వారిని తమ పూర్వపు స్థితి నుండి తొలగించి వదలివేశాడు.'' అని ఖుర్‌ఆన్ అంటోంది. (2: 36)

## సన్యాసత్వం నిషిద్ధం

ఖుర్‌ఆన్ వివాహం చేసుకునేందుకు యువతీ యువకులను ప్రోత్సహిస్తుంది. స్థోమత లేకపోయినా సరే, తమకు తగిన వధూ వరులను చూసి వివాహం చేసుకోమని ఆదేశించటం జరిగింది.

> **"మీలో ఎవరైనా ఒకరు ముస్లిం కుటుంబానికి చెందిన వనితలను వివాహం చేసుకునే స్థోమత లేకపోతే, మీ స్వాధీనంలో ఉన్నటువంటి ముస్లిములైన బానిస స్త్రీలలో ఎవరినైనా అతడు వివాహం చేసుకోవాలి. మీ విశ్వాసం యొక్క స్థితిగతులు అల్లాహ్‌కు బాగా తెలుసు. మీరంతా ఒకే వర్గానికి చెందినవారు. అందువల్ల వారి సంరక్షకుల అనుమతితో వివాహం చేసుకోండి." (4: 25)**

ఈ రోజుల్లో చాలా మంది ఐహిక జీవిత వాంఛల్లో పడి ధర్మం- కెరియర్- స్టాటస్ అనే విషయాలను దృష్టిలో ఉంచుకుని వివాహ బంధానికి దూరమవుతున్నారు. కాని చేయకూడని పనులన్నీ చేస్తూనే ఉన్నారు. స్త్రీలను ట్రాప్ చేసి వారితో అక్రమ సంబంధా లను కొనసాగించి, విచ్చలవిడిగా స్త్రీలను వాడుకుని, చివరకు దారుణంగా హత్యలు చేస్తున్నారు. సన్యాసత్వం ముసుగులో స్త్రీలను అక్రమంగా వాడుకుంటున్నారు. జోగినీలు, సన్యాసినిలు, సాధ్వీలుగా మారిన స్త్రీల పట్ల అనేక దారుణాలు జరుగుతు న్నాయి. ఖుర్‌ఆన్ వివాహాన్ని ప్రోత్సహించడంతోపాటు కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయవలసిందిగా ఆదేశిస్తుంది.

## వివాహం, స్త్రీ ధనం

స్త్రీలకు బలవంతపు వివాహాలు చేయడాన్ని ఖుర్‌ఆన్ నిషేధిం చింది. వధూవరుల ఇష్టంతోనే వివాహం జరిపించాలి. వరుడు వధువుకు స్త్రీ ధనాన్ని (మహర్‌ను) తప్పనిసరిగా నిర్ణయించి చెల్లించాలి. ఎక్కడెక్కడ వివాహ ప్రస్తావన వస్తుందో అక్కడక్కడ 'మహర్' గురించి కూడా ఆదేశించడం జరిగింది.

> **"విశ్వసించిన ప్రజలారా! బలవంతంగా స్త్రీలకు వారసులు కావటం మీకు ధర్మసమ్మతం కాదు. ఇంకా, వారిని వేధించి, సాధించి మీరు వారికి ఇచ్చిన మహర్‌లో కొంత భాగాన్ని కాజేసే ప్రయత్నం చెయ్యటం కూడా ధర్మసమ్మతం కాదు." (4: 19)**

'వరకట్న' ప్రస్తావన ఖుర్‌ఆన్‌లో లేనే లేదు. 'వరకట్నం' తీసుకునే వారితో ఖుర్‌ఆన్‌కు ఎటువంటి సంబంధం లేదు. తాను చెల్లిం చిన 'మహర్'నే తిరిగి తీసుకోవద్దని వరుడిని ఆదేశిస్తున్న ఖుర్‌ఆన్‌ను అనుసరించకపోగా, డిమాండ్లు చేసి లక్షలు, కోట్లు గుంజు తున్నవాళ్ళు ఎక్కువయిపోయారు.

## స్త్రీ హక్కులు

స్త్రీల హక్కులను గురించి నాల్గవ సూరాలో చక్కగా, క్లుప్తంగా వివరించటం జరిగింది. వివాహ హక్కులు, ఆస్తి హక్కులు స్పష్టంగా వివరించటం జరిగింది. అరవై ఐదవ సూరా అత్ తలాఖ్‌లో విడాకులకు సంబంధించిన వివరాలన్నీ ప్రస్తావించటం జరిగింది.

## ఖుర్‌ఆన్ ఏ స్త్రీనీ కించపరచలేదు

ఖుర్‌ఆన్‌లో విశ్వాసులైన స్త్రీల ప్రస్తావనలు ఉన్నాయి. అలాగే అవిశ్వాసులైన స్త్రీల ప్రస్తావనలు కూడా ఉన్నాయి. ఖుర్‌ఆన్ మొత్తంలో మర్యం (అ) తప్ప ఏ స్త్రీ ప్రస్తావన కూడా పేరుతో రాలేదు. అల్లాహ్ ఆగ్రహానికి గురైన స్త్రీలను కూడా పరుష పద జాలంతో ప్రస్తావించలేదు. ఉదాహరణకు నూహ్(అ) భార్య, లూత్(అ) భార్య, అబూ లహబ్ భార్య, అజీజ్ భార్య... వీరంతా దుర్మార్గులు. వీరిని గురించిన ప్రస్తావనలు కూడా చాలా హుందాగా ఉన్నాయి. వీరి దురాగతాలను మాత్రమే హైలెట్ చెయ్యటం జరిగింది.

మర్యం(అ)ను గురించి చాలా గౌరవంతో, ఆమెను సౌశీల్యవతిగా అభివర్ణించటం జరిగింది.

> **"మర్యం పుత్రుడైన మసీహ్ ఒక ప్రవక్త తప్ప మరేమీ కాడు. ఆయనకు పూర్వం కూడా ఎంతో మంది ప్రవక్తలు గతించారు. ఆయన తల్లి సద్గుణ సంపన్నురాలు." (5: 75)**

## వేధింపులకు విరుగుడు

స్త్రీలు అనేక విధాలుగా వేధింపులకు గురవుతున్నారు. గడప దాటి బయటకు అడుగు వేయటం అంటే ఒక గండంగా ఉంటుంది. అందుకే ఖుర్‌ఆన్ దీనికి విరుగుడును సూచిస్తుంది. ముందుగా స్త్రీ పురుషులను తమ చూపులను, మర్మాంగాలను రక్షించుకోమని ఆత్మ నిగ్రహం గురించి బోధించింది. తర్వాత స్త్రీలు తమ వక్షస్థలాలను ఓణీతో కప్పుకోవాలని సూచించింది. బయటకు వెళ్ళేటప్పుడు తమ దుప్పట్ల కొంగులను తమపై వ్రేలాడదీసుకోమని బోధించింది.

## శిక్షలో మినహాయింపు లేదు

పాపాలు, నేరాలు, ఘోరాలకు పాల్పడి అల్లకల్లోలాలు సృష్టించిన స్త్రీలైనా, పురుషులైనా ఇద్దరికీ శిక్ష పడి తీరుతుంది. స్త్రీలకు శిక్షలో ఎలాంటి మినహాయింపులు ఉండవు. అల్లాహ్ అవిధేయ తకు, ధిక్కారానికి పాల్పడిన స్త్రీలకు తప్పక శిక్ష లభించి తీరు తుంది. స్త్రీ అయినందున కొంచెం కూడా శిక్ష తగ్గించటం అనేది జరగదు. 'దొంగ- స్త్రీ అయినా, పురుషుడైనా ఉభయుల చేతులూ నరకండి. ఇది వారి సంపాదనకు ప్రతిఫలం. అల్లాహ్ తరపు నుండి గుణపాఠం నేర్పే శిక్ష. (5: 38)

### బహుమానంలో తగ్గుదల లేదు

పుణ్య స్త్రీలకు పరలోకంలో లభించే బహుమానాల్లో ఎలాంటి తగ్గుదల ఉండదు.  పురుషులకు సమానమైన బహుమానాలే స్త్రీలకూ లభిస్తాయని ఖుర్‌ఆన్ తెలుపుతుంది. "...మీలోని ఎవరి శ్రమనూ నేను వృధాగా పోనివ్వను. పురుషుడైనా,స్త్రీ అయినా మీరంతా ఒకే రాశికి చెందినవారు." (3: 195)


**"నిశ్చయంగా ముస్లిములూ, విశ్వాసులూ, విధేయులూ, నిజాయితీపరులూ, సహనశీలురూ, అల్లాహ్ ముందు వినమ్రులయ్యేవారూ, దానధర్మాలు చేసేవారూ, ఉపవాసం ఉండేవారూ, తమ మర్మాంగాలను కాపాడుకునేవారూ, అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించేవారు అయిన స్త్రీ పురుషుల నిమిత్తం అల్లాహ్ క్షమాభిక్షను, గొప్పప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు."**

**(33: 35)**

**"విశ్వాసులైన పురుషులూ, విశ్వాసులైన స్త్రీలూ, వారందరూ ఒకరికొకరు సహచరులు, వారు మేలు చెయ్యండి అని ఆజ్ఞాపిస్తారు. చెడు చెయ్యవద్దు అని నిరోధిస్తారు. నమాజును స్థాపిస్తారు. జకాత్‌ను ఇస్తారు.  అల్లాహ్ పట్ల ఆయన ప్రవక్త పట్ల విధేయత పాటిస్తారు. వారి మీదనే అల్లాహ్ తన కారుణ్యాన్ని తప్పకుండా అవతరింపజేస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ అందరికంటే ప్రబలుడు. వివేకవంతుడూ, వివేచనా పరుడూను. విశ్వాసులైన ఈ పురుషులకూ, స్త్రీలకూ అల్లాహ్ వాగ్దానం చేశాడు. క్రింద కాలువలు ప్రవహించే తోటలను వారికి ఇస్తాను అని. వారు వాటిలో శాశ్వతంగా ఉంటారు. నిత్యమూ కళకళలాడే ఆ ఉద్యాన వనాలలో వారి కొరకు పరిశుద్ధమైన నివాసాలు ఉంటాయి. ఇంకా అన్నింటికంటే మించిన అల్లాహ్ ప్రసన్నత వారికి లభిస్తుంది. అదే గొప్ప సాఫల్యం." (9: 71,72)**

### ఖుర్‌ఆన్ సూచించే ఆదర్శ మహిళలు

విశ్వ మానవాళికై అవతరించిన గ్రంథం ఖుర్‌ఆన్. ఇందులో స్త్రీలు ఏ స్త్రీల వలే ఉండకూడదో, ఏ స్త్రీల వలే ఉండాలో అత్‌తహ్రీం సూరాలో తెలుపబడింది. ఆకాశ గ్రంథాల వారందరికీ ఈ స్త్రీలు సుపరిచితమే. అందుకే వారి ఉదాహరణ పేర్కొనటం జరిగింది : అవిశ్వాస స్త్రీల ఉదాహరణగా ప్రవక్త నూహ్(అ), ప్రవక్త లూత్(అ) భార్యలను పేర్కొనటం జరిగింది. ఈ స్త్రీలు ప్రవక్తల భార్యలైనప్పటికీ అవిశ్వాసానికి పాల్పడ్డారు. విశ్వాసులకు ఉదాహరణగా ఫిరౌన్ భార్య ఆసియా(ర.అ), మర్యం(అ)ను పేర్కొనటం జరిగింది. విశ్వాసులైన స్త్రీలు వీరిద్దర్నీ ఆదర్శంగా తీసుకుని జీవితాన్ని గడపాలి. ✤



بسم الله الرحمن الرحيم

తండ్రి తన సంతానానికి బహూకరించే వాటన్నింటిలో శ్రేష్టమైన కానుక ఉత్తమమైన చదువు, సంస్కారాలే.

(ప్రవక్త ముహమ్మద్ (స)

# జామియా సిరాజుల్ ఉలూమ్

## కరిచర్లగూడెం, గోపాలపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.

అల్లాహ్ అనుగ్రహంతో గత 16 సంవత్సరాల నుండి ధార్మిక విద్య (హిఫ్జ్ ఖురాన్)తో పాటు ఆంగ్ల మాధ్యమంలో ఆధునిక విద్యను అందిస్తున్న విద్యా సంస్థ **జామియా సిరాజుల్ ఉలూమ్.**

**2018-19** విద్యా సంవత్సరం నుండి షోబే ఆలిమియత్ కూడా ప్రారంభించబడినది.





### సంస్థ ప్రత్యేకతలు

- అనుభవజ్ఞులు అయిన హాఫిజ్‌లు, ఆలిమ్‌ల పర్యవేక్షణ.
- అమ్మ ఒడి పథకం వర్తిస్తుంది.
- అర్హులైన ఉపాధ్యాయ బృందం
- సౌకర్యవంతమైన హాస్టలు వసతి
- పౌష్టికాహారం

**అడ్మిషన్లు జరుగు తేది: 10-06-2025**

ధార్మిక స్పృహ, ఇస్లామీయ ఉద్యమ స్ఫూర్తి కలిగిన హాఫిజ్‌లను, ఆలిమ్‌లను తయారు చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయబడిన ఈ విద్యా సంస్థ నందు మీ పిల్లలను చేర్పించండి. తద్వారా ఇహపరలోకాలలో సాఫల్యం పొందే అవకాశం ఉంది.



**జామియా సిరాజుల్ ఉలూమ్ ఛారిటబుల్ ట్రస్ట్**

చైర్మన్
జనాబ్ ముహమ్మద్ రఫీఖ్, అమీరె హల్కా
జమాఅతె ఇస్లామీ హింద్, ఆంధ్రప్రదేశ్

డైరెక్టర్
జనాబ్ ముహమ్మద్ గౌస్
సెల్: 8977269564

**ఈ సంస్థకు మీ తోడ్పాటు అందించడానికి సంప్రదించండి:**
**9347716217, 8977269564**

FOR PAYMENT USE QR CODE

SBI

**JAMIA SIRAJ UL ULOOM CHARITABLE TRUST**

A/c. No.33102812991 IFSC Code: SBINOO12721, SBI, Koyyalagudem, A.P. India.

BHIM UPI

తహ్సీన్ హుమైర్వీ



# ఖుర్ఆన్ ఓ విప్లవాత్మక గ్రంథం

**రెండవ ఖలీఫా హజ్రత్ ఉమర్(రజి)** కాలంలో మక్కాకు గవర్నర్‌గా ఉన్న నాఫె బిన్ అబ్దుల్ హారిస్, ఖలీఫాను కలవడానికి వచ్చారు. అప్పుడక్కడి విశేషాలు, ప్రజల యోగక్షేమాలు గురించి వాకబు చేస్తూ, లోయ ప్రజలకు అధికారిగా ఎవరిని నియమించారు? అని ఉమర్(రజి) అడిగారు.

“ఇబ్నుల్ అబ్జీ”- నాఫె బదులిచ్చారు.

అతనెవరు? తిరిగి ప్రశ్నించారాయన (రజి)

“స్వేచ్ఛ పొందిన ఒక బానిస”.

స్వేచ్ఛ పొందిన ఒక బానిసను అధికారిగా నియమించారా? కాస్త ఆశ్చర్యంతో అడిగారు ఉమర్(రజి).

“అవును, అతను దైవగ్రంథాన్ని పారాయణం చేసే ఒక ఖారీ, బాధ్యతలు తెలిసిన వ్యక్తి-” చెప్పారాయన.

“నిశ్చయంగా అల్లాహ్ ఈ గ్రంథం ఆధారంగా కొన్ని జాతుల్ని ఉచ్ఛస్థితికి లేపుతాడు. మరికొన్ని జాతుల్ని దీని మూలంగానే అధోగతిపాలు చేస్తాడు” అని ప్రవక్త ముహమ్మద్(స) ప్రవచనాన్ని ఉమర్(రజి) విన్పించారు.(ముస్లిం)

ప్రస్తుతం గాజా, ఇజ్రాయిల్ యుద్ధ సమయంలో తన వారందరినీ కోల్పోయిన ఒక బాలుడు, అణుబాంబుల శబ్దాలతో దద్దరిల్లుతున్న ఒక ప్రదేశంలో కుప్పకూలిన భవనాలు, శిథిలాల మధ్య కూర్చొని ఖుర్ఆన్‌లోని ఈ క్రింది వాక్యాలు చదువుతున్న వీడియో వైరల్ అయింది...

> **“భయ ప్రమాదాలకు, ఆకలి బాధకు, ధన, ప్రాణ, ఆదాయాల నష్టానికి గురిచేసి మేము మిమ్మల్ని తప్పకుండా పరీక్షిస్తాము...”**
> ***(అల్ బఖర :155)***

ఇంకో చోట తీవ్ర గాయాల పాలైన ఒక చిన్నపిల్లాడికి మత్తు మందు లేకుండా కుట్లు వేస్తున్నప్పుడు తనకు నొప్పి తెలియకుండా ఉండేందుకు ఖుర్ఆన్ పారాయణం చేస్తుండటం కూడా మనం చూశాం. యహ్యా సిన్వార్ లాంటి నాయకుడు, యోధుడు వీరమరణం పొందే వరకూ రణరంగాన్ని వదలిపెట్టలేదు. ఇలా ఒకటి కాదు రెండు కాదు గాజా వాసులకు దైవగ్రంథంతో ఉన్న పటిష్ట బంధం గురించిన ఎన్నో సంఘటనలు... ప్రతి సంఘటన బాధ, ఆవేదనతో పాటు వారి విశ్వాస శిఖరాన్ని వ్యక్తం చేస్తుంది. ప్రాణభయం, ప్రాపంచిక వ్యామోహం వారిని తమ లక్ష్యం నుంచి ఒకింత కూడా కదిలించలేకపోయింది. అలాంటి వారి గురించి దైవగ్రంథం అంటుంది:

> **“దానిని విన్నప్పుడు, తమ ప్రభువుకు భయపడే వారి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. తరువాత వారి శరీరాలూ, వారి**

**హృదయాలూ మెత్తబడి అల్లాహ్ ధ్యానం వైపునకు మొగ్గుతాయి. ఇది అల్లాహ్ మార్గదర్శకత్వం. దాని ద్వారా ఆయన తాను కోరిన వారికి సత్యమార్గం పైకి తీసుకువస్తాడు. స్వయంగా అల్లాహ్ మార్గం చూపనివాడికి, మరొక మార్గదర్శకుడు ఎవ్వడూ లేడు," (39:23)**

ఖురైష్ అగ్రనాయకులు తమ ప్రతినిధిగా ఉత్బా బిన్ రబీఅను పంపించి ధనరాసులు, హోదా వ్యామోహం, ప్రపంచ సుఖ సంతోషాలతో దైవప్రవక్త(స)కు ఆశ చూపించి, (న'ఊజు బిల్లాహ్) దైవవాణిని ఆపాలనుకున్నారు. కానీ ప్రవక్త(స) నోట దైవవాక్యాలు విన్న ఉత్బా సైతం దానికి మంత్రముగ్ధుడయ్యాడు. ఖురైషీయులు అతని మీద పెట్టుకున్న ఆశలన్నీ అడియాసలయ్యాయి.

ఇస్లాంను ద్వేషించినవారు, ప్రవక్తను అంతమొందించడానికి, ఇస్లాంను కూకటివ్రేళ్ళతో పెకలించడానికి బయల్దేరిన ఎంతో మంది మక్కా అగ్రనాయకులు సైతం ఖుర్ఆన్ బోధనలకు హృదయ పరివర్తన చెందారు. సత్యధర్మం కోసం తమ ప్రాణాలను కూడా త్యజించడానికి సిద్ధమయ్యారు. హజ్రత్ ఉమర్, ఖాలిద్ బిన్ వలీద్, సుమామా, తుఫైల్ దౌసీ లాంటివారు ఈ కోవకు చెందినవారే.

అజ్ఞానం, అనైతికత, అశ్లీలం, అవినీతి, మద్యసేవనం, వ్యభిచారం, అన్యాయం, దగా, దోపిడీ, దౌర్జన్యాలతో నిండిన అరబ్ సమాజంలో అంతిమ ప్రవక్త(స) హృదయ ఫలకంపై అంతిమ దైవగ్రంథం ఖుర్ఆన్ అవతరించింది. ఆ దివ్యవాణి కేవలం ఇరవై మూడేళ్ళ కాలంలోనే అజ్ఞానాంధకారాన్ని పటా పంచలు చేసింది. మానవుని సకల జీవన రంగాల్లో సంపూర్ణ విప్లవం తీసుకొచ్చింది.

ఖుర్ఆన్ అమృత బోధనల ఫలితంగా బాలికలను సజీవ సమాధి చేసిన రాతి గుండెలు సైతం మైనంలా కరిగిపోయాయి. ఆ హృదయాల్లో ఆడబిడ్డల పట్ల అపారమైన ప్రేమాభిమానాలు జనించాయి. వారి పాదాల చెంత స్వర్గాన్ని అన్వేషించ సాగారు.

హజ్రత్ హమ్జా (రజి) అమరగతి పొందడంతో ఆయన చిన్న కుమార్తె ఉమామా అనాథగా మిగిలిపోయింది. ఆ పాప పోషణ బాధ్యతలు తీసుకోవడానికి హజ్రత్ జాఫర్ తయ్యార్ (రజి), హజ్రత్ జైద్ బిన్ హారిసా(రజి), హజ్రత్ అలీ (రజి) పోటీపడి మరీ ముందుకు వచ్చారు. "ఈ పాపతో నాకు రెండు విధాల బంధుత్వం ఉంది. ఈమె నా పినతండ్రి కూతురు. ఈమె పిన్ని





నా ఇంట్లోనే ఉంది. కనుక ఈ పాపను నాకివ్వండి'' అని జాఫర్ అన్నారు. "హమ్జా నా ధార్మిక సోదరుడు, పాపను పోషించే బాధ్యత నాకివ్వండి'' అంటూ జైద్ బిన్ హారిసా (రజి) తన వాదన విని పించారు. ఈ పాప నా చెల్లెలు, అందరికన్నా ముందు ఈమె నా ఒడిలోకే వచ్చింది. కాబట్టి ఈ పాప నాకే దక్కాలి'' అని అలీ (రజి) ప్రాధేయపడ్డారు. చివరికి దైవప్రవక్త(స) "పినతల్లి కన్నతల్లితో సమానం అవుతుంది. కనుక ఈ పాప జాఫర్ ఒడిలోకే వస్తుంద''ని చెప్పి సమస్యను పరిష్కరించారు.

మద్యం గురించిన నిషేధాజ్ఞ అవతరించినప్పుడు దాన్ని త్రాగడం, అమ్మడం నిషిద్ధమని మదీనా నగరంలో చాటింపు వేయడం జరిగింది. అది విన్న వెంటనే మదీనా వాసులు తమ ఇండ్లలో నిలువ ఉన్న కుండల కొద్ది సారాయిని వీధుల్లో, కాలువల్లో పారవేశారు. మదీనా వీధుల్లో మద్యం ఏరులా పారింది. తమ నోటి దగ్గర ఉన్న గ్లాసుల్ని గిరాటు వేశారు. అప్పటికే త్రాగినవారు తమ నోళ్ళలోకి వ్రేళ్ళు జొప్పించి వాంతులు చేసుకున్నారు.

నీచమైన మూఢాచారాలతో, అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతూ, నగ్నంగా కాబా చుట్టూ ప్రదక్షిణాలు చేసిన అనాగరిక జాతి ప్రజలు ఖుర్‌ఆన్ వెలుగులో కాంతి కిరణాలుగా మారారు. మొత్తం ప్రపంచానికే ఉన్నత నైతిక, ఆధ్యాత్మిక, మానవతా విలువల్ని నేర్పే గురువులుగా, ఉత్తమ నాగరికతకు విజ్ఞానానికి ధ్వజవాహకులుగా నిలిచారు.

> **"వాస్తవం ఏమిటంటే, (ప్రవక్తా!) ఈ గ్రంథం నీకూ, నీ జాతి వారికీ ఒక పెద్ద గౌరవం. త్వరలోనే మీరు దీనిని గురించి జవాబు చెప్పుకోవాల్సి ఉన్నది." (43:44)**

ముస్లింలు దైవగ్రంథంతో పటిష్ట సంబంధం కలిగి ఉన్నంతవరకు గౌరవోన్నతులు పొందారు. ఆధ్యాత్మిక పురోగతి, నైతిక ఉన్నతి లభించింది. ప్రపంచంలోని అగ్రదేశాలు, వాటి సంపదల కంటే కూడా విలువైన అనుగ్రహం ఉన్నతమైన నైతిక గుణాలు పొందారు. ఇదంతా ఖుర్‌ఆన్‌తో వారికున్న బలమైన అనుబంధం కారణంగానే జరిగింది. అలాంటి గుప్పెడు మంది సహచరులు బద్ర్‌లో వెయ్యిమంది శత్రు సైన్యంపై విజయం సాధించి చరిత్ర గతిని మార్చారు. రోమన్, పర్షియన్ సామ్రాజ్యపు చక్రవర్తుల మెడలు వంచారు. నేడు గాజా యోధులు అలాంటి చరిత్రనే తిరగరాస్తున్నారు.

> **"యథార్థం ఏమిటంటే, ఒక జాతి స్వయంగా తన లక్షణాలను మార్చుకోనంత వరకు అల్లాహ్ దాని స్థితిని మార్చడు. అల్లాహ్ ఒక జాతిని తన శిక్షకు గురి చేసే నిర్ణయం తీసుకున్నప్పుడు, దానిని ఎవరు తొలగించదలచుకున్నా అది తొలగదు; అల్లాహ్‌కు ప్రతికూలంగా అటువంటి జాతిని రక్షించేవాడూ, ఆదుకునే వాడూ ఎవడూ ఉండడు." (13:11)**

నేడు మన ఇండ్లలో ఖుర్‌ఆన్ పారాయణం జరుగుతుంది. రమజాన్ నెలలో పుణ్యం కోసం పేజీలకు పేజీలు చదివేస్తుంటాం. ఖత్మె ఖుర్‌ఆన్ సమావేశాలు కూడా అంగరంగ వైభవంగా జరుపుకుంటాం. అయినా మన హృదయాలు ఎందుకు మెత్తపడట్లేదు? దైవగ్రంథం పారాయణం చేస్తున్నప్పుడు మనలో ఎవరికైనా రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయా? స్వర్గ ప్రస్తావన వచ్చినప్పుడు, దాన్ని పొందాలన్న ఆత్రుత ఉవ్విళ్ళూరు తోందా? నరక ప్రస్తావన వచ్చినప్పుడు తనువు, మనసు కంపిస్తుందా? లేదే! ఎందుకని? కేవలం నామమాత్రపు ముస్లింలుగానే మిగిలిపోయామా? ప్రాపంచిక మైకం వదలి స్వార్థానికి సమాధి కట్టే సమయం ఇంకా ఆసన్నం కాలేదా? రండి! ఆత్మావలోకనం చేసుకుందాం.

మహాప్రవక్త (స) కాలం నాటి నుండి, ఈనాటి వరకు తరతరాల చరిత్రను తరచి చూస్తే బోధపడే సత్యమిదే. ఖుర్‌ఆన్‌ను జీవన సంవిధానంగా చేసుకొని తమ జీవితాలను ఖుర్‌ఆన్ చట్రంలో బిగించుకున్న వారు ఎన్నో ప్రగతి శిఖరాలు చుంబించారు. షైతాన్ పన్నాగాలను విశ్వాస బలంతో తిప్పి కొట్టారు. దీనికి భిన్నంగా దైవగ్రంథాన్ని విడనాడిన వారు ఇహలోకంలో అధోగతి పాలయ్యారు. ✤


**Shaik Khaja Moinoddin**
M.com, MBA, M.Phil, LLB,CA-Final
(Taxation Advocate)

**Cell : 8341669291**
Email : skmtax.kmm@gmail.com

SKM
Save Kare Money

**SKM TAX & ASSOCIATES**
Income Tax & Goods and Service Tax (GST)



H.No. 9-4-137, Kasba Bazar, Khilla Road, Khammam. T.S.

# రమజాన్ మాసంలో స్త్రీల బాధ్యతలు



నసీరా బేగం

**కారుణ్య ప్రభువైన అల్లాహ్** దయ వల్ల మరొక రమజాన్ మాసం మన జీవితాల్లోకి ప్రవేశించబోతోంది. మరొక సువర్ణావకాశం రాబోతోంది. ఈ శుభ సందర్భంలో మహిళల్లో ఆనందంతో పాటు ఆందోళన ఎక్కువైపోతుంది. ఏ మహిళను కలిసినా రాబోతున్న రమజాన్ మాసం గురించే చర్చ జరుగుతోంది. రమజాన్ మాసం అనుభవం స్త్రీలకు కొత్తేమీ కాదు. కాని ప్రతి స్త్రీ గడిచిపోయిన రమజాన్ మాసం కంటే ఈ రమజాన్ మాసంలో అధికంగా పుణ్యఫలాలు సంపాదించుకోవాలనే తాపత్రయ పడుతుంది. ఎందుకంటే ఆమె తన గృహ సామ్రాజ్యానికి మహారాణి. హెూదా ఎంత గొప్పదో బాధ్యత కూడా అదేవిధంగా ఉంటుంది. కాని సహనమూర్తి, త్యాగమూర్తి అయిన స్త్రీ అన్ని బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూ వచ్చింది. వారికి సేవలు చేస్తూ ఇంటిల్లిపాది ఉపవాసాలలో తన భాగస్వామ్యాన్ని కూడా కల్పించుకుని అధిక పుణ్యఫలాన్ని కూడా సంపాదించుకుంటూ వచ్చింది.

రమజాన్ మాసంలో స్త్రీలు, వారి ఇంటి సభ్యులు కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఆనందమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృజించుకోవాలి. సంతోషంగా సమయాన్ని గడపాలి. ఈ సమయాన్ని స్ఫూర్తిగా తీసుకుని మిగతా పదకొండు మాసాలు అదే విధంగా గడిపే ప్రయత్నం చెయ్యాలి.

- ఈ మాసం ఆత్మ ప్రక్షాళనం చేసుకునే మాసం. కాబట్టి ప్రతి స్త్రీ తన గత జీవితాన్ని ఒకసారి నెమరు వేసుకోవాలి. తాను చేసే ఆరాధనలపై కూడా ఒకసారి దృష్టిని సారించాలి. మనసును పరిశుద్ధపరచుకోవాలి. ఈ మాసం అంతా ఏది చేసినా కేవలం అల్లాహ్ కోసమే చేస్తానని, ఆయన ప్రసన్నత కోసమే చేస్తానని సంకల్పించుకోవాలి.
- అత్యధిక సమయాన్ని ఆరాధనల కోసం కేటాయించుకోవాలి. ఎందుకంటే మనం చేసే ఒక్కో పుణ్యం ఎన్నోరెట్లు అధికమైపోతుంది.
- ఆరాధనలు అల్లాహ్‌కు అత్యంత సమీపమైపోయే విధంగా చెయ్యాలి.
- ఈ మాసం ఖుర్ఆన్ గ్రంథం అవతరించిన మాసం కాబట్టి పూర్తి గ్రంథాన్ని ఈ మాసంలో కనీసం ఒక్కసారైనా పారాయణం చెయ్యటానికి కృషి చెయ్యాలి. మన జీవితాలను తీర్చిదిద్దే, ఇహపర లోకాల సాఫల్యాన్ని చేకూర్చే గ్రంథాన్ని అవతరింపజేసిన ఆ అల్లాహ్‌కు కృతజ్ఞతా పూర్వకంగా, సంతోషపూర్వకంగా ఆ హక్కును నెరవేర్చే ప్రయత్నం చెయ్యాలి.

✦ చాలామంది మహిళలు మొత్తం ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ఒక్కసారి కాదు, రెండుసార్లు కాదు, మూడుసార్లు, నాలుగు సార్లు కూడా పారాయణం చేస్తారు. దీని కారణంగా పుణ్యఫలాలు అయితే తప్పకుండా లభిస్తాయి. కాని దేవుడు ఏ ఉద్దేశ్యంతోనైతే ఈ గ్రంథాన్ని అవతరింపజేశాడో ఆ ఉద్దేశం మటుకు పూర్తిగా నెరవేరదు.

✦ కనుక ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ఈ మాసంలో దాని అనువాదాన్ని, దాని వ్యాఖ్యానాన్ని చదివి అర్థం చేసుకునే ప్రయత్నం చెయ్యాలి. లేదా ఖుర్‌ఆన్ గ్రంథాన్ని విడమర్చి బోధించే సమావేశాలలో హాజరయ్యే ప్రయత్నం చెయ్యాలి. లేదా ఇంటిలోని వారందరూ కలసి కూర్చుని అర్థం చేసుకుంటూ చదివే ప్రయత్నం చెయ్యాలి.

✦ నమాజు చేసిన తరువాత, ఖుర్‌ఆన్ గ్రంథం పారాయణం చేసిన తరువాత, అత్యధికంగా దుఆలు చేసుకోవాలి. అల్లాహ్ అవసరం, ఆయన సహాయం మనిషికి ప్రతి క్షణం ఉంటుంది. ఇహలోకంలోను ఉంటుంది, పరలోకంలోను ఉంటుంది. కనుక ఆయనను ఎక్కువగా వేడుకోవడం, క్షమాభిక్షను కోరటం, ఆయన ప్రసన్నతను కోరటం చాలా అవసరం. అల్లాహ్ అత్యంత కరుణామయుడు, అపార కృపాసాగరుడు. ఆయన తప్పకుండా మన్నిస్తాడు, మనం అడిగింది తప్పకుండా ప్రసాదిస్తాడు.

✦ ఈ మాసంలో అదనపు నమాజులలోని తరావీహ్ నమాజు, ఒక ప్రత్యేక నమాజు. ఆ నమాజు చేసేవారి ఆనందం పట్టలేనిదిగా ఉంటుంది. చాలా మస్జిదులలో తరావీహ్ నమాజు చెయ్యటానికి స్త్రీల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు ఉంటాయి. ఆ అవకాశాన్ని స్త్రీలు పూర్తిగా వినియోగించు కోవాలి. ఎందుకంటే పూర్తి ఖుర్‌ఆన్ గ్రంథాన్ని మంచి ఖిరాత్‌తో ఒకసారి తన చెవులారా వినే అవకాశం, దాని ద్వారా ప్రశాంతత పొందే అవకాశం లభిస్తుంది.

✦ అయితే ఇవన్నీ చెయ్యటానికి మనకు సమయం ఎలా లభిస్తుంది అని చాలామంది స్త్రీలు వాపోతూ ఉంటారు. తాము చక్కగా చెయ్యలేకపోతున్నామని బాధపడుతూ ఉంటారు. ఆ బాధతోనే ఆ మాసం అంతా గడిపేస్తారు. సమయం అనేది, అవకాశం అనేది ఎవరో ఇస్తే మనకు లభించేది ఎంత మాత్రం కాదు. అది తాను స్వయంగా కల్పించుకునేది, తాను స్వయంగా పొందేది.


✦ కనుక ప్రతి స్త్రీ తన సమయాన్ని, తన బాధ్యతలను చక్కగా అర్థం చేసుకోవాలి. వాటిని చక్కగా నిర్వహించాలి. ఎందు కంటే ఉపవాస వ్రతంలో ఉంటూ బాధ్యతలను నిర్వహిం చటం కూడా ఆరాధన క్రిందికే వస్తుంది. దానికి ఆమె సంకల్పానికి అనుగుణంగా ప్రతిఫలమూ లభిస్తుంది. అయితే ఆ బాధ్యతలను నెరవేర్చే సమయంలో వంటా వార్పూ చేసే సమయంలో మధ్యమధ్యన కొద్దికొద్దిపాటి సమయం లభిస్తూ ఉంటుంది. చాలామంది స్త్రీలు ఆ సమయాన్ని వృధా చేస్తూ ఉంటారు. పని పూర్తయిన తరువాత తీరికగా ఆరాధనలు చేసుకుందాము అని అను కుంటారు. అలా కాకుండా మధ్యమధ్యలో లభించే కొద్ది పాటి సమయంలో కూడా ఖుర్‌ఆన్ గ్రంథాన్ని చదువుకో వచ్చు. రెండేసి రకతుల చొప్పున నమాజు చేసుకోవచ్చు లేదా పనులు చేసుకుంటూ తమ సెల్‌ఫోన్ ద్వారా ఖుర్‌ఆన్ పారాయణం వినవచ్చు లేదా నోటితో దైవనామ స్మరణ చేసుకోవచ్చు. దురూద్ పఠించవచ్చు. దుఆలు చేసుకోవచ్చు. ఈ విధంగా ప్రతి క్షణాన్ని వినియోగించు కోవచ్చు. బొట్టు బొట్టు కలిసి సముద్రంగా మారినట్లు ఒక్కొక్క సత్కార్యం కలిసి అసంఖ్యాకమైన సత్కార్యాలుగా మారిపోతాయి. అంతేకాదు, ప్రతి క్షణం ఆ దైవారాధనలోనే మునిగి ఉన్నట్లుగా మన ఖాతాలో వ్రాయబడుతుంది.

✦ ఈ మాసంలో షైతాను బంధింపబడి ఉంటాడు కాబట్టి ఇంటి వాతావరణం కూడా బాగుంటుంది. పిల్లలు తల్లి మాట వినే విధంగా ఉంటారు. కాబట్టి పిల్లల క్రమశిక్షణపై దృష్టిని సారించాలి. దైవాజ్ఞలను వారు అర్థం చేసుకునే విధంగా వారికి బోధిస్తూ ఉండాలి. చిన్న చిన్న పనులు వారితో చేయిస్తూ ఉండాలి. దానిపై వారికి పుణ్యఫలాలు లభిస్తాయని బోధించాలి. దానధర్మాలు, జకాత్ దానాలు పిల్లల ద్వారా ఇచ్చే ప్రయత్నం చెయ్యాలి. వారు దాచుకునే డబ్బులలో నుంచి కూడా కొంత దానం చేయించే ప్రయత్నం చెయ్యాలి.

✦ బంగారు ఆభరణాలు స్త్రీలే ధరిస్తారు కాబట్టి వాటి బరువు కూడా ఎక్కువగా వారికే తెలిసి ఉంటుంది. కాబట్టి చక్కగా వాటినన్నింటినీ తూకం వేసి, ధర కట్టి జకాత్ దానాన్ని చెల్లించాలి. ఒక్కొక్కప్పుడు జకాత్ చెల్లించటానికి డబ్బులు లేని పరిస్థితిలో అందులోనుంచే కొంత బంగారాన్ని అమ్మి అయినా సరే జకాత్ దానాన్ని చెల్లించాలి. ఎందుకంటే జకాత్ విధిగా చెల్లించవలసిన దానం. దాని ద్వారా తన సంపదలో మరింత సమృద్ధి జరుగుతుంది కూడా. ✤

ఆలియా బిన్తె మునీర్ షర్ఫియా

# ఖుర్‌ఆన్, రమజాన్, రోజా



**"పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించిన నెల రమజాను నెల." (2: 185)**

ఖుర్‌ఆన్ అవతరించిన రేయిని 'లైలతుల్ ఖద్ర్' లేదా 'లైలతుమ్ ముబారకహ్' అంటారు. ఈ రేయి వేయి నెలల కంటే ఘనమైనది. ఈ నెలలో ఉపవాసాలు ఎందుకు విధిగావించబడ్డాయి అంటే తద్వారా ఖుర్‌ఆన్ లాంటి మహత్తర గ్రంథం ఎవరిపై అయితే అవతరింప జేయబడిందో వారు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటారని. ఉపవాసాల వల్ల భయభక్తులు జనిస్తాయి. ఈ భయభక్తులు ఖుర్‌ఆన్ ద్వారా మార్గదర్శకత్వం పొందడానికి అత్యంత కీలకమైన షరతు. మానవులపై అల్లాహ్ కురిపించిన వరాలు అనన్యమైనవి. ఈ వరాలన్నింటిలో మహత్తర గ్రంథమైన ఖుర్‌ఆన్ అతి గొప్ప వరం. ఈ ప్రాపంచిక జీవితపు వరాలన్నీ అశాశ్వతమైనవి. కానీ ఖుర్‌ఆన్ గ్రంథం ఎటువంటి గొప్ప వరం అంటే అది మానవులను శాశ్వతమైన వరాలతో నిండిన స్వర్గం వైపునకు తీసుకువెళుతుంది. మానవులు ఈ ప్రపంచంలో కూడబెడుతున్న భాగ్యాలన్నింటికంటే ఈ గ్రంథం గొప్పది.

ఖుర్‌ఆన్ ఎటువంటి మహత్తర వరం అంటే ఏ రోజైతే ముస్లిం సముదాయానికి ఈ వరం గురించిన అవగాహన ఏర్పడుతుందో ఆ రోజు నుంచే ముస్లిం ఉమ్మత్ ప్రయాణం దాని ఉజ్వల భవిష్యత్తు వైపునకు ఆరంభమవుతుంది. ఖుర్‌ఆన్ గొప్పతనానికి ఎన్నో కోణాలు ఉన్నాయి. ఈ వ్యాసంలో ఖుర్‌ఆన్‌కు సంబంధించిన కేవలం మూడు కోణాలు స్పష్టం చేయబడతాయి. ఖుర్‌ఆన్ మూడు విషయాల హామీ ఇస్తుంది-

1) ఖుర్‌ఆన్ ప్రతి ఒక్కరికీ స్వర్గపు మార్గం సూచిస్తుంది. వేలు పట్టుకుని స్వర్గం వైపునకు మార్గనిర్దేశనం చేస్తుంది.

2) ఖుర్‌ఆన్ మానవ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపుతుంది.

3) ముస్లిం ఉమ్మత్ అధోగతికి గురై ఉన్నప్పటికీ ఖుర్‌ఆన్‌లో ముస్లిం ఉమ్మత్‌ను ఉత్థాన స్థాయికి చేర్చే ప్రభావవంతమైన బోధనలు ఉన్నాయి.

ఖుర్‌ఆన్ గ్రంథం గురించి అల్లాహ్ ఇలా ప్రస్తావించాడు: ఖుర్‌ఆన్ గ్రంథం సమస్త మానవాళి కొరకు వారి హృదయాలలో ఉన్న రోగాలను దూరం చేయడానికి అవతరించింది. విశ్వాసుల కొరకు రుజుమార్గం , కారుణ్యంలా అవతరింపజేయబడింది.

**మానవులారా! మీ వద్దకు మీ ప్రభువు తరపు నుండి హితోపదేశం వచ్చేసింది. అది హృదయాల వ్యాధులకు స్వస్థత. దానిని స్వీకరించే వారికి అది మార్గదర్శకత్వం, కారుణ్యం. (యూనుస్: 57)**

ఖుర్‌ఆన్ మనిషి ఆరంభం, అతని పుట్టుక లక్ష్యం తరువాతి పర్యవసానంపై సవివరంగా చర్చిస్తుంది. ఖుర్‌ఆన్ అగోచరాలను

ప్రస్తావిస్తుంది. ఖుర్‌ఆన్ మనిషి మేధస్సును ప్రశాంత పరుస్తుంది. మనిషి స్వభావం ఎటువంటి దైవాన్ని అన్వేషిస్తుందంటే ఆయన కేవలం సర్వ సృష్టికర్త మాత్రమే కాదు విశ్వ ప్రభువు కూడా అయి ఉండాలి. మనిషికి కావలసిన వస్తువులన్నీ పుష్కలంగా అల్లాహ్ ఈ భూభాగంపై సృష్టించాడు. ఇక్కడ మనిషి తాత్కాలిక అవసరాలు మాత్రమే పూర్తి చేసుకోగలడు. కానీ మనిషి కోరికలన్నీ నెరవేరటం ఈ జీవితంలో సాధ్యపడదు. ఈ అనన్యమైన కోరికల పరిపూర్తికై వేరే ప్రపంచం సృష్టించబడింది. దానినే స్వర్గం అంటారు. స్వర్గంలో మనిషికి అతను కోరుకున్నవన్నీ ప్రసాదించ బడతాయి. ఆ స్వర్గంలో మనిషి ఏ కోరికలైతే ప్రపంచంలో పరిపూర్తి కాలేదో అవన్నీ పరిపూర్తి అవుతాయి. తాను ఎప్పటికీ అనారోగ్యం పాలు కాకూడదు, వృద్ధాప్యం రాకూడదు, మరణం సంభవించకూడదు. అతనికి పూర్తిగా న్యాయమే జరగాలి. అతని మనసులో కలిగే ప్రతి కోరిక పరిపూర్తి కావాలని ఆశిస్తాడు. ఈ అనన్యమైన కోరికల పరిపూర్తి కై అల్లాహ్ స్వర్గాన్ని సృష్టించాడు. దాని గురించి ఇలా ప్రస్తావించబడింది:

**అక్కడ మీరు కోరినదల్లా మీకు లభిస్తుంది మీరు ఆశించే ప్రతి వస్తువు మీదవుతుంది.** *(హామీమ్ అస్సజ్దహ్:32)*

సౌభాగ్యవంతులైన మనుషుల కొరకు పరలోక జీవితంలో స్వర్గం సృష్టించబడినట్టు, దౌర్భాగ్యుల కొరకు నరకం సృష్టించబడింది. అది అతి చెడ్డ నివాసం, అక్కడి శిక్షలు వర్ణనాతీతం. ప్రాపంచిక జీవితపు వ్యవధి అతి స్వల్పం. ఇక్కడ ప్రతి మనిషి పరీక్షింప బడుతున్నాడు. కానీ దీని ప్రతిఫలం అనంతమైనది.

**ప్రవక్తా ఇలా అను! అల్లాహ్ తన అనుగ్రహం వల్ల, తన కారుణ్యం వల్ల దానిని (ఖుర్‌ఆన్‌ను) పంపాడు. దానికి ప్రజలు సంబర పడాలి. ప్రజలు కూడబెట్టే వాటన్నింటి కంటే అది ఉత్తమమైనది.** *(యూనుస్: 58)*

ప్రాపంచిక జీవితంలో ప్రజలు సిరి సంపదలు, పేరు ప్రఖ్యాతులు, అధికారాల వెంటపడతారు, అయితే ఖుర్‌ఆన్ వీటన్నింటి కంటే అత్యుత్తమమైనది. అందుకే ఖుర్‌ఆన్ గ్రంథాన్ని అనుసరించిన తరుణంలో కేవలం పరలోకపు శాశ్వత స్వర్గం మాత్రమే కాదు, ఈ మహత్తర గ్రంథం పుణ్యమా అని ఇహలోకంలోని అధికారం కూడా దొరుకుతుంది. పరలోకంపై దృష్టి సారిస్తే ఇహలోకం కూడా మన కాళ్ళ దగ్గరకు వస్తుంది. కానీ కేవలం ఇహలోకాన్ని ఆశించేవారి కొరకు పరలోకంలో పరాభవం తప్పదు.

ఖుర్‌ఆన్ అల్లాహ్ దాసులను స్వర్గం వైపునకు మార్గదర్శనం చేస్తూనే వారి ప్రాపంచిక జీవితాన్ని కూడా వరాలతో నింపివేస్తుంది. మనిషి స్వభావం సృష్టికర్త ఇష్టానుసారంగా తీర్చిదిద్దబడింది.

**కనుక (ప్రవక్తా !, ప్రవక్త అనుచరులారా! ) ఏకాగ్రచిత్తంతో మీ ముఖాన్ని ఈ ధర్మం దిశలో స్థిరంగా నిలపండి. అల్లాహ్ మానవులను ఏ స్వభావం ఆధారంగా సృష్టించాడో దానిపై స్థిరంగా ఉండండి. అల్లాహ్ సృజించిన స్వరూప స్వభావాలు మార్చటానికి శక్యం కానివి. ఇదే సవ్యమైన, తిన్నని ధర్మ మార్గం. కానీ చాలా మందికి తెలియదు.** *(అర్ రూమ్: 30)*

ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇష్టయిష్టాలు ఆదేశాల రూపంలో ప్రస్తావించబడ్డాయి. ఇవి ఎటువంటి ఆదేశాలు అంటే మనిషి వ్యక్తిగత జీవితం, సామాజిక జీవితం, రాజకీయం, ఆర్థిక జీవితాన్ని అత్యుత్తమ రీతిలో తీర్చిదిద్దే ఒక సత్ సమాజాన్ని నెలకొల్పుతాయి. ఏ విధంగానైతే ఖుర్‌ఆన్ మన కొరకు పరలోక సాఫల్యపు హామీ ఇస్తుందో, అదే విధంగా మానవ జీవితానికి సంబంధించిన సమస్యలన్నింటికీ పరిష్కారం కూడా చూపుతుంది.

వ్యభిచారం చెడు మార్గం అయినప్పుడు దాని పర్యవసానం కూడా చెడుగానే ఉంటుంది. ఈ ఒక్క ఆదేశాన్ని ఆచరించకపోవడంతో నేడు అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయి. దాంపత్య జీవితంలో వ్యభిచారం కారణంగా అపనమ్మకం అనే విష బీజం నాటుకుపోతుంది. ఒక రిపోర్టు ప్రకారం భారతదేశంలో హత్యలకు ప్రధాన కారణం వివాహేతర సంబంధాలు అని తేలింది.

ఖుర్‌ఆన్ ఆర్థిక సమస్యలను జకాత్ విధానం ద్వారా పరిష్కరించింది. ఒకవేళ జకాత్ పూర్తిగా సరైన లెక్కలతో చెల్లిస్తే ముస్లింలలో ఏ ఒక్క వ్యక్తి కూడా బీదవాడిగా ఉండడు. ఎంత మేరకు అయితే జకాత్ వ్యవస్థ ముస్లిం సమాజంలో ఉందో దాని కారణంగా ఏ అభివృద్ధిని అయితే మనం చూస్తామో అది ముస్లిమేతర సమాజాల్లో కానరాదు. పేదరికం ప్రస్తుతం ఒక అంతర్జాతీయ సమస్య. తత్కారణంగా మనుష్యుల ఒక పెద్ద సమూహం ఆకలి దప్పికలు, అనారోగ్యం, అజ్ఞానానికి గురై ఉంది. ప్రస్తుతం జకాత్‌కు బదులు వడ్డీ వ్యవస్థ చెలామణిలో ఉంది. తద్వారా ధనవంతుడు అత్యంత ధనవంతునిగా మారుతున్నాడు, బీదవాడు కటిక దారిద్ర్యంలోకి జారుకుంటున్నాడు. ముస్లిం దేశాలు ఇస్లామీయ ఆదేశాలను సామూహికంగా అమలుపరచి ఆచరణకు యోగ్యమైన దానికి ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థను అందరి ముందు ఉంచడం అత్యవసరం. అల్లాహ్‌పై నమ్మకం, భరోసా కలిగి ముస్లింలు పరిస్థితుల ప్రభావంతో ఆత్మహత్యలకు పాల్పడరు. దీనికి భిన్నంగా ముస్లిమేతర సమాజంలో ఆత్మహత్యల ధోరణి అత్యంత అధికంగా ఉంది. ప్రజలు చిన్న చిన్న సమస్యలకు కూడా తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడతారు. భారతదేశంలో ఆడపిల్లల పుట్టుకను ఆపదలా భావిస్తారు. గర్భంలో ఉన్నప్పుడే వారిని హతమారుస్తారు. దీనికి భిన్నంగా ఇస్లామీయ బోధనల ప్రభావంతో ముస్లింల

ఇళ్లలో ఆడపిల్లను కారుణ్యంగా భావిస్తారు. ఇవి కొన్ని ఉదాహరణలు. వీటి ద్వారా బోధపడేదేమిటంటే ఖుర్‌ఆన్ సమస్త మానవాళి సమస్యలను పరిష్కరిస్తుంది.

3- ఖుర్‌ఆన్ ముస్లిం ఉమ్మత్‌ను పతనం నుంచి ఉత్థాన స్థాయికి చేర్చగలుగుతుంది. ఖుర్‌ఆన్ ముస్లింలకు ఒక గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించింది. అదేమిటంటే అల్లాహ్ దాసులకు అల్లాహ్ సందేశాన్ని చేరవేయడం. ఇదే లక్ష్యం ఉమ్మత్‌ను ఉత్థాన స్థాయికి చేరుస్తుంది. ఖుర్‌ఆన్ అవతరణ మొదలయినప్పుడు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగానే ఉన్నారు. 23 సంవత్సరాల కాలవ్యవధి ముగుస్తున్నప్పుడు ఇస్లాం అరబ్ దేశంలో ఒక గొప్ప శక్తిగా ఎదిగింది. తదుపరి 12 సంవత్సరాల కాలంలో హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలంలో రోమ్, ఈరాన్, ఈజిప్ట్, ఇరాక్, సిరియా, అఫ్గానిస్తాన్, సింధు ప్రాంతాల వరకు విజయ పతాకాన్ని ఎగురవేశారు.

ముస్లింల పతనం భావ దారిద్ర్యం ద్వారా మొదలయ్యింది. తదుపరి ముస్లిం అధికారులు షరీఅత్ లక్ష్యాలను పక్కనపెట్టి విలాసవంతమైన జీవితాన్ని లక్ష్యంగా మార్చుకున్నారు. సలహా సంప్రదింపులను పక్కనపెట్టి నిరంకుశ ధోరణిని ఎంచుకున్నారు. మరొకవైపు ముస్లిం రాజ్యాలు విద్య, పరిశోధనలను పక్కన పడేశాయి. సైన్స్ ఫీల్డ్‌ను యూదులు క్రైస్తవుల కొరకు వదిలివేశాయి. ఈ విధంగా ముస్లింలు వనరులు కలిగి ఉండి కూడా ఆర్థికంగా, సైనిక పరంగా, రాజకీయపరంగా అంతర్జాతీయ శక్తులకు బానిసలుగా మారారు.


ప్రతి యుగంలో సత్యాన్వేషకులు కానవస్తారు. కానీ వారు జాతి గర్వం, ద్వేషాలకు లోనై ఇస్లాంను వ్యతిరేకిస్తారు. కానీ ఎప్పుడైతే ఖుర్‌ఆన్ వాక్యాలు వారి హృదయాలను కరిగిస్తాయో జాతి గర్వం అంతమైపోతుంది.

హృదయాలను కరిగించే, వాటిని మంత్రముగ్దుల్ని చేసే ప్రభావం కేవలం అల్లాహ్ వాక్యాలలో మాత్రమే ఉంటుంది. ప్రపంచంలో కేవలం ముస్లిం ఉమ్మత్ వద్ద మాత్రమే అల్లాహ్ వాక్యాలు భద్రంగా ఉన్నాయి. నేడు ప్రపంచంలో ఇతర మతాలను అవలంబించేవారు. మార్గభ్రష్టత్వానికి గురవుతూ ఉంటారు. ముస్లిం ఉమ్మత్‌పై అల్లాహ్ కారుణ్యం ఏమిటంటే వారి వద్ద అల్లాహ్ చిట్టచివరి గ్రంథం ఖుర్‌ఆన్ ఉంది. ఆ కారుణ్యంతోనే ముస్లిం ఉమ్మత్ మాటిమాటికి తమ వాస్తవికత వైపునకు మరలుతుంది.

✤

With best compliments from
Hussain PUBLISHERS
హుసైన్ పబ్లిషర్స్
డిస్ట్రిబ్యూటర్స్ & రీసెల్లర్స్
సోమాజిగూడ, హైదరాబాద్

# ఖుర్ఆన్ అందరి కోసం



పర్వీన్ సుల్తాన, విజయవాడ

"మానవులారా! మీ వద్దకు మీ ప్రభువు తరపు నుండి హితోపదేశం వచ్చేసింది. అది హృదయాల వ్యాధులకు స్వస్థత. దానిని స్వీకరించే వారికి అది మార్గదర్శకత్వం, కారుణ్యం."

(దివ్య ఖుర్ఆన్ 10: 57)

- ఇహలోకపు భోగభాగ్యాలన్నిటికంటే విలువైనది ఖుర్ఆన్ గ్రంథం.
- ప్రపంచానికి ఎన్నో అద్భుతాలు చూపించేది దివ్య ఖుర్ఆన్.
- మానవాళికి మార్గనిర్దేశనం చేసేది ఈ ఖుర్ఆన్.
- విశ్వంలోని సంపదలన్నింటికంటే అమూల్యం ఖుర్ఆన్ గ్రంథం.
- అసాధారణమైన, అనుపమమైన గ్రంథం దివ్యగ్రంథం.
- మనిషిలో మానవత్వం పెంపొందించేది ఖుర్ఆన్.
- ఇహపరలోకాల సాఫల్యం కోసం మార్గదర్శకం ఈ గ్రంథం.
- మౌలిక విషయాలపై, స్థూలమైన అవగాహన కలిగించేది ఈ ఖుర్ఆన్ గ్రంథం.
- జ్యోతిర్మయ గ్రంథమిది!
- హృదయపూర్వకంగా దీనిని అవలంబించేవారికి ఈ ఖుర్ఆన్ మోక్షప్రదాయిని.

దివ్య ఖురాన్ మానవుల పాలిట పెద్ద అనుగ్రహం, ప్రపంచంలోని మరే అనుగ్రహం దీనితో సరితూగదు. సభ్యతా సంస్కారాలు, గౌరవోన్నతులు, నీతి నడవడికలు నేర్పించేది ఈ ఖుర్ఆన్. సర్వలోకాల సృష్టికర్త, మానవాళి కోసం పంపించిన గ్రంథం ఇది. ఖుర్ఆన్ మానవత్వపు అప్పగింత, దివ్య ఖుర్ఆన్ కేవలం ముస్లింల గ్రంథం అనడం సరైంది కాదు. ఖుర్ఆన్ అంటేనే ఎక్కువగా చదవబడే గ్రంథం. అన్ని ఆకాశ గ్రంథాలలో ఖుర్ఆన్ చివరి గ్రంథం. దీనిని చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్(స)పై తన నలభై సంవత్సరాల వయసులో అల్లాహ్ (జిబ్రయీల్) దైవదూత ద్వారా అవతరింపజేశాడు. ఇది సందర్భానుసారంగా కొద్దికొద్దిగా ఇరవై మూడు సంవత్సరాల వ్యవధిలో అవతరించింది. మొత్తం ప్రపంచంలో ఖుర్ఆన్ ఒకే రూపంలో ఉంది. అందులో ఏ రకమైన మార్పులు, చేర్పులు చేయడం అసాధ్యం. మానవ పుట్టుక, మానవ సృష్టి గురించి ఈ గ్రంథంలో విశదీకరించ బడింది. ఖుర్ఆన్ ఒక సైన్స్ గ్రంథం కానప్పటికీ శాస్త్రీయ యథార్థాల గురించి అందులో చెప్పటం జరిగింది. ఏ విషయం గురించైతే ఈ గ్రంథంలో ఆదేశించడం జరిగిందో లేదా రద్దు చేయబడిందో దానికి సంబంధించిన శాస్త్రీయమైన ఆధారాలు కూడా ఇవ్వబడ్డాయి. అందులో అనుమానాలకు, మూఢనమ్మ కాలకు, అంధానుసరణకు ఎలాంటి తావులేదు.

మనిషి జీవితాన్ని ప్రభావితం చేసేది ఆలోచన. ఆలోచన సరైనది అయితే మనిషి జీవితం సరైనదిగా ఉంటుంది. దివ్య ఖుర్‌ఆన్ మనిషి ఆలోచనలలో మంచి మార్పు తీసుకువస్తుంది. ఆలోచనలో మార్పు వల్లనే ఒక సత్సమాజం తయారవుతుంది. ప్రపంచ మానవాళికి ప్రళయం వరకు కావలసిన సమస్తమూ ఇందులో పొందుపరచబడి ఉన్నాయి. ప్రపంచంలో ప్రతి పుస్తకంపై రచయిత పేరు ఉంటుంది. కానీ ఈ దివ్యగ్రంథంలో రచయిత పేరు ఉండదు, దీని రచయిత అల్లాహ్ మాత్రమే. ఎవరైతే ఈ గ్రంథాన్ని చిత్తశుద్ధితో చదువుతారో వారు తప్పక ప్రభావితులవుతారు. దానిపై చింతన చేసిన వారు అసలు సిసలైన తాత్వికులుగా, సంఘ సంస్కర్తలుగా, ఉన్నత విలువలు గల రాజకీయ నాయకులుగా మారిపోతారు. సమస్య ఏదయినా అది అవినీతి అయినా, యుద్ధాలు, దోపిడీలు, కుటుంబాల విచ్ఛిత్తి అయినా, పర్యావరణ వినాశనాలు అయినా, ఆందోళనలు, ఉద్రిక్త వాతావరణాలు, మనిషిని పట్టిపీడిస్తున్న అనేక సమస్యలు.. వీటన్నింటికీ పరిష్కారాలు చూపేది కేవలం దివ్య గ్రంథం మాత్రమే. శాంతి స్థాపన, ప్రశాంతపూరితమైన వాతా వరణం, అభివృద్ధి, సంతానానికి మంచి విద్యాబుద్ధులు నేర్పటం, సత్సంబంధాలు కలిగిన సమాజం నైతిక విలువలు, క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ- ఇలా ఎన్నో విషయాల ప్రస్తావన ఈ దివ్యగ్రంథంలో ఉంది. ఖుర్‌ఆన్ సందేశం ఒక జాతి వారికో, తెగ వారికో, ఒక ప్రాంతం వారికో, ఒక మతం వారి కోసమో కాదు, ఇది సర్వ మానవాళి కోసం దీని సందేశం అని ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల తెలపటం జరిగింది.

**"ఈ గ్రంథం మానవులందరికీ మార్గదర్శకం" (2: 185)**

**"దైవభీతి కలవారికి ఈ గ్రంథం మార్గదర్శకం" (2: 2)**

**"మేము ఈ ఖుర్‌ఆన్ భాగాల అవతరణా క్రమంలో అవత రింపజేస్తున్నటువంటి ప్రతి భాగమూ విశ్వాసులకు స్వస్థత కారుణ్యమూను. కాని దుర్మార్గులకు అది నష్టాన్ని తప్ప మరి దేనినీ పెంచదు." (17: 82)**

## ప్రపంచంలో న్యాయం స్థాపించబడాలనేది ఖుర్‌ఆన్ లక్ష్యం

వ్యక్తిగతంగా మనిషికి న్యాయం జరగాలి, కుటుంబ పరంగా న్యాయం జరగాలి. సమాజంలో, ప్రభుత్వ స్థాయిలో, రాజకీయ నాయకులలో, సంఘ సంస్కర్తలలో న్యాయం ఉండాలి. న్యాయం అనే అంశం ఒక ప్రాంతానికి, జాతికి, తెగకు సంబంధించిన అంశం కాదు. దీని గురించి ఖుర్‌ఆన్ గ్రంథంలో

**"విశ్వసించిన ప్రజలారా! న్యాయధ్వజవాహకులుగా నిలబడండి. అల్లాహ్ కొరకు సాక్షులుగా ఉండండి. మీ న్యాయం, మీ సాక్ష్యం, మీకు, మీ తల్లిదండ్రులకూ, మీ బంధువులకూ ఎంత హాని కలిగించినా సరే, కక్షిదారులు భాగ్యవంతులయినా, నిరుపేదల యినా అల్లాహ్ వారి శ్రేయస్సును మీ కంటే ఎక్కువగా కాంక్షిస్తాడు. కనుక మీ మనోవాంఛలను అనుసరిస్తూ న్యాయం నుండి వైదొలగకండి. మీరు గనక సాక్ష్యాన్ని వక్రీకరిస్తే, న్యాయాన్ని దాటవేస్తే బాగా తెలుసుకోండి. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు అని." (4: 135)**

సమానత్వం : సమానత్వమనేది మన నైజంలోనే ఉంది. కులం, మతం, భాష, ధనిక, పేద తారతమ్యాలను ఖుర్‌ఆన్ ఖండిస్తుంది. సమానత్వానికి నిదర్శనం నమాజ్‌లో తారతమ్యం లేకుండా ఒకరి భుజానికి ఆనుకుని మరొకరు నిలబడి నమాజ్ ఆచరించటం, వారు రాజు అయినా, పేద అయినా. ఇలాంటి అద్భుతమైన తారతమ్యంలేని సిస్టమ్‌ను ఖుర్‌ఆన్ తెలుపుతుంది.

**"మానవులారా మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించి దాన్నుంచే దాని జతను కూడా సృష్టించి, ఆ ఇద్దరి ద్వారా ఎంతో మంది స్త్రీ పురుషులను వ్యాపింపజేసిన మీ ప్రభువుకు భయపడండి" (4: 1)**

ఈ వాక్యం ద్వారా ప్రపంచ మానవులందరూ సమాన మేనని తెలుపుతుంది ఖుర్‌ఆన్. అంతేగాక చివరి ప్రవక్త (స) వారు ఇలా తెలి పారు: "తెల్లవారిపై నల్లవారికి గానీ, నల్లవారిపై తెల్ల వారికి



గానీ ఎలాంటి ఆధిపత్యం లేదు'' అని.

**మత స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ:** ప్రపంచంలో ఖుర్‌ఆన్ ద్వారా ఇస్లాం ధర్మం మంచి మాట ద్వారా ప్రవక్త(స), వారి అనుచరుల ఆచరణాత్మక జీవిత విధానం ద్వారా మాత్రమే ఇస్లాం వ్యాపించిందిగానీ, కత్తి ద్వారా, ఖడ్గం ద్వారా వ్యాపించలేదు. దీని గురించి ఖుర్‌ఆన్‌లో ఇలా చెప్పబడింది:

**"ధర్మం విషయంలో బలవంతం ఏమీ లేదు" (2: 256)**

ఇతరుల మత స్వేచ్ఛను, భావ ప్రకటనా స్వేచ్ఛను హరించకూడదని, ఇతరుల ఆరాధ్య దైవాలను దూషించకూడదని కూడా ఖుర్‌ఆన్‌లో తాకీదు చేయడం జరిగింది.

**ధనిక పేద తారతమ్యం :** ఈ తారతమ్యం రూపుమాపడానికి ఖుర్‌ఆన్ జకాత్ అనే అద్భుతమైన సిస్టమ్‌ను ప్రసాదించింది.

**"నమాజ్‌ను నెలకొల్పండి, జకాత్‌ను ఇవ్వండి" (2: 43)**

**"వారు నమాజును స్థాపిస్తారు, మేము ప్రసాదించిన దానిలో నుండి మా మార్గంలో ఖర్చు చేస్తారు." (2: 4)**

**"వారి సంపదలో అడిగే అభాగ్య జీవులకూ, (స్వాభిమానం చేత) అడగని వంచితులకూ హక్కు ఉంటుంది." (70: 24,25)**

ప్రపంచానికి వెన్నెముక ఆర్థిక వ్యవస్థ. ప్రతి వ్యక్తి ధనార్జనను కోరుకుంటాడు. ధనాన్ని సంపాదించవచ్చు. కష్ట ఫలాలను పొందవచ్చు. అయితే సంపాదన ధర్మసమ్మతమయి ఉండాలి. అధర్మం నుండి దూరంగా ఉండాలి. ఆర్థికంగా పుంజుకున్న వ్యక్తి సంపాదనపై బీదలు, బంధువులు, అగత్యపరులు, అనాథలు, అవసరార్థులకు హక్కు ఉంది. రెండున్నర శాతం తన సంపాదనలో ప్రతి ఏటా విధిగా వీరి కోసం వెచ్చించాలి. దాంతోపాటు దానధర్మాలు కూడా. ఇలాంటి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే సిస్టమ్ ఖుర్‌ఆన్ తెలిపింది.

ప్రేమ, ఆప్యాయతలను సూచిస్తుంది ఇస్లామ్. నీ పొరుగు వారిని ప్రేమించు. వారికి సహాయపడుతూ ఉండు. చెడు కనబడితే త్రుంచి వేయి. మంచీ చెడు ఒకటి కావు. కానీ నీవు చెడును శ్రేష్ఠమైన మంచి ద్వారా తొలగించు అని ప్రపంచ మానవులకు మంచిని బోధించింది ఖుర్‌ఆన్.

**ఇతరుల హాని గురించి :** ఇతరులకు హాని తలపెట్టకూడదు. అల్లర్లు, అరాచకాలు, విధ్వంసాలకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తోంది ఖుర్‌ఆన్.




మీ వైఖరి ద్వారా కానీ, మీ చేతల ద్వారా కానీ మీ పొరుగు వారికి బాధ కలిగితే అతను విశ్వాసి కాడు అని ప్రవక్త(స) వారు తెలిపారు.

### మహిళలు

మహిళల గురించి ఖుర్‌ఆన్ ఇలా తెలుపుతుంది: "వారిలో ఎవడికైనా కూతురు పుట్టినదనే శుభవార్తను అందజేస్తే అతడి ముఖంలో నల్లని ఛాయలు ఆవరిస్తాయి. అతడు లోలోన కుమిలిపోతాడు. ఈ దుర్వార్త విన్న తర్వాత ఇక లోకులకు ఎలా ముఖం చూపాలి అని నక్కి నక్కి తిరుగుతుంటాడు. అవమానాన్ని భరిస్తూ కూతుర్ని ఇంట్లో ఉంచుకోవాలా లేక ఆమెను మట్టిలో పాతిపెట్టాలా? అని ఆలోచిస్తాడు. చూడు! వారు దేవుని విషయంలో చేసే నిర్ణయాలు ఎంత దుష్టమైనవో." (16: 58,59)

ప్రవక్త(స) ఇలా తెలిపారు : "ముగ్గురు కూతుళ్ళు కలిగి, వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పించి వివాహం చేసినవారు స్వర్గంలో నాతోపాటు ఉంటారు".

### అశ్లీలం

అశ్లీలం, వ్యభిచారం గురించి ఖుర్‌ఆన్ గట్టిగా వారించింది. నేడు సమాజంలో అనేక కుటుంబాలు ఈ వ్యభిచారం వలన ఛిన్నాభిన్నమయిపోతున్నాయి. ఇంకా ఎంతో మంది ఈ నరక కూపంలో కూరుకుపోతున్నారు. ఇలాంటి చెడును ఖుర్‌ఆన్ సమూలంగా రూపుమాపాలని ఆదేశిస్తుంది.

"వ్యభిచారం దరిదాపులకు కూడా పోకూడదు సుమా! ఎందుకంటే అది నీతిబాహ్యమైన చేష్ట, మహా చెడ్డ మార్గం" (17: 32)

ఖుర్‌ఆన్ ప్రతి వ్యక్తికి విజయవంతమైన, సంతృప్తికరమైన, ఇహపరలోకాల సాఫల్యం గల జీవితం అందిస్తానంటుంది. దానికి ప్రతిగా ప్రతి వ్యక్తి బాధ్యత ఏమిటంటే పెద్దలను గౌరవించాలి, తల్లిదండ్రులను ఆదరించాలి. నిజ దైవాన్ని ఆరాధించాలి. పిల్లలను ప్రేమించాలి. బంధువులు, ఇరుగు పొరుగువారి హక్కులను నెరవేర్చాలి. భార్య భర్త హక్కు, భర్త భార్య హక్కు, తల్లిదండ్రులు సంతానం హక్కు, సంతానం తల్లిదండ్రుల హక్కులను నెరవేర్చాలి. మానవ ప్రగతికి ఈ ఖుర్‌ఆన్ గ్రంథం దోహదపడుతుంది. మన లోగిళ్ళు ఖుర్‌ఆన్ భావకుసుమాలతో సుగంధ భరితం అవ్వాలని ఆ దైవాన్ని వేడుకుందాం... ఆమీన్

✤




షేక్ అబ్దుల్ బాసిత్

# రమజాన్ ఉపవాసాలు



**ప్రాణం ఉన్న ప్రతీ జీవి** మరణించక తప్పదు. ఇది జగమెరిగిన సత్యం. ఈ చావు పుట్టుకల నడుమ జీవిత మర్మాన్ని శాస్త్రీయంగా, సవివరంగా వివరించిన గ్రంథం ఖుర్‌ఆన్. దీని అవతరణ ప్రారంభం అయిన మాసం రమజాన్ మాసం.

పవిత్ర ఖురాన్ అవతరించిన మాసం రమజాన్ మాసం. ఇది మానవులందరికీ మార్గదర్శకం. ఇది సత్యాసత్యాలను ధర్మాధర్మాలను సవివరంగా విడమర్చి చెప్పిన గ్రంథం. కనుక ఈ మాసాన్ని పొందిన ప్రతి విశ్వాసి తప్పనిసరిగా నెల రోజులు ఉపవాసం పాటించాలి.

ఇక్కడ ఒక అనుమానం వస్తుంది. ఖురాన్ గ్రంథం అవతరణకు-ఉపవాసాలకు సంబంధం ఏమిటి? అని, దానికి సమాధానం ఖురాన్ ఇలా చెబుతుంది.

**"విశ్వసించిన ఓ మానవులారా! మీపై ఉపవాసాలు విధిగా చేయబడ్డాయి. ఏ విధంగా మీకు పూర్వ ప్రవక్తలను అనుసరించేవారిపై తప్పనిసరిగా చేయబడ్డాయో. తద్వారా మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది."** ***(అల్ బఖర : 183)***

అంటే సూర్యోదయం మొదలు సూర్యాస్తమయం వరకు ఏమీ తినకుండా, ఏమీ త్రాగకుండా కనీసం నోట్లో ఉమ్మిని కూడా మ్రింగకుండా పాటించే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం దైవభీతి జనింపచేయడం.

ఇక్కడ కొందరు మేధావులకు "పిచ్చి కాకపోతే ఏమిటి? కడుపు మాడ్చుకుంటే దైవభీతి ఎలా జనిస్తుంది" అనే సందేహం కలుగుతుంది.

ఇస్లాం ధర్మంలో ఉపవాసాలు పాటిస్తున్నప్పుడు ముఖ్యంగా రమజాన్ ఉపవాసాల్లో ఎంత ఆకలి వేసినా, ఎంతగా దాహం వేసినా నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ముందు వరకు ఏదీ తినరు, తాగరు. చాటుగా వెళ్లి ఎవరూ చూడకుండా తాగొచ్చు, తినొచ్చు. కానీ ఎవరు చూసినా చూడక పోయినా పైవాడు చూస్తున్నాడు అన్న భయంతో మనిషి ఏమీ తినడు, ఏమీ తాగడు. కనీసం నోట్లో ఉన్న ఉమ్మిని కూడా మ్రింగడు.

అసలు ఈ ఉపవాసాల ఉద్దేశం మనిషిని మనీషిగా, మంచి మానవతా విలువలు కలిగిన మహనీయునిగా మలచడమే.

ఉపవాసాలను అరబీ భాషలో "సౌమ్" అంటారు.

సౌమ్ అంటే 'ఆగిపోవటం', 'నిలిచిపోవడం,' 'కాల్చివేయడం' అని అర్థం.

మనిషి తనలోని సకల చెడులను దహించి వేయడం కోసం ఉపవాసాలు పాటించాలి.

సృష్టికర్త అయిన అల్లాహ్ ఏ ఏ చెడుల నుంచి నిలిచి పొమ్మన్నాడో వాటిని చేయకుండా నిలిచి పోవడమే అసలు ఉపవాసం.

అలా చెడు అలవాట్ల నుంచి, అధర్మ పనుల నుండి నిలిచి పోకపోతే ఆ ఉపవాసాలు వ్యర్థమే.

“ఎవరైతే ఉపవాసం పాటిస్తూ, అబద్ధం ఆడటం, అబద్ధం ఆచరించడం మానుకోరో అటువంటి వాడు ఆకలిదప్పులతో పడుండటం పట్ల అల్లాహ్‌కు ఏ మాత్రం ఆసక్తి లేదు” అని ప్రవక్త ముహమ్మద్ (స) సెలవిచ్చారు.

రోజా డాలు వంటిది. మీలో ఎవరయినా, రోజా పాటిస్తున్నట్లయితే, ఆ దినాన నోటితో అశ్లీలమయిన పలుకులు పలకరాదు. అల్లరి పనులు చెయ్యరాదు, ఇతరులెవరయినా తిట్టినా, జగడానికి దిగినా, ‘నేను రోజా పాటిస్తున్నాను’ అనాల”ని మహాప్రవక్త (సఅసం) ఉపదేశించారు.

అంటే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం సకల చెడుల నుంచి దూరంగా ఉంచి మనిషిని మంచి వాడిగా మలచడమే.

“ఇది సహనం వహించవలసిన మాసం. సహనానికి ప్రతిఫలం స్వర్గం” అని అన్నారు ప్రవక్త ముహమ్మద్ (స).

సహనం అంటే కష్టాలు బాధలు వచ్చినప్పుడు ఓర్పు వహించటం మాత్రమే కాదు. అధర్మం, అన్యాయం, అక్రమ పనుల ద్వారా జీవితాన్ని ఎంజాయ్ చేయవచ్చు కానీ, దైవభీతితో వాటికి దూరంగా ఉండటం కూడా సహనమే.

ఎలాగైతే కళ్ళెదుటే పంచభక్ష్య భోజనము, చల్లని నీరు ఉన్నా, ఎవరూ చూసేవారు లేకపోయినా, నిర్ణీత సమయం వరకు గుక్కెడు నీళ్లు తాగకుండా ఉండే శిక్షణ “రోజా” మనకు నేర్పుతుంది. రమజాన్ ఉపవాసాలు ఈ విధంగా ఒక వైపు చెడులు లేని సత్ సమాజ నిర్మాణం గావిస్తూనే మరో వైపు శ్రీమంతులు సైతం ఉపవాసాలు పాటించి, ఆకలి బాధ అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుంటారు. ఆకలితో అలమటించే నిరుపేదలను ఆదుకునే గుణం అలవడు తుంది. తద్వారా సమాజంలో ఒకరి పట్ల ఒకరికి సహాయ సహకా రాలు అందించే గుణం, ప్రేమ అనురాగాలు ఆప్యాయత అనుబంధాలు బలపడతాయి.

సమాజంలో సోదరభావం, సౌభ్రాతృత్వం ఏర్పడతాయి.

ఉపవాసాలు అనారోగ్యాన్ని దరిచేరనివ్వవు. వారంలో రెండు రోజులు రమజాన్ ఉపవాసాల్లా ఉపవాసాలు పాటిస్తే 60 సంవత్సరాల వయసులో కూడా 16 సంవత్సరాల యువకుడిలా ఆరోగ్యంగా ఉంటారని చికాగో యూనివర్సిటీ తన పరిశోధనలో తెలిపింది.

ఇలా ఈ రమజాన్ ఉపవాసాలు మనిషిని మంచి వాడిగా, దైవభీతి పరుడిగా, సమాజ హితం కోరే మనసున్న మానవుడిగా, ఆరోగ్యవంతుడిగా మారుస్తాయి.


ఇక ఆలస్యం దేనికి, సంకల్పం చేసుకోండి, రమజాన్ ఉపవాసాలు పాటిస్తూ, మంచి మనిషిగా దైవానుగ్రహం పొందడానికి నేను సైతం సిద్ధం అని. ✤

ఎవరైతే తన సోదరుని అవసరాన్ని తీరుస్తారో, అల్లాహ్ అతని అవసరాన్ని తీరుస్తాడు.
(మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)

جماعت اسلامی ہند

JAMAAT-E-ISLAMI HIND CHANDRAYANGUTTA, HYD.
Masjid-e-Zul Jalal, Gulshan-e-Iqbal Colony,
Hyderabad-T.S.
Contact Nos.:
9618366586, 9399907243, 9346674302
Email: jihcgutta@gmail.com Website: www.jihts.org

# ఘనమైన రేయి ఏమిటో మీకు తెలుసా?



ముహమ్మద్ హారూన్ అహ్మద్ ఖాన్

**రమజాన్ నెల** పరమ పవిత్రమైనది, అత్యంత శుభప్రదమైనదని మనందరికీ తెలుసు. అయితే ఈ నెల చివరి పది రోజులకు మరో ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే, ఈ నెల చివరి దశకంలో వేయి నెలలకన్నా విలువైన ఒక మహా రాత్రి ఉంది. 'ఏతెకాఫ్'' అనే ప్రత్యేక ఆరాధన కూడా ఈ చివరి పది రోజుల్లోనే ఆచరిస్తారు. 'ఈ ఘనమైన రాత్రిని' గురించి దైవం అల్ ఖద్ర్ సూరాలో ప్రత్యేకంగా ప్రస్తావించాడు. ''మేము దీని (ఖుర్ఆన్)ని ఘనమైన రాత్రియందు అవతరింపజేశాము. ఆ ఘనమైన రాత్రి ఏమిటో మీకు తెలుసా? ఆ ఘనమైన రాత్రి వెయ్యి నెలలకంటే కూడా ఎంతో శ్రేష్ఠమైనది. ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతి ఆజ్ఞను తీసుకుని అవతరిస్తారు. ఆ రాత్రి అంతా తెల్లవారే వరకు పూర్తిగా శాంతిశ్రేయాలే అవతరిస్తూ ఉంటాయి. (అల్ ఖద్ర్ 97: 1-5)

''పవిత్ర ఖుర్ఆన్ అవతరించిన నెల రమజాన్ నెల. మానవులందరికీ (ఆ గ్రంథం) మార్గదర్శకం, రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి.'' (2: 185)

మరొక చోట ఇలా సెలవీయబడింది: కనుక ఇక నుండి రమజాన్ నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి.

మానవ జాతికి రుజుమార్గం చూపి, వారి ఇహ పర సాఫల్యానికి దిక్సూచిగా నిలిచే మహత్తర మార్గదర్శిని రమజాన్ నెలలో, ప్రత్యేకించి చివరిభాగంలోని 'లైలతుల్ ఖద్ర్'లో అవతరించింది కాబట్టే ఈ రాత్రికి ఇంతటి ప్రాముఖ్యత, విశిష్టత ఏర్పడింది. ఈ ఒక్క రాత్రి చేసే ఆరాధన వెయ్యి నెలలకన్నా ఎక్కువగా చేసిన ఆరాధనలతో సమానమంటే దీని ప్రాశస్త్యాన్ని అర్థం చేసుకోవచ్చు. అందుకే రమజాన్ చివరి రాత్రుల్లో ఆరాధనలు అధికంగా చెయ్యాలి. ఇందులోనే శుభరాత్రి ఉంది. కనుక దాన్ని అన్వేషించాలని ప్రవక్త మహనీయులు ఉపదేశించారు. అయితే ఆ శుభరాత్రి ఫలానా రాత్రి అని స్పష్టంగా నిర్ధారించబడలేదు. రమజాన్ 27వ తేదీ రాత్రి షబె ఖద్ర్ కావడానికి ఎక్కువ అవకాశాలున్నాయని సూత్రప్రాయంగా తెలుస్తోంది. దాన్ని ఖచ్చితంగా ఎలా సొంతం చేసుకోవచ్చో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం స్పష్టంగా వివరించారు. రమజాన్ చివరి పది రోజుల్లోని బేసిరాత్రుల్లో, అంటే, 21, 23, 25, 27, 29 రాత్రుల్లో షబెఖద్ర్‌ను అన్వేషించమని ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఉపదేశించారు. ఎవరైతే నిష్కల్మషమైన విశ్వాసంతో, పరలోక ప్రతిఫలాపేక్షతో 'షబెఖద్ర్'

గడుపుతారో వారి పూర్వ పాపాలన్నీ మన్నించబడతాయి. మరె వరైతే నిర్లక్ష్యం వహించి ఆ మహా రాత్రిని పోగొట్టుకుంటారో వారికి మించిన దౌర్భాగ్యులు మరెవరూ ఉండరని ప్రవక్తవారి ప్రవచనాల ద్వారా మనకు అర్థమవుతోంది. (ముస్నద్ అహ్మద్ 9వ సంపుటి హ.నెం 2776). కనుక ఈ పవిత్ర నెల చివరి పది రోజుల్లో మామూలు కంటే ఎక్కువగా ఆరాధనలు, సత్కార్యాలు ఆచరించి దైవప్రసన్నత పొందే ప్రయత్నం చెయ్యాలి. ముఖ్యంగా ఖురాన్‌తో సంబంధాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే, మానవ మనుగడ కోసం దైవం ఈ ప్రపంచంలో చేసిన ఏర్పాట్లన్నీ ఒక ఎత్తయితే, పవిత్ర ఖురాన్ అవతరణ మరో ఎత్తు. మానవులకు జీవితంలోని అన్ని రంగాల్లో మార్గదర్శకం చేసింది ఖురాన్. సామాజిక, సాంస్కృతిక, కౌటుంబిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, రాజకీయ తదితర సమస్త రంగాల్లో మానవుడు ఎలాంటి జీవన విధానాన్ని అవలంబించాలి, ఎలాంటి వైఖరిని కలిగి ఉండాలో వివరంగా తెలియజేసింది. మానవుడు పుట్టింది మొదలు మరణించేవరకు సంభవించే వివిధ దశల్లో మార్గం చూపింది. ప్రపంచంలో మానవ జీవితం ఎలా ఉండాలి? ఎలా సంపాదించాలి, ఎలా వ్యయ పరచాలి? కుటుంబం, సమాజం, బంధుమిత్రులతో ఎలా మసలుకోవాలి? సమాజంలో ఒక మనిషికి మరో మనిషిపై తారసిల్లే బాధ్యతలేమిటి? హక్కులేమిటి? వ్యాపార లావాదేవీలు, ఉద్యోగ బాధ్యతలు ఎలా నిర్వహించాలి? రాజకీయాలు, పాలనా వ్యవహారాల్లో పాటించవలసిన సూత్రాలేమిటి? కట్టుబడాల్సిన విలువలేమిటి? పరస్పర మానవ సంబంధాలు పటిష్టంగా, అర్థ వంతంగా, సామరస్యపూర్వకంగా మనగలగాలంటే ఏం చేయాలి? ఇత్యాది విషయాలన్నీ పవిత్ర ఖురాన్ చర్చించింది. అందుకని ఈ పవిత్ర నెలలో దీన్ని అధ్యయనం చేయడానికి, అర్థం చేసుకోడానికి, దాని ప్రకారం ఆచరించడానికి, సర్వ సామాన్యం చెయ్యడానికి శక్తివంచనలేని ప్రయత్నం చేయాలి. చివరి బేసిరాత్రుల్లో "షబెఖద్ర్"ను అన్వేషించాలి. వీలున్నవారు "ఏతికాఫ్" పాటించాలి. ఫిత్రాలు కూడా ఈ చివరి రోజుల్లోనే చెల్లించడం శుభప్రదం. ప్రవక్త మహనీయులు "షబెఖద్ర్" కోసం ప్రత్యేకంగా ఉపదేశించిన దుఆ 'అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ అఫ్వఫఅఫు అన్నీ' పఠిస్తూ ఉండాలి. అల్లాహ్ మనందరికీ రమజాన్ శుభాలను సమృద్ధిగా పొందే భాగ్యం ప్రసాదించాలని కోరుకుందాం. ✤


**బాలికల ధార్మిక విద్యా నిలయం**

**జామియా రియాజుస్సాలిహాత్**

నిర్వహణ జమాఅతె ఇస్లామీ హింద్. గ్రేటర్ హైదరాబాద్

**16-7-430, రషీద్ ఫంక్షన్ హాల్ ఎదుట, ఆజంపుర, హైదరాబాద్ (తెలంగాణ), ఇండియా.**

**ఫోన్ : 040-24560140, మొబైల్ : 9381377069 Email: jrsaalihat@gmail.com**

**జామియా ప్రత్యేకతలు :**

- ధార్మిక విద్యతో పాటు, స్పోకెన్ ఇంగ్లీషు, కంప్యూటర్ బేసిక్స్.
- ఫిఖా పంథాల గురించి సంయమనంతో కూడిన ఆలోచన ప్రోత్సహించడం.
- సందేశ ప్రచార స్ఫూర్తిని కలుగజేయడం.
- హాస్టల్ వసతి.



**జామియా కోర్సులు:**

- **నాజిరా, హిఫ్జె ఖుర్ఆన్ మజీద్** : ఖుర్ఆన్ చదవడం తెలిసి ఉండాలి. కనీస వయస్సు 8 సంవత్సరాలు.
- **ఏడాది స్పెషల్ కోర్సు** : ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో బలహీనంగా ఉన్న విద్యార్థులు, ఖుర్ఆన్ పారాయణం తెలియని విద్యార్థుల కోసం, కనీస వయస్సు 12 సంవత్సరాలు.
- **ఏదాదియా (ఏడాది కోర్సు)** : ఉర్దూ చదవడం, రాయడం తెలిసుండాలి, దివ్య ఖుర్ఆన్ పారాయణం చేయగలగాలి. కనీస వయస్సు 12 సంవత్సరాలు.
- **ఆలిమా (మూడేళ్ళ కోర్సు)** : ఏదాదియా స్థాయి కలిగిన వారి కోసం.
- **ఫాజిలా (రెండేళ్ళ కోర్సు)** : ఆలిమా కోర్సు పూర్తి చేసిన వారి కోసం.

డాక్టర్ హకీం ముహమ్మద్ జఫర్
(అసిస్టెంట్ ప్రొఫెసర్, యం.డి. యునానీ)




# ఉపవాసాలతో ఆరోగ్య భాగ్యం

★ రమజాన్ మాసంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి
★ వైద్యుల సూచన మేరకు ఆహార నియమ పాలన అవసరం

ఎన్నో శుభాలను ప్రసాదించే పవిత్ర రమజాన్ మాసంలో నిష్ఠగా ఉపవాసాలు ఆచరిండం ఎంతో ముఖ్యమైన విషయం. అయితే ఉపవాస వ్రతం పాటించే ముందు వివిధ వ్యాధులతో బాధపడే వారితో పాటు ఆరోగ్య వంతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది.

ఉపవాసం అంటే అల్లాహ్ ప్రీతి కొరకు 30 రోజుల పాటు ప్రతి రోజూ 12 గంటల నుండి 14 గంటల వరకు ఏమీ తినకుండా ఉపవాసం ఉండటం. ఈ ఉపవాసాల వల్ల శరీరంలో కొన్ని హార్మోన్లు విడుదలై ఆరోగ్యాన్ని క్రమబద్ధీకరిస్తాయి.

## ఉపవాసాల వల్ల భౌతిక లాభాలు

ఉపవాసాల వల్ల శరీరం డీటాక్సిఫికేషన్ అయి చెడు, వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో షుగర్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అలర్జీల వల్ల కలిగే ఇబ్బందులు తగ్గుతాయి. బీపీ అదుపులో ఉంటుంది. ఉపవాసాల వల్ల పొట్టకు విశ్రాంతి లభిస్తుంది. నిద్రలేమి తగ్గి, శరీరంపై స్వీయ నియంత్రణ వస్తుంది. వ్యసనాల నుంచి దూరంగా ఉంటాం. మెదడు పనితీరు మెరుగవుతుంది.

## చిన్న ఇబ్బందులతో జాగ్రత్త

ఉపవాసాల వల్ల కొందరికి ఛాతీలో మంట, తలనొప్పి, నీటి కొరత, మలబద్ధకం, ఒత్తిడి కలగవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్ సూచన మేరకు మందులు వాడాలి.

## ఎవరికి మినహాయింపు ఉంటుంది?

గుండె జబ్బులు, గుండె ఆపరేషన్లు జరిగిన వారు, 7-9 మాసాల గర్భంతో ఉన్నవారు, బాలింతలు, డయాలసిస్ రోగులు, కిడ్నీ రోగులు, నెలసరి రుతుస్రావంలో ఉన్నవారు, మూర్ఛ వ్యాధి ఉన్నవారు, మతి స్థిమితం లేనివారు, ప్రయాణంలో ఉన్నవారు.

## సహరీలో తినాల్సినవి ఏమిటి?

ముహమ్మద్ ప్రవక్త(స) ప్రకారం సహరిలో ఖర్జూరం తినడం అత్యుత్తమం. తగినన్ని నీళ్లు తాగాలి. కాఫీ, టీలు ఎక్కువగా తాగకూడదు. శరీరానికి అవసరమైన మేరకు పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులను కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి. మసాలాలు, నూనెలు ఎక్కువగా ఉన్న వంటకాలను చాలా తక్కువగా తీసుకోవాలి.

## ఇఫ్తార్ ఇలా ముగించాలి

ఉపవాసం పూర్తయ్యాక కూడా ఖర్జూరాలను తినడమే మేలు. కూల్ డ్రింక్స్‌కు బదులుగా పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. హలీమ్, హరీస్ కూడా తక్కువగా తీసుకోవాలి. రాత్రి భోజనానికి మాత్రం ఇంట్లో వండిన పదార్థాలు తీసుకోవాలి.

## రోగులు.. విధి నిషేధాలు

మధుమేహం, కాలేయం, జీర్ణ కోశ, ఆస్తమా, గుండె జబ్బులు, బీపీ, థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా మేరకు రమజాన్ ఉపవాసాలు పాటించాలి. మందులు వేసుకునే సమయాలను కూడా వైద్యుల సలహా మేరకు మార్చుకోవాలి. రమజాన్ ఉప వాసాల వల్ల మూత్రపిండాల పనితనం మెరుగుపడి, అందుకు సంబంధించిన వ్యాధులు తగ్గినట్టు సౌదీలో చేసిన పరిశోధనలో వైద్యులు గమనించారు. అయితే కిడ్నీ రోగులు డాక్టర్ల సలహా తీసుకున్నాకే రమజాన్ ఉపవాసాలు పాటించాలి. కిడ్నీ మార్పిడి జరిగిన వారు ఉపవాసాలు ఉండకూడదు. రమజాన్ ఉపవాసాలు చేయాలనుకున్న నలభై ఏండ్ల పైబడిన వాళ్లందరూ బీపీ పరీక్ష చేయించుకోవడం మంచిది. రమజాన్ ఉపవాసాల వల్ల డిప్రెషన్, యాంగ్జయిటీ లాంటి మానసిక వ్యాధులు తగ్గుతాయి. రమజాన్ మాసంలో బరువు పెరగకుండా సాత్వికాహారాన్ని తీసుకోవాలి. దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ధూమపానానికి దూరంగా ఉండాలి.

## వేసవిలో రమజాన్ వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వేసవి తాపాన్ని భరించడానికి చల్లని నీళ్లతో రెండు లేదా మూడు సార్లు స్నానం చేయడం మంచిది. సహరీలో కొద్దిగా నీటిని తాగాలి. మధ్యాహ్నం 12 గంటల తర్వాత బయట తిరగక పోవడమే ఉత్తమం.

## రమజాన్ ఉపవాసాల్లో గమనించాల్సిన ఇతర ముఖ్యాంశాలు

చిన్న పిల్లలకు సగం రోజు ఉపవాసం ఉండేలా సాధన చేయించాలి. అదే టీనేజీ పిల్లలకైతే వారికి ఉపవాసం గురించి ముందుగానే వివరించి సాధన చేయించాలి. ఆ తర్వాత వారి ఇష్టప్రకారం ఉపవాసం ఉండమని చెప్పాలి. వారిపై ఆ వయసులో హార్మోన్ల ప్రభావం ఎక్కువ కాబట్టి పోషక పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోమని చెప్పాలి.

✦ హై రిస్క్ ఉన్న గర్భిణులు రమజాన్ ఉపవాసాలు ఉండక పోవడమే ఉత్తమం. మిగతావారికీ మినహాయింపు ఉంది.

✦ 0-6 నెలలలోపు వయస్సు కలిగిన పిల్లలు ఉన్న బాలింతలకు ఉపవాసాలు పాటించాల్సిన అవసరం లేదు. 6 నెలల కంటే ఎక్కువ వయస్సు ఉన్న బాలింతలు వారికి ఇష్టమైతే ఉపవాసాలు పాటించవచ్చు. అయితే తమ లోపాలను ఉత్పత్తి చేసే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి.

✦ రమజాన్ మాసంలో తేలికపాటి వ్యాయామాలు చేయవచ్చు.



# పేదల హక్కు ఫిత్రా దానం



ముహమ్మద్ వహీదుద్దీన్

**మన సమాజంలో** కడుపు నిండా ఆహారం, ఒంటి నిండా బట్టలు, త్రాగడానికి శుభ్రమైన నీరు, ఉండడానికి పైకప్పుకు సైతం నోచుకోని అభాగ్య జీవులు ఎందరో ఉన్నారు. ఇలాంటి పేదవాళ్ళను అన్ని విధాలుగా ఆదుకోవడం కన్నా విశ్వాసికి గొప్ప సంతోషం, ఆనందం మరొకటి ఏముంటుంది?

అంతిమ గ్రంథం ఖుర్‌ఆన్ అవతరించిన పవిత్ర రమజాన్ నెలలో పేదలకు ఫిత్రా (దానం) ఇస్తారు.

ఫిత్రా అనే పదం ఇఫ్తార్ నుండి వచ్చింది. ఫిత్ర్ అంటే శాబ్దిక అర్థం రోజా (ఉపవాసం) ముగింపు (విరమణ) అని అర్థం. సదఖయే ఫిత్ర్ అంటే ధర్మశాస్త్ర పరిభాషలో ఉపవాస (రోజాలు) దీక్షలు పాటించేటప్పుడు జరిగే లోటుపాట్లకు పరిహారంగా పవిత్ర రమజాన్ నెలలో తప్పనిసరిగా నిర్ణయించబడిన దానం అన్నమాట.

దైవప్రవక్త ముహమ్మద్(స) ఇలా తెలిపారు : పండుగకు ముందే (పేదలకు) చేసే ఫిత్రా దానం అల్లాహ్ దృష్టిలో 'స్వీకృత ఫిత్రా'గా పరిగణించబడుతుంది. పండుగ తర్వాత చేసే ఫిత్రా దానం సాధారణమైన దానం అవుతుంది. (బుఖారీ)



హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ(ర) ఇలా తెలిపారు : అంతిమ దైవప్రవక్త(స) వారి కాలంలో మేము ఈదుల్ ఫిత్ర్ (పండుగ) దానంగా ఒక 'సా' పరిమాణమంత ఆహార పదార్థాలను ఇచ్చేవాళ్ళం. ఆ కాలంలో జున్ను, యవలు, ఖర్జూరం, ఎండు ద్రాక్ష తదితరాలు ముఖ్య ఆహార పదార్థాలుగా ఉండేవి. (బుఖారీ, ముస్లిం)

ఫిత్రా ఇవ్వగల ఆర్థిక స్థోమత ఉన్న ప్రతి ముస్లిం పవిత్ర రమజాన్ ఉపవాసాలు ఉన్నా లేకపోయినా ఫిత్రా మాత్రం పేదలకు తప్పనిసరిగా ఇవ్వాలి.

హదీసులో వచ్చిన ఫిత్రా కొలమానం, పరిమాణాల దాని ప్రకారం ఫిత్రా దానంగా (ఒక మనిషి తరఫున) ఒక 'సా' ఆహార ధాన్యాలు ఇవ్వటం అత్యుత్తమం. అంటే సుమారు మూడున్నర కిలోల ధాన్యం. సాధారణంగా ప్రజలు ఆయా ప్రాంతాలలో తినే ఆహార ధాన్యాలు ఇవ్వటం మంచిది. లేదా సుమారు పావు తక్కువ రెండు కిలోలు గోధుమలుగానీ, అంతే ఖరీదు గల ఇతర ఆహార ధాన్యాలుగానీ పేదలకు అందజేయాలి. లేదా డబ్బు రూపంలోనైనా ఇవ్వవచ్చు.

అయితే ఈ పదార్థాల పరిమాణం లేదా దాని వెల ఆయా దేశాల జీవన ప్రమాణాలను బట్టి కూడా విద్వాంసులు నిర్ణయిస్తున్నారు. ఉదాహరణకు; కువైట్‌లో తలా ఒక దీనార్ చొప్పున ఫిత్రా చెల్లించాలి. భారతదేశంలో దాని వెల రూ.270/- లు అవుతుంది.

కుటుంబంలో ఎంత మంది సభ్యులుంటే అంత మంది తరఫున ఫిత్రా చెల్లించాలి. చివరికి అప్పుడే పుట్టిన శిశువు తరఫున కూడా వారి సంరక్షకులు ఫిత్రా చెల్లించాలి. ఫిత్రా పండుగ నమాజ్‌కు ముందే చెల్లించాలి.

దైవప్రవక్త ముహమ్మద్(స) ఇలా తెలిపారు : ఫిత్రా ఇచ్చి మీ ఉపవాసాన్ని పవిత్రం చేసుకోండి, పేదలను సంతోషంగా ఉండేలా చూడండి. (ఇబ్నెమాజా)

### పాప వినాశిని

ఈ ఫిత్రా చెల్లింపు వెనుక విశ్వాసికి మరో ప్రయోజనం కూడా ఉంది. మనిషి ఎంత నిష్ఠగా ఉపవాస వ్రతాలు పాటించినప్పటికీ, మానవ సహజ దౌర్బల్యం కారణంగా అతని వల్ల కొన్ని పొరపాట్లు జరుగుతాయి. ఒక్కొక్కసారి అతనికి తెలియకుండానే ఈ పొరపాట్లు జరగడం కూడా సంభవమే. అందువల్ల ఈ పొరపాట్లు, బలహీనతలు హరించబడేందుకు ఇస్లాం ధర్మశాస్త్రం (షరీఅత్) ముస్లింలకు ఫిత్రా చెల్లింపును తప్పనిసరి (వాజిబ్)గా నిర్ణయించింది.

### పేదలకు హక్కుగా ధనం ఇవ్వడం

వారి సంపదలో యాచకులకూ, అగత్యపరులకూ హక్కు ఉంటుంది. (అజ్ జారియాత్ 51: 19)

ఈ ఆయత్ ప్రకారం ధనికుల సంపదలో పేదవారి హక్కు కూడా ఉంది. ఫిత్రా ద్వారా ధనికులు తమ సంపదను పేదవారితో పంచుకోవడం ధార్మిక బాధ్యత.

పవిత్ర రమజాన్ మాసంలో మనస్ఫూర్తిగా, చిత్తశుద్ధితో భక్తి భావనతో ఉపవాసాలను పాటిస్తూ నమాజును స్థాపిస్తూ, దివ్య ఖుర్‌ఆన్‌ను మన జీవితంలో అన్ని విధాలుగా అమలు పరుస్తూ ఫిత్రాను పండుగకు ముందే ఇచ్చే సద్బుద్ధిని అల్లాహ్ ప్రసాదించు గాక! ఆమీన్!!



అర్షియా



# వరాల వసంతం.. ఆత్మ ప్రక్షాళనకు సువర్ణావకాశం

**రమజాన్ మాసం** వరాల వసంతం.. అల్లాహ్ అనుగ్రహాలు పొందడానికి, ఆయన కారుణ్య వర్షంలో తడవడానికి అనువైన సమయం. ఈ శుభప్రదమైన మాసంలో ఉపవాసాలు పాటిస్తూ, తరావీహ్ నమాజులు చేస్తూ, ఖుర్ఆన్ పఠిస్తూ, పేదలకు చేతనైనంత దానం చేసేవారు తమని తాము సంస్కరించుకొనేందుకు అర్హులు. రమజాన్ మాసంలో కఠోరమైన అభ్యాసంతో పాటించిన నియమబద్ధ జీవనశైలిని, ఏడాదిలోని మిగతా 11 నెలలు కూడా కొనసాగించినవారైతే మరింత ధన్యులు. అయితే రమజాన్ మాసంలో ఉపవాసాలు పాటించేవారిలో దైవభీతి దృఢంగా నాటుకోవాలి. సర్వకాల సర్వావస్థల్లో దైవభీతిని కలిగి ఉండాలి. అప్పుడే మన ఆచరణకు ఫలితం దక్కుతుంది. రోజాలు పాటించే ముస్లింలు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్త(స)కు పూర్తిగా విధేయులై ఉండాలి. ఆయన (స) బోధనలను ఆచరించాలి. అదే మనకు రమజాన్ రోజాలు (ఉపవాసాలు) ఇచ్చే పవిత్రమైన శిక్షణ. రమజాన్ మాసంలో నిషిద్ధమైన పనులను, అసభ్యకరమైన పనులను, మోసాలను, వడ్డీ వ్యాపారాన్ని, బ్లాక్ మార్కెటింగ్ వంటి వాటిని చేయకూడదు. ఆ మాటకొస్తే ఇవి ఎల్లకాలం నిషిద్ధాలే. మన ప్రగతి కోసం అడ్డదారుల్లో అసత్యాన్ని ఆశ్రయించకూడదు. ఖుర్ఆన్ బోధనలను పాటిస్తూ నియమబద్ధ జీవనం కొనసాగించాలి. మన కన్నా పెద్దవారిని గౌరవించాలి, మన తల్లిదండ్రుల్ని ఆదరించాలి. పిల్లలను ప్రేమించాలి. ఎవరికైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. ఎవ్వరితోనూ దురుసుగా ప్రవర్తించకూడదు. నమాజ్, రోజా, నికాహ్, తలాఖ్ ఆదేశాలను పాటిస్తున్నట్టే ఈ ఆజ్ఞలను ముస్లింలు తూ.చ. తప్పకుండా పాటించాలి. "ఉపవాసం ఉండి కూడా అబద్ధమాడటాన్ని, దాన్ని ఆచరించడాన్ని వదలి పెట్టని మనిషి ఆహార పానీయాలు మానేసి ఆకలి దప్పులతో ఉండటం పట్ల దేవుడికి ఏమాత్రం ఆసక్తి లేదు" అని దైవప్రవక్త(స) స్పష్టంగా చెప్పారు.

రమజాన్ ఉపవాసాలు ఫలప్రదం కావాలంటే దైవ గ్రంథం ఖుర్ఆన్‌తో చక్కని అనుబంధం కలిగి ఉండాలి. దైవ గ్రంథాన్ని శ్రద్ధాసక్తులతో పఠించాలి. అందులోని ఆదేశాలను త్రికరణ శుద్ధిగా మనసా, వాచా, కర్మణా ఆచరించాలి. ఖుర్ఆన్ సందేశాన్ని ఇతరులకు అందించాలి. ఖుర్ఆన్‌లో మన జీవితంలో ఎదురయ్యే అన్ని సమస్యలకు పరిష్కారం ఉంది. వాటిని మన జీవితంలో అమలు చేయడానికి శాయశక్తులా ప్రయత్నించాలి. రమజాన్ మాసంలో ధార్మిక ఆచరణ వల్ల మనలో విధేయతా భావం జనిస్తుంది. అది జీవితాంతం మనపై ప్రభావాన్ని చూపిస్తుంది. దీని గురించి ఆ విశ్వ ప్రభువు ఖుర్ఆన్‌లో "విశ్వసించిన ప్రజలారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది - ఏ విధంగా మీకు పూర్వం ప్రవక్తలను అనుసరించేవారికి కూడ విధించబడిందో. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది" అని సెలవిచ్చాడు. (2: 183)

రమజాన్ మాసంలో ధర్మాచరణ సందర్భంగా తెలుసుకోవాల్సిన

మరో ముఖ్యమైన విషయం పార్ట్ టైం ముస్లింలుగా ఉండకూడదన్నది. అంటే ఈ నెలలో మాత్రమే శ్రద్ధాభక్తులతో ఉపవాసాలు పాటించడం, క్రమం తప్పకుండా నమాజులు చేయడం, భారీగా దాన ధర్మాలు చేయడం... ఆ తర్వాత వాటిని మిగతా సంవత్సరమంతా విస్మరించడం. వాస్తవానికి రమజాన్ మాసం తర్వాత దాని ప్రభావం మన జీవితంపై ఎలా ఉంటుందన్న విషయాన్ని చాలా మంది ఆలోచించరు. కానీ ఈ మాసంలో మనం ఉన్న ఉపవాసాల ప్రభావం ఆ తర్వాతి నెలల్లో మనకు తెలిసి వస్తుంది. ఖుర్‌ఆన్ పఠనంలో, మన ఆత్మ పరిశీలనలో మనం రమజాన్ మాసం నాటి నిష్ఠను పాటిస్తున్నామా లేదన్నది ఆ తర్వాతే తెలుస్తుంది. కాబట్టి రమజాన్ మాసం మనలో నింపిన స్ఫూర్తిని మన దైనందిన జీవితంలో, మన ఆలోచనల్లో, ఆచరణల్లో కనిపించేటట్టు మసలుకోవాలి. అప్పుడే మనం పాటించిన రమజాన్ ఉపవాసాలు సంపూర్ణంగా ఫలప్రదమవుతాయి. ఖుర్‌ఆన్‌లోని 2:208, 209 సూక్తుల ప్రకారం ఇస్లాం నియమాలను ముస్లింలు పూర్తిగా విశ్వసించి పాటించాలి. షైతానుకు దూరంగా ఉండాలి. ప్రజల్లో మంచిని ప్రచారం చేసి వారిని చెడు పనులకు దూరంగా ఉంచాలి. అప్పుడే మన జీవితం సార్థకం అవుతుంది. పరలోక మోక్షం ప్రాప్తిస్తుంది. రమజాన్ మాసపు ధార్మిక ఆచరణకు తగ్గ ఫలితం లభిస్తుంది.

## పవిత్ర ఉపవాసం.. పద్ధతిగా చేస్తేనే ఫలప్రదం

రమజాన్ మాసానికి ఎంతో పవిత్రత, విశిష్టత, ఘనత ఉన్నాయి. అలాగే ఈ నెలలో పాటించాల్సిన ఉపవాసానికి తగిన విధి విధానాలు ఉన్నాయి. రోజాల సందర్భంగా చోటు చేసుకునే పొరబాట్లు, తప్పులకు ప్రాయశ్చిత్తాలూ ఉన్నాయి. హజ్రత్ అబూహురైరా(రజి) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (స) రమజాన్ నెల గొప్పతనాన్ని ఇలా వివరించారు... 'రమజాన్ మాసం రాగానే స్వర్గ ద్వారాలు తెరచుకుంటాయి. నరక ద్వారాలు మూసి వేయబడతాయి. పైశాచిక శక్తులకు సంకెళ్లు పడతాయి.' రమజాన్ మాసంలో ఒక్కోసారి 30 రోజులు, ఒక్కోసారి 29 రోజులు రావచ్చని ఆయన(స) సెలవిచ్చారు. ఆకాశంలో నెలవంక దర్శనం ఆధారంగా రమజాన్ ఉపవాసాలు పాటించాలి. చంద్రుడిని చూసే ఉపవాస విరమణ (ఈదుల్ ఫిత్ర్) చేయాలని ప్రవక్త చెప్పారు. ఆకాశం మబ్బు పట్టి చంద్రుడు కనిపించకపోతే షాబాన్ నెలను 30 రోజుల పాటు పాటించాలని ఆయన ఆదేశించారు. అదే విధంగా రమజాన్ నెల 29వ తేదీ సాయంత్రం మబ్బు పట్టి చంద్రుడు కనిపించకపోతే 30వ తేదీ కూడా ఉపవాసం పాటించి పండుగ జరుపుకోవాలి. రమజాన్ నెల ప్రారంభం కావడానికి ఒకటి, రెండు రోజులు ముందుగానే ఎవరూ ఉపవాసాలు మొదలు పెట్టకూడదు. అలాగే షాబాన్ నెల చివరి దశకంలో కూడా నఫ్ల్ ఉపవాసాలు పాటించకుండా శక్తిని పుంజుకోవాలి.

## సహ్రీ ఆలస్యంగా... ఇఫ్తార్ తొందరగా..


'నడి రేయి నలుపు(చీకటి) తగ్గి, తొలి జాము తెలుపు(పగటి వెలుతురు) దారం కనిపించే వరకు' ఉపవాసం ఉండనవసరం లేదు. సహ్రీ భుజించడం శుభానికి కారణం కాబట్టి ఆ పని తప్పనిసరిగా చేయాలని దైవప్రవక్త(స) తెలిపారు. అలాగే ప్రజలు ఇఫ్తార్(ఉపవాస విరమణ) త్వరగా చేస్తున్నంత కాలం వారి ధార్మిక స్థితి మెరుగ్గా ఉంటుందని ఆయన తెలిపారు.

## ప్రయాణాల్లో ఉపవాసానికి మినహాయింపు

ప్రయాణం చేస్తూ అలసటకు గురయ్యేటప్పుడు ఉపవాసం ఉండాల్సిన అవసరం లేదని, అది ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదని ప్రవక్త(స) చెప్పారు. ప్రయాణాల్లో ఉన్నవారు ఉపవాసం ఉండకుండా తోటి ప్రయాణికులకు సేవ చేయడమే ఎక్కువ పుణ్య ప్రదమని కూడా స్పష్టం చేశారు. రెండు మజిలీలకు మించి ప్రయాణాలు చేస్తే ఉపవాసం అక్కర్లేదని ప్రవక్త(స) సెలవిచ్చారు. ఈ ఉపవాసాలను మిగతా రోజుల్లో పాటించాలి. ✦

Ramazan Mubarak
అల్లాహ్ ప్రజలకు జకాత్‌ని విధించాడు. అది ధనికుల నుండి వసూలు చేయబడుతుంది, నిరుపేదలకు అందజెయ్యబడుతుంది.
- ముహమ్మద్ ప్రవక్త (స)
CITY LIGHT HOUSE

MD. NAJMUDDIN
Station Road
KHAMMAM - 507 001.
Cell: 99890 08414




# దివ్య ఖుర్ఆన్‌లో శాస్త్రీయ యథార్థాలు

షరీఫా, విజయవాడ

**వరాల వసంతం**, శుభాల సరోవరం రమజాన్ మాసం మళ్ళీ మన ముందుకు వచ్చింది. ఈ పవిత్ర మాసంలోనే సృష్టికర్త అల్లాహ్ సర్వ మానవాళి మార్గదర్శనానికై చిట్టచివరి ఆకాశ గ్రంథం దివ్య ఖుర్ఆన్‌ను అవతరింపజేశాడు. ఖుర్ఆన్ అనే పదం ఖిరాత్ నుండి వచ్చింది. ఖిరాత్ అంటే చదవడం అని అర్థం. ఇది ప్రపంచంలో అత్యధికంగా 24 గంటలు ఏదో ఒకచోట పఠించబడుతూనే ఉంటుంది. ఎవరయితే ఇది దైవగ్రంథం కాదు, ఇది ముహమ్మద్(స) రచన అని అంటారో వారిని ఈ గ్రంథమే ఇలా ప్రశ్నిస్తుంది :

> **"ఈయన ఈ ఖుర్ఆన్‌ను స్వయంగా కల్పించాడని వారు అంటున్నారా? అసలు విషయం ఏమిటంటే, వారు విశ్వసించదలచుకోలేదు. ఒకవేళ వారు తమ ఈ మాటలో సత్యవంతులే అయితే, ఇలాంటి ఔన్నత్యం గల వాణినే రచించి తీసుకురావాలి" (అత్ తూర్ : 33,34)**
>
> **ఈ ప్రజలు ఖుర్ఆన్‌పై యోచన చెయ్యరా? ఇది అల్లాహ్ కాక వేరొకరి తరపు నుండి వచ్చి ఉన్నట్లయితే ఇందులో ఎన్నో పరస్పర విరుద్ధ విషయాలు ఉండి ఉండేవి (4: 82).**
>
> **ప్రజలారా! మేము మీ వైపునకు ఎటువంటి గ్రంథం పంపామంటే అందులో మీ ప్రస్తావనే ఉంది. మరి మీరు దాన్ని అవగాహన చేసుకోరా (అంబియా : 10)**

అజ్ఞానం అనే అంధకారం నుండి జ్ఞానం అనే జ్యోతి వైపునకు మార్గం చూపే మార్గదర్శిని దివ్యఖుర్ఆన్. తొలకరి జల్లుతో మృతభూమి ఎలా సజీవం అవుతుందో అలాగే ఈ దైవగ్రంథం మృత సమాజాన్ని సజీవం చేసి చైతన్యం నూరిపోసింది. ఖుర్ఆన్ సైన్సు గ్రంథం కానప్పటికీ అందులో సైన్సు యదార్థాలు మిళితమై ఉన్నాయి. ఈ దైవగ్రంథం మూఢనమ్మకాలకు, అంధానుసరణకు, అనుమానాలకు ఎలాంటి తావు లేకుండా శాస్త్రీయ యదార్థాలను తెలుపుతూ ఒక సశాస్త్రీయ గ్రంథంగా మన ముందుకు వచ్చి ప్రశ్నిస్తుంది.

## మానవ పుట్టుక

డాక్టర్ కీత్‌మోర్, ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన శాస్త్రవేత్త. ఈయన పిండోత్పత్తి, శరీరనిర్మాణ శాస్త్రాలలో పరిశోధనలు చేసి రాసిన The Developing Human ఎనిమిది భాషలలో అనువదించబడింది. 1981లో దమ్మామ్(సౌదీ అరేబియా)లో జరిగిన ఏడవ మెడికల్ కాన్ఫరెన్స్‌లో డాక్టర్ కీత్‌మోర్ ఇలా తెలిపారు : "ఖుర్ఆన్ మానవుని (గర్భధారణ సమయంలో) పెరుగుదలకు సంబంధించి పేర్కొన్న విషయాల్ని వివరించడంలో సహాయపడినందుకు నేనెంతగానో సంతోషపడుతున్నాను. ఈ వివరాలన్నీ ముహమ్మద్(స) గారి వరకు దైవం లేక అల్లాహ్‌యే చేరవేశాడని నాకు అవగతమైపోయింది. కొన్ని వందల

సంవత్సరాలకు పూర్వమే ఎలాంటి పరిశోధనలు చేయకుండానే ఇలాంటి విషయాలను ముహమ్మద్(స) వారు చెప్పగలిగారంటే ఇది మామూలు విషయం కాదు. ఆయన ఖచ్చితంగా సృష్టికర్త అయిన అల్లాహ్ యొక్క నిజమైన ప్రవక్త. దివ్యఖుర్ఆన్ దైవగ్రంథమే అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఈ విషయాలను తెలియజేసిన ముహమ్మద్(స) వారు నిరక్షరాస్యులు. శాస్త్రీయ పరిజ్ఞానం లేనివారు. కాబట్టే ఖుర్ఆన్ ఖచ్చితంగా దైవగ్రంథమే'' అని వ్యాఖ్యానించారు. ఈనాటి శాస్త్రీయ పరిజ్ఞానం గల మానవుడు ప్రవక్త(స) తెలిపిన మన జనన క్రమాన్ని తిరస్కరించలేడు. ఆధునిక శాస్త్ర జ్ఞానంతో మానవ జన్మ ఉదంతాన్ని వీక్షించగలుగుతున్నాము. ఇది అక్షర సత్యం. 1984 చివరలో ప్రపంచవ్యాప్తంగా కెనడాకు చెందిన 'ది సిటిజన్' అనే పత్రిక (1984 నవంబరు 22) Ancient Holy Book 1300 years Ahead of its Time శీర్షికతో ఈ వార్తను ప్రచురించింది. ఇదేవిధంగా న్యూఢిల్లీ నుండి వెలువడే 'టైమ్స్ ఆఫ్ ఇండియా 1984 డిసెంబరు 10న Koran Scores over Modern Science 'ఖుర్ఆన్ ఆధునిక సైన్స్‌ను అధిగమించింది' అనే శీర్షికతో ప్రచురించడం విశేషం.

## విశ్వం

మన విశ్వం గురించి శాస్త్రవేత్తల్ని అడిగితే మొట్టమొదటగా వచ్చే సమాధానం 'మహా విస్ఫోటన సిద్ధాంతం'. ఈ సిద్ధాంతం ప్రకారం మన విశ్వం ఏర్పడక ముందు అది ఒక పొగతో కూడిన మబ్బు వలే ఉండేది. ఆ మబ్బు ఎలా ఉండేదంటే అత్యధిక సాంద్రత కలిగి, అత్యధిక ఉష్ణోగ్రత కలిగి ఉండేది. ఈ అభిప్రాయంపై శాస్త్రవేత్తల మధ్య ఎలాంటి అభిప్రాయ భేదం లేదు. ఒక పెద్ద విస్ఫోటనం జరిగి గెలాక్సీలుగా విడిపోయింది. మరల ఈ గెలాక్సీలు మన సౌర కుటుంబం వంటి ఖగోళ వస్తువులుగా విడిపోయాయి. ఆ సౌర కుటుంబం నుండి సూర్యుడు, గ్రహాలు, మనం నివసిస్తున్న ఈ భూమి ఏర్పడ్డాయి. దివ్య ఖుర్ఆన్‌ను (ప్రవక్త మాటలను విశ్వసించకుండా) తిరస్కరించినవారు ''ఈ విషయాలను గురించి ఆలోచించరా? ఆకాశాలూ భూమే పరస్పరం కలిసి ఉండేవని, తరువాత మేము వాటిని వేరు చేశామని'' (21: 30) అని తెలపటం గమనార్హం. అంతేకాదు, 'కేవలం పొగగా ఉన్న ఆకాశం వైపునకు ఆయన తన ధ్యానాన్ని మరల్చాడు. ఆయన ఆకాశాన్నీ, భూమినీ ఉద్దేశించి ఇలా అన్నాడు. 'ఉనికిలోకి రండి, మీకు ఇష్టమయినా, ఇష్టం కాకపోయినా'. అవి రెండు 'మేము వచ్చేశాము, విధేయులు మాదిరిగా'' అని అన్నాయి. (41: 11). దివ్య ఖుర్ఆన్ యొక్క ఈ వాక్యం ''మహా విస్ఫోటన సిద్ధాంతాన్ని ఎంతో సంక్లిష్టంగా 1400 సంవత్సరాల క్రితమే వివరించింది. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అంతరిక్షంలోని, ఖగోళ పదార్థ వారధులను కనుగొనటం ఈ శతాబ్దం యొక్క అతి పెద్ద ఆవిష్కరణ అని చెప్పవచ్చు. దీని ప్రకారం విశ్వం మహా విస్ఫోటన సిద్ధాంతం నుండి ఆవిర్భవించింది అనడానికి బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. కాబట్టి సైన్సు ఖుర్ఆన్‌ను ధ్రువీకరిస్తుందని విదితమవుతోంది.

## సముద్రాలు

''రెండు సముద్రాలను కలిపి ఉంచినవాడు ఆయనే. ఒకటేమో రుచికరమైనది, మధురమైనదీను. రెండోది చేదైనది, ఉప్పైన దీను. ఈ రెంటి మధ్య ఒక తెర అడ్డుగా ఉన్నది. అది వాటిని కలసిపోకుండా ఆపి ఉంచే అవరోధం'' (25: 53)

రెండు సముద్రాలు ఒకదానితో ఒకటి కలిసిపోయేటందుకు ఆయన వాటిని వదలిపెట్టాడు. అయినా వాటి మధ్య ఒక తెర అడ్డంగా ఉన్నది. అవి దానిని అతిక్రమించవు (55: 19,20) అని ఖుర్ఆన్ తెలుపుతుంది.

రెండు సముద్రాలు కలిసేచోట వాటి మధ్య ఓ తెర ఏర్పడు తుంది. ఆ తెర రెండు సముద్రాల నీరు ఒక దానిలో మరొకటి

Zaheer Ahmed Khan, Manager
Cell: 9491874087, 8520961476
Mobile: 099-66710339
Ph: 040-66710339
SUB DEPOT MARKAZI
MAKTABA ISLAMI
سب ڈپو مرکزی مکتبہ اسلامی حیدرآباد
Sole Distributor for T.S. & A.P. Under the management of Shanti trust
TRANSLATION OF QURAN, HADITH, TAFSEER & AUTHENTIC ISLAMIC BOOKS IN URDU, ENGLISH, TELUGU, HINDI & IN ALL MAJOR INDIAN LANGUAGES.
H.O: Sub Depot # 22-7-314, Chatta Bazar, Hyderabad-500 002, T.G.

కలవకుండా అడ్డుకుంటుంది. ఈజిప్ట్‌లోని నైలు నది, మధ్యధరా సముద్రంలో కలిసేటప్పుడు గల్ఫ్ ఆఫ్ మెక్సికోలోని గల్ఫ్ స్ట్రీమ్ కొన్ని వేల మైళ్ళ దూరం ప్రయాణించినా దానిలో ఉప్పు నీరు, మంచినీరు వేర్వేరుగానే ఉంటాయి. ఒకవేళ మనం అక్కడ పడవకు రెండు వైపులా ఉండే నీటిని పరీక్షిస్తే ఒకవైపు తీపిగాను, మరోవైపు ఉప్పగాను ఉండటం గమనించవచ్చు. అదే విధంగా జిబ్రాల్టర్ ప్రదేశంలో కూడా అట్లాంటిక్, మధ్యధరా సముద్రాల మధ్య ఒక అదృశ్య వారధి ఉందని యూఎస్ఏలోని ప్రఖ్యాత సముద్ర గర్భ శాస్త్రవేత్త ప్రొఫెసర్ 'హే' నిర్ధారించారు. స్వయంగా మన దేశంలోని గుజరాత్ రాష్ట్రం, సూరత్ సమీపంలోని 'ధాబేల్' సముద్ర తీరంలో కూడా ఇలాంటి దృశ్యం కానవస్తుంది. పదహారవ శతాబ్దిలో టర్కీ దేశానికి చెందిన నౌక కమాండర్ సిద్ది అలి రయిస్ ఫ్రాన్స్ సముద్రంలో మంచినీటి స్థావరం గురించి తను రాసిన 'మరారుల్ ముమాలిక్'లో ఇలా తెలిపాడు: 'ఉప్పు నీటి క్రింద మంచి నీళ్ళున్నాయి. నేను నా సైన్యం కోసం నీళ్ళు తీసుకుంటూ ఉండేవాడిని. ప్రారంభంలో అమెరికన్ కంపెనీ వారు సౌదీ అరేబియాలో నూనె తీయటానికి వెళ్ళినప్పుడు ఈరాన్ సముద్రంలోని మంచినీటి చెలమల నుండి నీరు తీసుకునేవారు. ఆ తరువాత జహరూన్ అనే ప్రాంతంలో బావులు తవ్వి నీరు తీసుకోవటం జరిగింది'. టర్కీ కమాండర్ వాటిని కనుగొనక ముందు ప్రపంచానికి ఆ విషయం తెలీదు. అయితే ఖుర్ఆన్ 1450 సంవత్సరాలకు పూర్వమే ఈ వాస్తవాలను వెల్లడి చేసిందంటే నిజంగా ఖుర్ఆన్ దైవగ్రంథమే అనే విషయం బోధపడుతుంది.

## భూగర్భ శాస్త్రం

భూమిపై మనం నివసిస్తున్న పొరను 'భూ పటలం' అంటారు. కొందరు భౌగోళిక శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపి వారు తెలుసుకున్న విషయాలను 'ఎర్త్' అనే పుస్తకంలో వ్రాయటం జరిగింది. ప్రపంచంలో చాలా యూనివర్సిటీలలో దీనిని పాఠ్య పుస్తకంగా చదివిస్తూ ఉంటారు. దీని రచయితల్లో ఒకరైన ఫ్రాంక్ ప్రెస్ పర్వతాలు భూపటమును స్థిరపరచటానికి ఉపయోగ పడతాయని వివరించటం జరిగింది. దివ్య ఖుర్ఆన్ ఇలా తెలుపుతుంది : ''మేము భూమిని పాన్పుగా చేశాము. అందులో పర్వతాలను మేకులుగా పాతాము'' (నబా : 6,7) ''ఆయన భూమిలో పర్వతాలను మేకులుగా పాతాడు. భూమిపై ఉండే సమస్త జీవకోటి దొర్లిపోకుండా ఉండాలని'' (నహ్ల్ 15). ఆధునిక భౌగోళిక శాస్త్రం ద్వారా పర్వతాలు ఎంత ఎత్తుగా ఉంటాయో అంతకంటే ఎక్కువ రెట్లు భూమి లోపలికి దిగబడి ఉంటాయి అని తెలుస్తోంది. దీన్నిబట్టి దివ్యఖుర్ఆన్‌లో తెలిపినట్లుగా ''పర్వతాలను మేకుల వలె పాతాము'' అన్న మాట ఎంత ఖచ్చితంగా సరిపోతుందో గమనించండి.

## చర్మం

విషయ పరిజ్ఞానం, బాధ మొదలగు వాటి సంబంధం కేవలం మస్తిష్కంలో మాత్రమే ఉంటుందని సాధారణంగా భావిస్తూ ఉంటారు. కానీ ఇటీవల కాలంలో చర్మంలో బాధను గ్రహించే కారకాలు ఉంటాయని తెలిసి వచ్చింది. ఈ కణాలే లేకపోతే బాధను గ్రహించే యోగ్యత మనిషికి ఉండదు. గాయాలతో ప్రభావితమైన వ్యక్తికి సూది గుచ్చినా బాధ అనిపించకపోతే అప్పుడది ప్రమాదకరంగా భావించబడుతుంది. దీని అర్థం ఏమిటంటే కాలిన కారణంగా ఏర్పడ్డ గాయం లోతు వరకు ఉందని, బాధను గ్రహించే కణాలు సైతం చచ్చిపోయాయని తెలిసిపోతుంది.

''మా ఆయత్‌లను నిరాకరించిన వారిని మేము నిశ్చయంగా అగ్నిలో పడవేస్తాము. ఇంకా వారి శరీర చర్మం కాలి కరిగిపోయిన ప్పుడల్లా దాని స్థానంలో మేము మరొక చర్మాన్ని సృష్టిస్తాము, వారు శిక్షను బాగా రుచి చూడాలని, అల్లాహ్ సర్వశక్తిమంతుడు,


STAR
Tea Sale
✆ 9440012372
మా వద్ద తాజా అస్సాం టీ పొడి హోల్‌సేల్ & రిటైల్‌గా లభించును


Near Urdu Ghar Shadikhana,
Kasba Bazar, Khammam

తన నిర్ణయాలను అమలు పరచే విజ్ఞత ఆయనకు నిండుగా ఉంది" (నిసా : 56) అని దివ్య ఖుర్‌ఆన్ హెచ్చరించటం విశేషం. థాయిలాండ్‌లోని చ్యాంగ్‌మాయి యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అనాటమీ అధిపతి ప్రొఫెసర్ తేజాసెన్ బాధను గ్రహించే కణాలపై సుదీర్ఘ కాలం పరిశోధనలు చేశారు. 8వ సౌదీ మెడికల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, '1400 సంవత్సరాల క్రితం ఖుర్‌ఆన్‌లో తెలియపర్చబడిన విషయాలన్నీ నిజాలని నా అధ్యయనం ద్వారాను, సైన్సు పరంగాను రుజువు చేయబడ్డాయి. అంతిమ దైవప్రవక్త(స) నిరక్షరాస్యులు. కనుక ఖుర్‌ఆన్ కచ్చితంగా దైవ సందేశమే. ముహమ్మద్ తనకు లభించిన జ్ఞాన జ్యోతిని మనకు అందించారు అంటూ 'లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్ రసూలుల్లాహ్ అనే సద్వచనాన్ని పలకటం ద్వారా నేను ముస్లిం (దైవ విధేయునిగా) మారిపోతున్నాను' అని తెలపటం గమనార్హం. ఈ విధంగా అనేక విషయాలు నేడు శాస్త్రీయంగా నిరూపితమవుతూనే ఉన్నాయి.

## పరలోకం

**"ఈ ఆకాశాన్నీ, ఈ భూమినీ, వాటి మధ్య ఉన్న వస్తువులనూ మేము వినోదం కోసం సృష్టించలేదు సుమా. వాటిని మేము సత్యంతోనే సృష్టించాము. కాని వారిలో అనేకులు ఎరుగరు. వారందరూ లేపబడటానికి నిర్ణయించబడిన సమయం తీర్పుదినమే" (దుఖాన్ : 38, 39)**

**"ఎవరి చేతులలో విశ్వ సామ్రాజ్యం ఉన్నదో. ఆయన ఎంతో శుభకరుడు. ఎంతో మహోన్నతుడు. ఆయన ప్రతి దానిపై అధికారం కలిగి ఉన్నాడు. మీలో మంచి పనులు చేసేవారెవరో పరీక్షించి చూద్దామని ఆయన చావు బ్రతుకులను సృష్టించాడు" (అల్ ముల్క్: 1,2)**

ఈ దివ్యఖుర్‌ఆన్ వాక్యాల ద్వారా పరలోకం ఉందని దైవం చూపిన మార్గంలో నడిచేవారికి స్వర్గం, చెడు మార్గంపై జీవించేవారికి నరకం ఉన్నాయనే సత్యం అవగతమవుతోంది. "మేము త్వరలోనే వారికి మా సూచనలను వారి చుట్టూ ఉన్న ప్రపంచంలోనూ చూపిస్తాము. వారిలోనూ చూపిస్తాము. చివరకు ఈ ఖుర్‌ఆన్ నిస్సందేహంగా సత్యమైనదని వారికి విశదమై పోతుంది (41: 53) అనే దైవ వాక్యం నేడు నిరూపితమవ్వటం విశేషం. ముఖ్యంగా తల్లి గర్భంలోని శిశువు నిర్మాణం, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పుకు తెర ఎత్తిన డీఎన్ఏ ఒక మనిషిలో ఉండే మొత్తం జీవకణాలలోని డీఎన్ఏ పోగులు కలిపితే అది కోటాను కోట్ల మైళ్ళ చుట్టుకొలత కలిగిన మన సూర్య కుటుంబాన్ని చుట్టి వేస్తుందట. ఏ ఇద్దరు మనుషుల్లోనూ డీఎన్ఏ ఒకేలా ఉండదో ఏ ఇద్దరి వేలిముద్రలు ఒకేలా ఉండవో అలాగే నేడు ఆధార్ కార్డుకు ఆధారం వేలిముద్రలే కావటం మనకు అనుభవమే. ఈనాడు సైన్స్ ప్రతి దానికి ఒక వ్యతిరేక విషయాన్ని తెలుపుతుంది అనేది తిరుగులేని వాస్తవం. ప్రతి దాని ఉనికి తన వ్యతిరేకతతో ముడిపడి ఉంది. అందుకు అయస్కాంతాన్ని ఉదహరించటం జరిగింది. అయస్కాంతానికి ఒకవైపు ఉత్తర ధృవం, మరోవైపు దక్షిణ ధృవం ఉంటుంది. ఒకవేళ ఒకవైపు పోల్ (ధ్రువం) అంతం అయితే రెండవ పోల్ తనకు తానే అంతం అయిపోతుంది. అంటే ఒక వస్తువు ఉనికిలోకి వచ్చినప్పుడు దాని వ్యతిరేకం కూడా ఉందని రుజువయ్యింది. ప్రపంచం మన ముందుంది అంటే దానికి కూడా వ్యతిరేక ప్రపంచం ఉండాల్సిందేగా. అదే పరలోకం. ఈనాటి శాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం వ్యతిరేక ప్రపంచం అంటే పరలోకమే. అది మన ప్రపంచానికి సమతుల్యమైన ఉనికి కలిగి ఉంది. డాక్టర్ నాన్ అభిప్రాయం ప్రకారం ఆంటి వరల్డ్ ఇప్పుడు ఉంది. కాని అది మనకు అతీతంగా ఉంది. మన ప్రపంచానికి సమతుల్యం కలిగి ఉనికిలో ఉంది. జెఎస్ హెల్డెన్ ఇలా అంటున్నాడు. 'అంతమయిపోయే ఈ ప్రపంచం వెనుక మరొక ప్రపంచం ఉందని నమ్మటానికి కష్టమేమీ లేదు' (ఫిలాసఫికల్ బేసిస్ ఆఫ్ బయోలజీ- పేజీ 38) మాక్స్ ప్లాంక్ తను వ్రాసిన Universe in the light of Modern Physics గ్రంథంలో, కనిపిస్తున్న ఈ ప్రపంచం కాక మరొక వాస్తవమయిన ప్రపంచం ఉంది అన్నాడు. అది మానవ భావాలకు అతీతంగా ఉంది. దివ్య ఖుర్‌ఆన్ బోధనలన్నీ దేవుని ఏకత్వం, దైవదౌత్యం, పరలోకం (తౌహీద్, రిసాలత్, ఆఖిరత్) చుట్టూ తిరుగుతూ ఉంటాయి. ఖుర్‌ఆన్‌లో సముద్రపు లోతులలో పరిస్థితులు, అలల గురించి, వర్షపు మబ్బుల గురించి ఇలా అనేక విషయాలు శాస్త్రీయంగా నిరూపితమయ్యాయి. ఏ దైవమయితే మనిషికి దేహాన్ని, ఆత్మను ప్రసాదించాడో ఆయనే మానవ యంత్రాన్ని నడిపే, సద్వినియోగం చేసే విధానాన్ని కూడా తన అంతిమ గ్రంథంలో విశదీకరించాడు. కాబట్టి సైన్సు ఖుర్‌ఆన్‌ను ధ్రువీకరించేది అని అవగతమవుతోంది.

కావున ఈ పవిత్ర రమజాన్ మాసంలో దివ్య ఖుర్‌ఆన్‌ను ఇతోధికంగా అధ్యయనం చేసి ఇహపర లోకాలలో సాఫల్యాన్ని పొందే సద్బుద్ధిని ప్రసాదించమని విశ్వ ప్రభువైన అల్లాహ్‌ను వేడుకుందాం (ఆమీన్) ✤

కె.ఎం.ఎ. సుబ్‌హాన్

# పేదరిక నిర్మూలనకు ఏకైక మంత్రదండం ఇస్లామీయ (ఖిలాఫత్) ఆర్థిక వ్యవస్థ!



**ఇస్లాం- ఒక సంపూర్ణ జీవన వ్యవస్థ.** ఇది మానవుడిని వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ అన్ని రంగాలలో మార్గదర్శకత్వం వహిస్తుంది. ఇస్లామీయ విశ్వాసం, భావన (అఖీదా, ఫిక్ర్)ల ప్రకారం "మనిషి సృష్టి కేవలం దైవారాధన కోసం మాత్రమే జరిగింది". ఆరాధన అనగానే మనకు కొన్ని ఆచార, మత సంప్రదాయాల సమాహారమే కనిపిస్తుంది. ఇది సరైంది కాదు. అన్ని రంగాలలో దైవాదేశ పాలన, స్థాపనయే అసలైన ఆరాధన. "నా నమాజ్, నా సకల ఉపాసనా రీతులు, నా జీవనం, నా మరణం- సమస్తమూ సకల లోకాల ప్రభువైన అల్లాహ్ కోసమే" (6: 161) అని ప్రకటించి, ఆచరించడమే అసలైన దైవారాధాన. విశ్వ సామ్రాట్టు అల్లాహ్ ముస్లిం సమాజాన్ని "మానవుల కోసం, మానవుల నుండి, మానవుల శుభ సంక్షేమాల (ఖైర్) కోసం" వెలికితీశాడు. అంటే ముస్లింలు ఈ వాతావరణానికి, జీవావరణానికి, ధర్మావరణానికి వరప్రసాదంలా జీవించాలి. ఇందుకు అవసరమైన అవగాహన, ఆచరణలను సంచార ఖుర్‌ఆన్‌గా పంపబడిన చివరి దైవప్రవక్త ముహమ్మద్(స) బోధనల నుండి స్వీకరించాలి.

ఇస్లాం - దైవదత్త జీవన విధానం అయిన కారణంగా దీనిని "దీనుల్ ఫిత్రత్" ప్రకృతి సహజ ధర్మం అని అంటారు. ఈ ప్రకృతి సమస్తం సకల జీవరాశులకు అద్భుతమైన, విశాలమైన విస్తరిగా ఉపాధి వేదికగా ఏర్పరచబడింది. జీవనరాశుల్లో ఉన్నత జీవి మానవుడు (అష్రఫుల్ మఖ్‌లూఖాత్), ఈ భూమిపై "ఖలీఫా" (దైవ ప్రతినిధి)గా నియమించబడ్డాడు. ఈ నియామకమే మనిషికి గౌరవోన్నతులను ప్రసాదించింది. మనిషి తన గౌరవానికి తగినట్లుగా జీవించేందుకు అవసరమైన జ్ఞానం, ఆచరణ, శిక్షణ కూడా అతనికి ఇవ్వబడింది. ఇస్లామీయ జీవన సుందర సౌధానికి, దాని నిర్మాణానికి ఉత్తమ వ్యక్తిత్వాలు అవసరం. భావదాస్యానికి, మానసిక బలహీనతలకు లోనుకాని ఉత్తమ వ్యక్తిత్వాలు అవసరం. ఇటువంటి వ్యక్తిత్వాలు ఆకాశం నుంచి ఊడిపడరు. చెట్లకు కాయరు. మానవ సమాజం నుండి మాత్రమే అందుకు అవసరమైన వ్యక్తిత్వాలు లభిస్తాయి.

ఇస్లామీయ విశ్వాస ప్రకటన ద్వారా ఒక విశ్వాసి సమస్త సృష్టితాల దాస్యం నుండి విముక్తుడవుతాడు. కేవలం సృష్టికి ఆవలనున్న విశ్వ సామ్రాట్టు, విశ్వ ప్రభువు అల్లాహ్‌కు మాత్రమే దాసుడవుతాడు. నిజమైన స్వేచ్ఛా జీవిగా ఉనికిలోకి వస్తాడు. రెండవ మూలస్తంభం "సలాత్" (నమాజ్), సదరు దైవ విశ్వాసి ప్రకటనకు ఆచరణ రూపంగా ప్రారంభమవుతుంది. తాను చేసిన ప్రకటనకు అవసరమైన క్రమశిక్షణ, శక్తిని పొందేందుకు, అర్థం చేందుకు ప్రతి రోజు 5 సార్లు శక్తికి మూలమైన అల్లాహ్ నుండి

శక్తి, ప్రేరణ, మార్గం (హిదాయత్) పొందుతాడు. ఈ శిక్షణలో భాగంగా విశ్వమానవ సౌభ్రాతృత్వ భావనకు ప్రతీకగా మారేందుకు, అంతర్జాతీయ భావనలో లీనమయ్యేందుకు, ఏకేశ్వర ప్రథమ ఆలయం "కాబా"ను సందర్శించేందుకు హజ్ యాత్రకు (ఆర్థిక అర్హత గలవాడుగా) సమాయత్తం అవుతాడు. ఈ క్రమంలోనే తన అంతర్బాహ్యాలలోని కల్మషాలను కడిగివేసుకునేందుకు ప్రతి ఏడాదిలో ఒక నెల ఉత్తమ వ్యక్తిత్వ వికాస శిక్షణను రమజాన్ ఉపవాసాల ద్వారా పొందుతాడు. మానసిక శారీరక ఆరాధనలతో పాటుగా ఆర్థిక ఆరాధనకు కూడా జకాత్ ద్వారా పూనుకుంటాడు.

ఇస్లాం - ఒక సంపూర్ణ జీవన విధానమైన కారణంగా దానికి ఒక సామాజిక సిద్ధాంతం వుంది. అందులో మానవులందరు జన్మ రీత్యా సమానులే అనే విశ్వాసం వుంది. రంగు, ప్రాంతం, భాష, కుల, మత, జాతి, లింగ భేదాలు లేకుండా మానవజాతి సమస్తం తొలి జంట సంతానమే. కనుక, మానవులంతా సమానమే అనే సామాజిక విశ్వాసం ముస్లిం సంఘం కలిగి వుంటుంది (ఉండి తీరాలి). దాని రాజకీయ వ్యవస్థ అత్యంత పారదర్శకంగా, పక్షపాత రహితంగా, మానవ హక్కులే కాదు, పశుపక్షాదుల హక్కులు సైతం నెరవేర్చేలా వుంటుంది (ఉండి తీరాలి). ఇక దాని న్యాయ వ్యవస్థ అందరికీ సమన్యాయం అందించేదిగా వుంటుంది. పాలకుడైనా, పాలితుడైనా, స్త్రీ అయినా, పురుషుడు అయినా, అధికారి అయినా, పౌరుడు అయినా అందరికీ న్యాయం సత్వరంగా సమంగా అందించబడుతుంది (అందించబడాలి). ఇస్లామీయ ఆర్థిక వ్యవస్థ ప్రజలందరి అవసరాలు తీర్చేదిగా, అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించేదిగా, దేశాన్ని ఆర్థిక సమృద్ధితో, పౌరులకు గౌరవనీయమైన జీవితం అందించేదిగా, పౌష్టికాహారం, ప్రామాణిక విద్య, ఉత్తమస్థాయి వైద్యం, అతిథికి కనీసం 3 రోజులు ఆతిథ్యం ఇస్తూ అతిథి కోసం ప్రత్యేక గది కేటాయించగల గృహం కల్పించేదిగా వుంటుంది. ఈ నేపథ్యంలోనే ఇస్లామీయ ఖిలాఫత్ ఆర్థిక వ్యవస్థను తెలుసుకోవడం చాలా అవసరం. నేడు రాచరిక ఆర్థిక వ్యవస్థ గురించి, ఫాసిస్టు జాత్యాహంకార ఆర్థిక వ్యవస్థ గురించి, సోషలిస్టు, కమ్యూనిస్టు, క్యాపిటలిస్టు ఆర్థిక వ్యవస్థల గురించి తెలిసినంతగా ఖిలాఫత్ ఇస్లామీయ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రపంచానికి తెలియకపోవడం ఒక విషాదమే కాదు ఒక చారిత్రక హానికరం కూడా. ప్రజలు సదరు ఆర్థిక వ్యవస్థ నుండి లబ్ది పొందలేకపోవడానికి ఈ నిర్లక్ష్యం ఒక ప్రధాన కారణంగా వుంది.

ఈ సృష్టిలోని సంపదకు సంబంధించి "ఆయనే (అల్లాహ్‌యే) ధరణిలో వున్న సమస్తాన్ని మీ కొరకు సృష్టించినవాడు" (2:21) అనే విశ్వాసం ఇస్లామీయ ఖిలాఫత్ వ్యవస్థ కలిగి వుంటుంది. ఈ సృష్టి సమస్తం అల్లాహ్‌దే అయినప్పుడు అందులోని సంపద సమస్తానికి నిజ వారసుడు, అధిపతి కూడా అల్లాహ్‌యే. మనిషి ఆయన ఖలీఫాగా, ప్రతినిధిగా మాత్రమే బాధ్యత వహించవలసి వుంటుంది. ఈ మూల సూత్రం నుండియే ఇస్లామీయ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం అవుతుంది. నిజానికి మనిషి విశ్వప్రభువుకు చెందిన ఈ వాతావరణం, జలావరణం భూ ఆవరణాల నుండి మాత్రమే సంపదను పొందుతున్నాడు. ఎకనామిక్స్ అంటే సంపదకు సంబంధించిన శాస్త్రమని ఒక హైస్కూలు విద్యార్థి నేడు తకీమని సమాధానం చెప్తాడు. మనిషి పై మూడు ఆవరణాల నుండి మాత్రమే ముడి సంపదను పొందుతాడు. ఈ సంపదను వెలికి తీసేందుకు, ఈ ముడి సంపదను ఉపయోగిత సంపదగా మార్చేందుకు అవసరమైన ప్రతిభలను కూడా మనిషి కోరి తెచ్చుకోవడం లేదు. పై ఆవరణాలలో నిక్షిప్తమైయున్న తరగని ఖజానా నుండి సంపదను సృష్టించి, తనకు తన తోటి సామాజిక సభ్యులకు అవసరమైన వస్తు సేవల కల్పన చేయాలి. మనిషి భూమిపైకి రాకముందే అతనికి అవసరమైన అన్ని వనరులు, వసతులు ఇక్కడ కల్పించబడి ఉన్నాయి. అలాగే మనిషిలోని ప్రతిభలు కూడా మనిషి తాను కోరి తెచ్చుకున్నవి కూడా కావు. రూపం, మేధస్సు, తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు కూడా మనిషి కోరి తెచ్చుకున్నవి కావు. ఇవన్నీ దైవ ప్రసాదితాలేనని ఇస్లాం ప్రకటిస్తుంది.

కనుక తనది కాని ప్రకృతి నుండి, వాతావరణాల నుండి, తన స్వంతం కాని ప్రతిభల నుండి సృష్టించబడిన "సంపద" తన స్వంతం అని చెప్పడం ఎంతమాత్రం న్యాయం కాదు. పైగా ఇది దౌర్జన్యమే అవుతుంది. ఇందుకు ఒక ఉదాహరణగా ఒక పండ్ల చెట్టును తీసుకుందాం. ఈ చెట్టు భూమిలోని సారం నుండి శక్తిని, నీటి నుండి జీవాన్ని, సూర్యరశ్మి నుండి క్వాంటం శక్తిని స్వీకరించి ఎదుగుతుంది. వేర్లు తాము సంపాదించిన సారం, జలం తమ స్వంతమేనని భావించవు. వాటిని మొక్క భాగాలన్నింటికీ సరఫరా చేస్తాయి. అలాగే ఆకులు తాము సృష్టించిన హరిత శక్తిని తమ వరకే **"హాజా మిన్ ఫజ్‌లి రబ్బి"** అని చెప్పి దాచుకోవు. దానిని మొక్క భాగాలన్నింటికీ అందిస్తాయి. ఒకానొక దశలో వృక్షంలోని శక్తిని "అదనపు ఫలితం పండ్లు"గా మార్చి ఇతర జీవులకు అందిస్తుంది. ఇది తన కోసం కాదు, తాను ఎవరెవరి ద్వారా లబ్ది పొందిందో వారందరికీ ఉపయోగపడేందుకు పండ్ల రూపంలో బదులు ఇస్తుంది. మనిషి కూడా సంపాదనా క్రమంలో ఇదే విధంగా ఉండాలి. సమాజంలోని అనేకుల సేవల ద్వారా సంపాదిస్తాడు. తనకు, తన కుటుంబానికి, వారి అవసరాలకు పోగా మిగిలిన దానిని సమాజానికి పేబ్యాక్ చేయాలి. అలా చేయకుండా ఉండటం దైవ ధిక్కారం, దైవద్రోహం, విశ్వాస ఘాతుకం అవుతుంది. ఇస్లామీయ ఖిలాఫత్ వ్యవస్థ ఈ ఆర్థిక సమతుల్యతను చక్కగా నియంత్రించి, నిర్వర్తిస్తుంది.

ఈ అధిక సంపద నుండియే ఇస్లాం ''జకాత్'' చెల్లింపును కోరు తుంది. ఇస్లాం డబ్బుకు బదులుగా డబ్బును తీసుకొనే ''వడ్డీ'' వ్యవస్థను నిషేధించింది. వడ్డీ వ్యాపారాన్ని ''దైవంతో, దైవప్రవక్తతో యుద్ధం''గా ప్రకటించింది. బైతుల్‌మాల్ అనబడే సామాజిక ధనాగారంలో జమ చేయబడిన సదకా, జకాత్‌లను సామూ హికంగా, ప్రణాళికాబద్ధంగా పేదరిక నిర్మూలన కోసం ఖర్చు చేస్తుంది. ఈ సామూహిక, ఆర్థిక ఆరాధన, ఒక ఆర్థిక మంత్ర దండంగా మారిపోతుంది. చరిత్రలో కేవలం పాతికేళ్ళలో ఇస్లాం పేదరికాన్ని నిర్మూలించింది. మనిషి తాను కోరి పేదవానిగా జీవిం చవచ్చు కానీ పేదవానిగా జీవించడం సాధ్యం కాని విషయంగా మార్చివేసింది. ప్రవక్తశ్రీ అనుచరులు ఈ ఆర్థిక మంత్రదండాన్ని ఉపయోగించి జకాత్ స్వీకరించేవారే లేని ఉత్తమ సమాజాన్ని నెలకొల్పారు. అందరూ జకాత్ చెల్లించే ఆర్థిక స్థాయికి ఎదిగారు. ఈ పోగు పడ్డ జకాత్‌ను అప్పటి బానిసల విముక్తి కోసం విశేషంగా వినియోగించారు. ఈ దైవాదేశాన్ని పాటించినంత కాలం ఇస్లా మీయ సంక్షేమ ఖిలాఫత్ రాజ్యం, అత్యంత ఆదర్శవంతంగా విరాజిల్లింది. శాస్త్ర సాంకేతిక రంగాలు విశేషంగా అభివృద్ధి సాధిం చాయి. 300 ఏండ్లు ప్రపంచపటంపై కేవలం ముస్లిం శాస్త్ర సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు మాత్రమే కనిపించారు.

నేడు ఒక సర్వే ప్రకారం కేవలం ఒక్క హైదరాబాద్ నగరంలోనే ప్రతి ఏడాది వేయికోట్ల జకాత్ దానంగా ఇవ్వబడుతుంది. కానీ ఉమ్మత్‌లో సామూహికత, ప్రణాళికాబద్ధత లేని కారణంగా ఈ జకాత్ ద్వారా పేదరిక నిర్మూలన జరగడం లేదు. జకాత్ చెల్లిం పుల్లో కూడా దైవాదేశాలు వెనకతట్టు పడుతున్నాయి. చెల్లించేవాని మనోకాంక్షయే ప్రధాన పీటపై కూర్చొని వుంటుంది. ''జకాత్ నిధులు 1) నిరుపేదలకు (ఫుఖ్‌రా), 2) అక్కరలు తీరని వారికీ (మసాకీన్), 3) జకాత్ వసూలు చేసేవారికి (ఆమిలీన్), 4) హృదయాలను గెలుచుకోవడం అవసరమైన వారికి (తాలీఫె ఖులూబ్), 5) బానిసల విముక్తికీ (ఇప్పుడు ఖైదీల విముక్తికి - ఫిర్రిఖాబి), 6) ఋణగ్రస్తుల సహాయానికీ (గారిమీన్), 7) దేవునిమార్గంలో పనిచేసేవారికి (ఫీ సబీలిల్లాహ్), 8) బాటసారుల కోసం (ఇబ్నుస్సబీల్) కోసం వెచ్చించాలి (9: 60). ఈ కారణంగానే నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ జకాత్‌ను ఒక ఆర్థిక మంత్రదండంగా అభివర్ణించారు. నేటి ముస్లిం సమాజం శుభ సంక్షేమాల ఇస్లామీయ సైద్ధాంతిక విజ్ఞానాన్ని మొత్తంగా పారబోసేసి కేవలం భాండాన్ని (కుండను) భద్రంగా దాచుకొనివుంది. కుండ అందాన్ని పొగుడుకుంటూ జీవిస్తుంది.

ముస్లిం ఉమ్మత్, నేటి ప్రపంచం ముందు ఇస్లామీయ ఆర్థిక నిర్మాణాన్ని, సిద్ధాంతాన్ని ఒక ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించి ఆచరించాలి. ప్రపంచం మొత్తం నేడు ఆర్థికంగా కల్లోలానికి గురై వుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ దాని మాతృభూమి అమెరికాలో కుదేలయ్యింది. సోషలిస్టు వ్యవస్థ దాని మాతృభూమి రష్యాలో అటక మీదకు చేరిపోయింది. ఈ పరిస్థితుల్లో ఇస్లామీయ ఖిలాఫత్ ఆర్థిక వ్యవస్థను, వడ్డీరహిత ఆర్థిక, సహకార వ్యవస్థను దాని స్థాపనా విధానాన్ని ఒక శాస్త్రంగా, ఒక అవసరంగా ప్రపం చానికి పరిచయం చేయవలసి వుంది. ప్రజాభిప్రాయాన్ని ఇస్లాంకు సానుకూలంగా మార్చేందుకు ఇది ఒక అద్భుత అవకాశం. ఇందుకోసం ఇస్లామీయ ఉద్యమ సంస్థ ముస్లిం ఉమ్మత్‌ను కూడా తప్పక సంసిద్ధం చేయవలసి వుంటుంది. అందుకు తగిన ఆచరణాత్మక, విధానాలు అవలంబించవలసి వుంది. ✤



యం.ఏ ఆరిఫ్, కొత్తగూడెం

# రమజాన్ శుభాలను జారవిడుచుకోరాదు!



**ప్రపంచ వ్యాప్తంగా** ముస్లింలందరూ భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు పాటించే రమజాన్ వసంతం మరి కొద్దిరోజుల్లో మన ఇంటికి రాబోతుంది. ఎన్నో వరాల మూటలు మోసుకొచ్చే, మనమెంతో ప్రేమించే పవిత్ర రమజాన్ మాసం మరల మన జీవితపు తలుపు తట్టబోతోంది.

ఇంటికి అతిథులు వచ్చే సమయానికి ఇల్లు శుభ్రంగా ఎలా ఉంచుతామో, రమజాన్ మాసం కంటే ముందే మన ఆంతర్యంలో ఉన్న అసూయ, ద్వేషం, పేరాశ, కాపట్యం, ప్రాపంచిక ప్రేమ వంటి వాటిని కూడా శుభ్రం చేసుకోవాలి.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం రమజాన్ మాసం కోసం రెండు నెలల ముందు నుంచే ఎదురు చూసేవారు. ఉపవాసాలు పాటించేందుకు, దానధర్మాలు చేసేందుకు సిద్ధమయ్యేవారు. అనుచరులకు కూడా రమజాన్ వరాల గురించి చెప్పేవారు.

రమజాన్ నెల సాంతం స్వర్గపు ద్వారాలు తెరువబడుతాయి.

నరక ద్వారాలు మూసి వేయబడుతాయి. అందులోని ఒక రాత్రి వేయి మాసాల కన్నా ఘనమైనది. దాని మేలును కోల్పోయిన వాడు సర్వాన్నీ కోల్పోయినట్టే. రమజాన్ నెల సహనం వహించవలసిన నెల, సానుభూతి వహించవలసిన నెల. ఈ రమజాన్ నిరుపేదల పట్ల సానుభూతి కనబరిచే నెల. నిరుపేదల పట్ల సానుభూతి కేవలం రమజాన్ మాసంలోనే కాదు జీవితాంతం సానుభూతి చూపించాలన్నదే అసలు ఉద్దేశం. రమజాన్ మాసంలో ఉపవాసాలు తప్పనిసరి చేయబడ్డాయి. ఉపవాసాల వల్ల మనిషికి పేదల ఆకలి బాధ అర్థం అవుతుంది.

పేదల ఆకలి బాధ అర్థం చేసుకోవాలని ఉపవాసం ఉండడం లేదు, అల్లాహ్ ఆదేశించినందు వల్లనే ఉపవాసం ఉంటున్నాము. అయితే, దాని వల్ల మనకు తోటి ప్రజల ఆకలి బాధ కూడా తెలిసి వస్తుంది.

మనిషిని ఆకలి దప్పికలకు గురి చేయడం రమజాన్ ఉద్దేశం కాదు, దైవభీతిని నూరిపోయడమే దాని ఉద్దేశం. దైవప్రవక్త ఇలా బోధించారు: ఎవరైతే నిష్కల్మషమైన విశ్వాసంతో అల్లాహ్ ప్రసన్నతను, ఆయన ప్రసాదించే పుణ్యాన్ని పొందాలన్న కోరికతో ఉపవాసం పాటిస్తారో అల్లాహ్ అతని పొరపాట్లను క్షమిస్తాడు.

రోజా డాలు వంటిది మీలో ఎవరైనా రోజా పాటిస్తున్నట్లైతే, ఆ దినాన నోటితో అశ్లీలమైన పలుకులు పలకరాదు, ఇతరులెవరైనా తిట్టినా, జగడానికి దిగినా, నేను రోజా పాటిస్తున్నాను అని చెప్పాలి.

రమజాన్ సహనం వహించవలసిన నెల. సహనానికి ప్రతిఫలం స్వర్గం. పవిత్ర రమజాన్ సత్కార్యాల సమాహారం. ఈ మాసంలో దైవకారుణ్యం విశేషంగా వర్షిస్తూ ఉంటుంది. ఆచరించే ప్రతీ

# దైవభీతిని పెంపొందించడమే ఉపవాసాల లక్ష్యం

- అబ్దుల్ సత్తార్, మహబూబాబాద్

"ఆరిఫ్ భాయ్ బాగున్నావా? ఈ రోజు ఏంటి స్పెషల్? పొద్దుపోయాక వచ్చినవ్ కూరగాయలకు?" అని తన డైలీ కస్టమర్‌ను అడిగాడు కృష్ణ. "బ్రదర్! నీకు తెలిసిందే కదా.. రమజాన్ ఉపవాసాలు రేపట్నుండి మొదలు కాబోతున్నాయి! తాజా కొత్తిమీర, టమాట ఇంకా కొన్ని కూరగాయలు తీసుకెళ్దామని వచ్చాను" అన్నాడు ఆరిఫ్.

"ఓహో! అందుకేనా? అప్పట్నుంచి మసీదుల్లోనుంచి సైరన్‌లు వినిపించాయి. ఏది ఏమైనా ఆరిఫ్ భాయ్ ఈ మాసమంతా ముస్లిం సోదరులు ఎంతో బిజీగా ఉంటారు. సాయంత్రం కాగానే ఇఫ్తార్ పార్టీలు, హలీం ఇంకా ఎన్నో రుచికరమైన వంటలతో సందడే సందడి! మసీదులు కిటకిటలాడుతుంటాయి. అలాగే షాపింగ్‌తో బజార్లన్నీ రద్దీగా మారుతాయి...." అంటూ రమజాన్ పట్ల తనకున్న అవగాహనను తెలియజేశాడు కృష్ణ.

❖❖❖

రమజాన్ రోజాలు ప్రారంభమై వారం రోజులు కావస్తోంది. ఆరిఫ్ తను కూరగాయల కొరకు కృష్ణ వెజిటబుల్ మార్కెట్‌కు వస్తూ పోతున్నాడు. ఆ రోజు సాయంత్రం... కృష్ణ, అతని భార్య ఏదో విషయమై గొడవ పడుతున్నారు. "ఎన్నిసార్లు చెప్పినా అదే అశ్రద్ధ! వారం రోజుల సంపాదన ఒక్క క్షణంలో మాయం చేస్తావు" అంటూ భర్త భార్యను కోప్పడటం విన్న ఆరిఫ్ అప్పుడే... 'ఏమైందమ్మా? ఏమైనా పోగొట్టుకున్నారా?' అంటూ ఆరా తీశాడు. "ఇదిగో నిన్న నీవు టమాటాలు తూకం వేస్తుంటే అంతలో నీ చేతి ఉంగరం జారిపడినట్లుంది. అది నా భార్య సబా సుల్తానకు దొరికింది" అంటూ కృష్ణకు ఆ ఉంగరాన్ని చూపించాడు ఆరిఫ్.

"ఆరిఫ్‌భాయ్! నిజంగా నీ రుణం తీర్చుకోలేను. మొన్ననే లక్షపెట్టి కొన్నాను ఆ డైమండ్ రింగ్! చాలా చాలా థ్యాంక్స్..." అంటూ ఆరిఫ్‌ను పొగడ్తల్లో ముంచెత్తుతున్నాడు కృష్ణ. "రమజాన్ అంటే హరీస్, హలీం కాదు! ఇది షాపింగ్ కూడా ఎంత మాత్రం కాదు. ఉపవాసాల లక్ష్యం దైవభీతి. మనిషిలో దైవభీతిని పెంపొందించడమే రోజా అసలు ఉద్దేశ్యం. అలాగే ఈ మాసంలో మానవులకు మార్గదర్శనం కొరకు ఖుర్‌ఆన్‌ను కానుకగా పంపాడు ఆ దైవం" అంటూ రమజాన్, రోజా, ఖుర్‌ఆన్ గురించి వివరించాడు ఆరిఫ్.

"భయ్యా! రమజాన్ పట్ల నా అపోహ తొలిగిపోయింది. దయచేసి ఈ పండుగ సందర్భంగా ఖుర్‌ఆన్‌ను కానుకగా ఇవ్వాలి" అంటూ ఆత్మీయతతో అడిగాడు కృష్ణ. "నువ్వు అడగడం కాదు- ఇవ్వడం నా బాధ్యత" అంటూ అంతే ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారిద్దరూ!

సత్కార్యానికి పుణ్యఫలం అనేక రెట్లు అధికం చేసి ప్రసాదించడం జరుగుతుంది.

ఈ నెలలో ఆచరించే ఒక్కొక్క సత్కార్యానికి 70 రెట్లు అధికంగా పుణ్యాన్ని ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానం చేసాడు. నఫిల్ నమాజ్ చేస్తే ఫర్జ్ పుణ్యం, ఫర్జ్ ఆచరిస్తే 70 ఫర్జ్‌ల పుణ్యం ఇస్తానని అల్లాహ్ తెలిపాడు. రమజాన్ శిక్షణ అత్యున్నతమైనది.

ఒక విశ్వాసి ఆరాధన సమయంలో తోటి సోదరులతో ఏకమవ్వడం ఇఫ్తార్ వేళల్లో తినుబండారాలు పంచుకోవడం వల్ల ప్రేమ, అనురాగం, సోదరభావం వెల్లివిరుస్తాయి.

ఈ మాసంలో చిత్తశుద్ధితో ఆరాధనలు చేసిన వారి పూర్వ పాపాలన్నీ క్షమించబడతాయి. కానీ, నాలుగు పాపాలు మాత్రం పవిత్ర రమజాన్ రోజాలు పాటించి ఆరాధనలు చేసినా క్షమించబడవు. వారు ఎవరంటే, బంధుత్వ సంబంధాలు త్రెంచేవారు, మనసులో పగ, ద్వేషం, అసూయ కలిగిన వారు. తల్లిదండ్రులకు అవిధేయత చూపేవారు, మద్యం త్రాగేవారు.

అల్లాహ్ పట్ల భక్తీ శ్రద్ధలు కేవలం రమజాన్ నెలకు మాత్రమే పరిమితం కాకూడదు. నెలరోజుల పాటు కఠిన ఉపవాసాలతో దైవాదేశాలను పాటించి దైవ ప్రసన్నతను పొందడానికి ఏ విధంగా ప్రయత్నించామో అదేవిధంగా సంవత్సరమంతా దైవ ప్రసన్నత కోసం శ్రమించాలి, అప్పుడే మనం రమజాన్ శుభాలను పూర్తిగా అందుకున్న వారమవుతాం.

నెలరోజుల ఉపవాసాలు మనకు నేర్పే పాఠాలను సంవత్సర మంతా గుర్తుంచుకోవాలి. ఉపవాసాల ద్వారా ఆకలిదప్పులు ఎలా బాధిస్తాయో అనుభవపూర్వకంగా తెలుసుకున్న మనం పేదల ఆకలి బాధలను మరచిపోరాదు.

రమజాన్ మాసంలో ఈ వరాలను మనం కోల్పోతే మరల సంవత్సరం వరకు పొందుతామా లేదా అనేది ఎవరికి తెలవదు. ఈ అతిథి మన మధ్య 29 లేదా 30 రోజులు మాత్రమే ఉంటాడు. కాబట్టి షాపింగ్‌ల పేరుతో సమయాన్ని వృధా చేసుకోకూడదు. రమజాన్ మాసం విందు భోజనాల కోసం కాదు. ఇది ఆరాధనల మాసం. ఇందలి ప్రతీ నిమిషం అమూల్యమైనది.

# కారుణ్య తరంగం రమజాన్



మదీహా అర్జుమంద్

**బీడు పడిన** భూములకు వర్షం ఎలా ప్రాణం పోస్తుందో, అలాగే పవిత్ర రమజాన్ మాసం విశ్వాసుల ఆంతర్యాలను పులకింప జేస్తుంది. ఈ మాసంలో ఎంతటి కఠిన హృదయాలైనా ఎంతో కొంత మెత్తబడతాయి. ఈ రుతువులోని శుభంవల్ల మసీదులన్నీ భక్తులతో కిటకిట లాడిపోతాయి. నలువైపులా పవిత్ర ఖురాన్ పారాయణా పరిమళం గుబాళిస్తూ ఉంటుంది. ఇతర రోజుల్లో నమాజులు చెయ్యని వారు కూడా ఈ నెలలో నమాజులు చేయడం ప్రారంభిస్తారు. ఇతర రోజుల్లో ధర్మాధర్మాలను గురించి అంతగా పట్టించుకోని వారు సైతం ఈ నెలలో రోజాలు పాటించడం మొదలుపెడతారు. ఎటుచూసినా ఒక విధమైన భక్తిభావం, చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం కనబడుతుంది. ఇదంతా దైవాదేశ పాలనలో, సామూహికతలో ఉన్న శుభం. అలాకాకుండా, ఎవరి ఇష్టం వచ్చినప్పుడు వారు రోజాలు పాటిస్తే - నెల రోజులు పూర్తి చేసినప్పటికీ - మానవుల జీవితాల్లో ఈ మహత్తర రుతువు వచ్చేదే కాదు. అందుకే వివేక స్రష్ట అయిన దేవుడు విశ్వాసులందరూ ఒకే మాసంలో, ఒకేసారి సామూహికంగా వ్రతం పాటించాలని ఆదేశించాడు. దీనివల్ల మనిషిలో ఏ కొద్దిపాటి విశ్వాసం ఉన్నా అతను ఈ తరుణం రాగానే స్పందిస్తాడు. హృదయాంతరాళాల్లోని విశ్వాస కుసుమాన్ని వాడిపోకుండా, దాన్ని మరింత తాజాగా, మకరందభరితంగా తీర్చిదిద్దుకుంటాడు. ఒకవేళ ఎవరి మనసులోనైనా విశ్వాస బీజమే లేకపోతే ఎంతటి శుభతరుణమైనా, ఎలాంటి వసంత రుతువైనా ఎలాంటి ప్రయోజనం చేకూరదు. రుతువు వస్తుంది, వెళ్ళిపోతుంది. కాని ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా వారిలో ఎటువంటి మార్పూ సంభవించదు. ఉదాహరణకు, వర్షరుతువు వస్తూనే సారవంతమైన భూములు పచ్చదనంతో కళకళలాడతాయి, పులకిస్తాయి, పరవశిస్తాయి. ఏకొద్దిపాటి సారం కలిగిన భూములైనా నూతనోత్తేజంతో నవనవలాడతాయి. ఇదీ రుతువులో ఉన్న శుభం. కొద్దిపాటి సారం కలిగినవి కూడా రుతువులోని శుభాన్ని అందిపుచ్చుకోగలుగుతాయి. ఇక ఏ

వ్యక్తి సంస్కార, సంఘ నిర్మాణ
నైతిక పథకం
గీటురాయి
వారపత్రిక

భూములైతే వర్ష రుతువు వచ్చినప్పటికీ ఏ మాత్రం పులకించవో, వాటిలో ఓ గరిక పూసైనా మొలవదో అలాంటి భూముల్లో సారం పూర్తిగా క్షీణించిందని, ఉత్పత్తి సామర్ధ్యం మాట అటుంచి, కనీసం అంకురించే గుణం కూడా అవి కోల్పోయాయని అర్ధం చేసుకోవాలి. ఇదే విధంగా పవిత్ర రమజాన్ రాగానే ఏ కొద్దిపాటి విశ్వాసం ఉన్నవారైనా రమజాన్ రుతువుకు స్పందిస్తారు. మిగతా పదకొండు నెలల కాలం ఎంత ఏమరుపాటులో గడిచినప్పటికీ రమజాన్ రాకతో వారి హృదయంలో అణగివున్న విశ్వాస కణిక రాజుకుంటుంది. నెలరోజులపాటు అందరూ ఒకేసారి సహ్రి కోసం లేవడం, రోజంతా ఉపవాసం పాటించడం, అందరూ ఒకేసారి వ్రతాన్ని విరమించడం, దాదాపు అన్నిచోట్లా ఒకే సమయాన అందరూ తరావీహ్ నమాజులు ఆచరించడం - ఇవన్నీ ముస్లిముల బస్తీల్లో ఒక మహత్తరమైన, బృహత్తరమైన సామూహిక వాతావరణాన్ని సృజిస్తాయి. ఈ రుతువులోని శుభాలవల్ల అనేక రకాల సత్కార్యాలు, సుగుణాలు అసంఖ్యాకంగా విస్తరిస్తాయి. ఈ విధంగా విశ్వాసాన్ని పటిష్టం, పరిపూర్ణం చేసుకుంటూ పవిత్ర రమజాన్ ఆరాధనల్లో గడపాలి. ఇలా చిత్తశుద్ధితో ఉపవాసవ్రతం పాటించినట్లయితే, దైవకారుణ్య జల్లు కురుస్తుంది. కనుక ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర మాసంలో, ఈ కారుణ్య రుతువులో భక్తి ప్రపత్తులతో ఉపవాసవ్రతం పాటిస్తూ, వీలైనంత అధికంగా సత్కార్యాలు ఆచరిస్తూ, పేదసాదలకు సహాయ సహకారాలందిస్తూ, దైవానుగ్రహం కోసం అలుపెరుగని కృషి చేయాలి. ఎందుకంటే రమజాన్ రాకడతో స్వర్గ ద్వారాలు తెరవబడతాయి. నరక ద్వారాలు మూసి వేయబడతాయి. తలబిరుసు షైతానులు బంధించబడతారు. (సహీహ్ బుఖారీ: 1899)

స్వర్గంలో ఒక ద్వారం ఉంది. దాని పేరు 'రయ్యాన్'. ఆ ద్వారం గుండా ప్రళయదినాన కేవలం రోజేదార్లు (ఉపవాసకులు) మాత్రమే ప్రవేశించగలుగుతారు. మరెవరికీ ఆ ద్వార ప్రవేశం ఉండదు. ఉపవాసకులు రయ్యాన్ గుండా స్వర్గ ప్రవేశం చేసిన తరువాత ఆ ద్వారం మూసివేయబడుతుంది. మరెవరూ అందులో ప్రవేశించలేరు. (సహీహ్ బుఖారీ)

కనుక ఈ పవిత్ర రమజాన్ శుభ తరుణంలో రోజావ్రతం పాటిస్తూ, నమాజులు ఆచరిస్తూ, వీలైనన్ని సత్కార్యాలు చేయాలి. కేవలం ఉపవాసకుల కొరకు మాత్రమే కేటాయించ బడినటువంటి 'రయ్యాన్' అనే ప్రత్యేక ప్రవేశద్వారం గుండా స్వర్గ ప్రవేశానికి అర్హత సాధించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. దైవం అందరికీ ఈ శుభ తరుణంనుండి ప్రయోజనం పొందే భాగ్యాన్ని, సద్బుద్ధిని, సన్మార్గాన్ని ప్రసాదించాలని కోరుకుందాం.


## చందాదారులకు విజ్ఞప్తి

చాలామంది పాఠకులు తమ చందా సొమ్మును బ్యాంక్ ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్నారు. ఇలా చందా చెల్లించిన వారు తమ పూర్తి అడ్రసు, ఫోన్ నెంబరు లేదా సెల్ నెంబరుతో సహా ఉత్తరం ద్వారా గానీ లేదా ఫోన్ ద్వారా గానీ తెలియజేయాలని మనవి.

**వివరాలకు ఈ నెంబరుకు ఫోన్ చేయండి అబ్దుల్ జలీల్: 9704317015**

ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపినవారు ఈ నెంబరుకు **Screen Shot** పంపి **9989903850** ఫోన్ చేయండి.

**Geeturai Weekly**
**Account No:1042789768**
Bank: **Central Bank of India**
Noorkhan Bazar Branch,
**IFSC Code. CBIN0282407**
**Hyderabad- 500 002, Telangana**

Office Address: **Geeturai Weekly**
**Sandesha Bhavanam, Lakkadkot, Chatta Bazar**
**Hyderabad-02. Email:geeturaiweekly@gmail.com**


Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. **e-mail : geeturaiweekly@gmail.com**